TIGHT BINDING BOOK

UNIVERSAL LIBRARY
OU_204065
UNIVERSAL LIBRARY

రామానుజాచార్య విద్యాసమితి నెం 8 వ

ముస్తఫా కెమాల్ పాషా

[ప్రథమ భాగము]

కిడాంబి - రంగాచార్యుఁడు

4
అణాలు

ప్రకాశకులు:
రామానుజాచార్య విద్యాసమితి,
విజయనగరము.

సర్వస్వామ్యములు
ప్రకాశకులవి.

1938 అక్టోబరు.

కార్మిక ముద్రణాలయము,
విజయనగరము.

ముస్తఫా కెమెలు

(దూసర వృత్తకము)

౧

ఈ నవయుగములో నూతనరాష్ట్రములను స్థాపించుటకింత కాలమున కాయా దేశములలోని యార్థిక సాంఘిక నైతిక సంస్థాపనములను నిర్మూలముగా నాశము కావించిన మహాశక్తియుక్తులు లెనిను, మస్సోలిని, ముస్తాఫా కెమొలు నని చెప్పక తప్పదు. ఏకచ్ఛత్రాధిపత్యముతో నిరంకుశ ప్రభుత్వముల రష్యాచక్రవర్తిని సకుటుంబముగను నాతని పరిపాలన విధానమును నిర్మూలముగను, చిరకాలమునుండియుఁ బరంపరగ వచ్చుచున్న సాంఘికార్థికాచార ధర్మసంస్థాపనములను నిరవశేషముగను బెకలించి దుర్భిక్షమహామారి దారిద్ర్యాదిదేవతలు తాండవమాడుచున్న రష్యాదేశమును బాడిపంటలతోను, జీవన సౌకర్యప్రదమగు వస్తుజాలమునుఁ గోటానకోటులగు ప్రజల యుపయోగానుభవముల కనువగునట్లు నిర్మించి మహా కర్మాగారములతో నునింపి సిరుల కాటపట్టు కావించిన మహాశక్తిసమన్వితుఁడనఁదగు నాతఁడు లెనిను మహాశయుఁడే.

ముస్తఫా కెమాలు జీవితచరిత్ర

దేశమునందరాజకము ప్రబలియుండఁ, బరిపాలకులు దారి తెన్నుఁగానక యేమిచేయుటకుందోఁపక విహ్వలులై వెలవెలబోవుచుండఁ, దానుమహాసంగ్రామములో జయముఁగాంచి ననుఁ బరాజితులు పెట్టెడు బాములకులోనై, చుక్కాని తెఱచాపమున్నగు పరికరములు లేని యోడ యల్లకల్లోలమైన మహాసముద్రమునందుఁ గొట్టుకొనిపోవునట్లు తారుమారై మహాసంక్షోభమును జెందియున్న యిటలీదేశమును సరాజకముగ నొనర్చి దుర్భిక్షాదిదుఃఖములఁ బోఁగొట్టి, ప్రజలను సోత్సాహులఁగావించి దేశకల్యాణమును సమకూర్చిన పృథుబలోపేతుఁడు ముస్సొలినియని చెప్పకతప్పదు.

మహాసంగ్రామమున జయింపఁబడి దేశము శత్రుబలాధీనమైయుండ, యుద్ధపరికరములుగాని భోజనపదార్థములుగాని లేక సైనికులును బ్రజలును గ్రుంగి కృశించియుండ, దుర్బలులు, దుర్గుణభూయిష్ఠులు, స్వలాభాపేక్షాదగ్ధమనస్కులు, దుర్నీతిపరులునగు పరిపాలకులకుతంత్రములను బన్నుచుఁ బ్రజోపకారమునకై పాటుపడువారల నష్టకష్టములఁ బెట్టుచు దేశకల్యాణమునకు విరుద్ధములగు కార్యముల నాచరించుచున్నను, దేశములోని క్రైస్తవులు స్వమతావలంబకుల ప్రోత్సాహముచే రాజాధికారమును ధిక్కరించి తదధికారులసమక్షమున మహమ్మదీయులఁ జెండాడి చిత్రవధఁగావించుచు, స్త్రీలను జెఱఁబట్టుచు, గృహములనుఁ బరశురామప్రీతికావించుచు, నిరంకుశులైవిజృంభించుచున్నను, సుల్తాను వానిమంత్రులు, నాతని సేనానాయకు

కులు, నేమి సేయుటకుందోఁచక విజేతలకు వందనములర్పించుచు దుర్బలులు పిరికిపందలునై వారిచేతలకుఁ దలయొగ్గుచున్నను, నాలుశతాబ్దములనుండి టర్కుల యనుభవములోనున్న రాష్ట్రములు విచ్ఛిన్నీకృతములగనొనర్చి యందులో నధికభాగమును వారినుండి జేతలు బలాత్కారముగఁ దీసికొన్నను, చిరకాలమునుండి "యూరపుఖండపు జబ్బుమనిషి" అనునామమునుబడసిన టర్కుల సామ్రాజ్యముఁ దరిఁ జుదుర్దశనొంద సంసిద్ధమైయున్నను, టర్కుల శక్తిసామర్థ్యములను, వారి వ్యాపారవిధానమును గుర్తించి వానినిముఖ్యపరక మనముననిడుకొని ధైర్యమూని టర్కీరాష్ట్ర పునరుద్ధరణముఁగావించిన యోధాగ్రేసరుఁడు ముస్తఫాకెమాలు పాషాయని గుర్తుంచవలయును.

పదమూఁడు పద్నాల్గవ శతాబ్దములలో ననావృష్టి బాధచే దేశము దగ్ధదేశమువలెనుండి పశువులకును మనుష్యులకును దాహాపాదకములైనను లేక చీనాదేశము గోడనుండి యాశియాఖండ మధ్యభాగమువఱకుఁ బగిలి యెడారియగుటచే సులీమానుషా యనునధిపతిపాలనమునఁ దమపశువులకు గ్రాసమునకై గోబీమరుభూమి ప్రాంతమునందుండు సుంగేరియా పీఠాలతలములనుండి తమ యశ్వరోమనిర్మితకాంపటగృహముల నెత్తివేసి పశ్చిమమువైపునకు టర్కులుపోసాగిరి. ఆ సులీమానుషా టార్టారులచే బాధింపఁబడి యార్మినియాదేశములోనుండి దక్షిణమునను న్న యాసియా మైనరులోఁ బ్రవేశించెను. సులీమాను కాలగతిఁ జెందినపిమ్మట నాతనిపుత్రుఁడగు నెర్తోఘ్రులు పాల

నమునకువచ్చెను. వానితరువాత నెమిరోర్ధన్ను ననునాతఁడును నాపిమ్మట సుల్తానోర్ధ ననునాతఁడును బాలించిరి. ఈతీరుగ నాతని పుత్త్రపౌత్త్రప్రపౌత్త్రములు పది పురుషాంతరముల వఱకు వారిని బాలించిరి. బిజాంతైనుసామ్రాజ్యము బాగ్దాదా రబ్బీసామ్రాజ్యమును బండుటాకులవలెఁ బడిపోవుటకు సిద్ధముగా నున్న సమయములో వాని నాటుర్కులు జయించిరి. సులీమానుషా మరణించిన మూఁడువందల సంవత్సరములలో నాతని పదియవపురుషాంతరమునకుఁ జెందినవాఁడును "మహాతేజశ్శాలి యను'పౌరుషనామము వహించినసులీమానుచక్రవర్తి యాడ్రియాటికు సముద్రతీరముననున్న యాల్బేనియామొదలు కౌకసస్ పర్వతశ్రేణివఱకును వ్యాపించియున్న సామ్రాజ్యమునుఁ బరిపాలించెను. హంగరిదేశపు రాజును గ్రీమియాదేశపు రాజును దనక్రింద సామంతప్రభువులై కొలుచుచుండఁ, దానాఫ్రికా ఖండపు టుత్తరభాగమునకు రాజుగఁ బరిగణింపఁబడుచుండ, మధ్యధరాసముద్రము తనపోతముల పర్యటనమునకుఁ గేళీ జలాశయముకాఁగా సుల్తాను సులీమాను క్రీ॥ శ॥ 1580లో వియన్నాపట్టణమును ముట్టడించి క్రైస్తవలోకమునకు సంక్షోభముకలుగఁజేయ నారంభించి ప్రపంచాధిపత్యమును స్వీకరించుటకుఁ బ్రయత్నించెను. కానిఅందుకృతార్థుఁడు కాలేకపోయెను. ఈసామ్రాట్టు తరువాత సామ్రాజ్యపీఠము నధిష్ఠించిన యాతఁడు త్రాగుబోతు సెలీమనునాతఁడు. ఒక యార్మీనియను దేశస్థురాలగు బానిసకును జక్రవర్తికిని బుట్టిన దాసీపుత్త్రుఁడై

యీతఁడు దుష్టగుణసమన్వితుఁడయ్యెను. దుర్బలుఁడు, శక్తిహీనుఁడు, మందుఁడునై యుంటచే టర్కీ-సామ్రాజ్య మీతని కాలములో వృద్ధిఁజెందలేదు. ఈతనితరువాత రాజ్యపీఠము నధిష్ఠించినవారును బూర్వానుక్రమముగా దుష్టత్వ దుశ్శీలత్వ దుర్బలత్వాదులలో నొకరినొకరు మించుటచే క్రమముగ టర్కీ-సామ్రాజ్యము మిక్కిలి క్షీణించి "యూరపుఖండపు రోగి" అను పేరువడసెను. పాశ్చాత్యరాజులు పరస్పరాసూయావిద్వేషభయములచే నీయూరపుఖండపు రోగి జోలికెవ్వరునుబోవరైరి. తత్కారణమున నిది మహాసంగ్రామసమయమువఱకును దీర్ఘరుగ్మతచే బీడింపఁబడువాఁడెట్లు తన దుర్భరజీవనమును శయ్యాగతుఁడై గడపుచుండునో, యట్లే యీటర్కీ-రాజ్యము నామమాత్రావశేషమైయుండెను.

టర్కీ సమ్రాట్టులు ధూసరవృకకేతనులు. త్రాగుబోతు సెలీమువఱకును వారు క్రూరస్వభావులైనను వారి సేనానులు బహునిపుణులు, బలవంతులు, శక్తివంతులు, ధైర్యవంతులునై యుండుటచే టర్కీ-సామ్రాజ్యమును క్రమముగ వృద్ధిఁబొందించుచువచ్చిరి. త్రాగుబోతు సెలీమునుండి టర్కీ-సామ్రాజ్యమును బాలించిన చక్రవర్తులందఱును స్త్రీలోలురు నిరంతరస్త్రీ భోగపరాయణులునై యుండుటచే దమకు భోగస్త్రీ సంధానకర్తలైయున్న షండులపరముగఁ గొన్ని రాజ్యవ్యాపారములు నడుపనారంభించిరి. సమ్రాట్టులు కొజ్జాలగు నాతార్పుకాండ్ర యధీనులైయుండుటచే బరిపాలకుల శక్తి

సామర్థ్యములు కుంటువడెను. తగిన నాయకులు లేకుండుటచే టర్కులు త్రాణ విహీనులైరి. శక్తిసామర్థ్యములను గోల్పోయిరి. భోగైక పరాయణులగుటచే దేహబలమును గాయకష్టములకోర్చు శక్తినిగోల్పోయిరి. ధర్మవిరుద్ధముగఁ దమ జీవితములఁ గడుపుచుండిరి. తత్కారణమున దుర్బలులగుటచే వారి యధీనమందున్న గ్రీస్తు, బల్గేరియా, సెర్బియా యను నీదేశ పుత్రికలు వీరియధికారమును ధిక్కరించి స్వాతంత్ర్యమును సంపాదించిరి. ఇట్టియవస్థలో, ఇంగ్లాండు, ఐగుప్తు, కిప్రసు, అను దేశములను, పరాంసు, సిరియా, ట్యూనిసు అనువానిని, రష్యియా, క్రిమియా, కాకసు, అను వానిని నాక్రమించెను. మఱియును, కానస్టాంటినోపిలు, అనునదితమదని చెప్పుచు డార్డనల్సు మూలముగా మధ్యధరా సముద్రమునకు రష్యనులు మార్గమునుకోరిరి. ఇంతలో జర్మనీ రాజ్యము ప్రబలుచు నబ్దులుహామీదను టర్కీచక్రవర్తిని తమయధీనము చేసికొని తదితర క్రైస్తవ ప్రభుత్వములను దూరమునను౦చెను. టర్కీమీద నిష్టముండి యిట్లు కావింపలేదు. టర్కీనిగబళించు నుద్దేశముతోడనే నటుల సంచరించెను. జర్మనీరాజ్య మిట్టియుద్దేశముతోఁ బొంచియున్నను "తానొకటితలఁచిన దైవమింకొకటి తలఁచును" అను సామెత చొప్పున టర్కీసామ్రాజ్యము విదారితమైనను జర్మనీ సామ్రాజ్యము మాత్రమంతరించినది. జర్మనీ ప్రాభవముగూడనడుగంటి

నది. కాలాంతరమం దదృష్టవశమున టర్కీ సామ్రాజ్యము పున రుద్ధరింపఁబడి ముస్తఫా కెమెలుయొక్క ధైర్య స్థైర్యములచేఁ బ్రపంచరాజ్యములలో వన్నెగాంచనారంభించెను.

౨

అలీరిజా యనునాతఁడు సెర్బియా టర్కీ దేశ ప్రాంతములనున్న యాల్బేని యాకొండలలోని తననివాసమును విడనాడి బాల్యముననే సలోనికాయను నోడరేవు జేరి యందొట్టొమనుఋణనిర్ణయశాఖలో గుమస్తాపని సంపాదించి సలోనికాలోఁ బురాణఖిల్లాయొక్క గోడలసమీపమున టర్కులు వసియించు పేటలో నివసించుచుండెను. జుబీడాయను నామె యాతనిభార్య బాల్కనుదీవులలోనుండిజరుగునెగుమతియంతయు నీయోడరేవుననే జరుగుచుండెను. అదియొకపెద్దపట్టణముకాదు. సామాన్యమగు పల్లెయని చెప్పవచ్చును. ఈదంపతులు నివసించుచున్న గృహము శిథిలావస్థయందుండు యొక చిన్నసందులోనుండెను. ఈపేటలోని గృహముల తలుపులన్నియు నెల్లపుడును మూయఁబడియేయుండును. కిటికీలకుఁ గటకటాలమర్పఁబడియుండును. గృహములెప్పుడును నిశ్శబ్దముగనుండును. ఎప్పుడైన నొకప్పుడు వీథులలో బాలబాలికలు కడునిశ్శబ్దముగ నాడుటగాని, లేక కాఫీగృహములయెదుటఁ దగవరులు కాఫీని త్రావినపిమ్మట సిగరెట్టులఁగాల్చుచు మాటలాడుచుండుటగాని జరుగుచుండును. ఇంతకు మిక్కిలిసవ్వడియేమియు నా సలోనికాపట్టణమునం దగపడదు. మఱియు నీపేటలోని టర్కీయువతులు మంచినీటికొఱకు నీటిమరలకడకుఁ బోవునపుడును దమ ముఖము లితరులకగపడకుండునట్లును, దాము వెలుపలిభాగ

ముసుగూ చుట్టుకొని కన్నుమాత్ర మగపడునట్లును నొక నల్లగుడ్డ బురకానుధరించి తాము వెలుపలికివచ్చి గృహద్వారముల నతి శ్రద్ధతో మూసికొనిపోవుచుండుటయు గనబడుచుండును. ఘోషా యనెడు దురాచారము టర్కీయువతులను పిశాచమువలెఁ బీడించుచుండెను. ఈపేటలోఁ జాలవఱకు గృహములు గుడిసెలవలెను వానిద్వారము లతిదృఢముగ లోహదండబద్ధములై యిరుగుపొరుగువారల రాకపోకలకైన ననువీయకయుండును.

ఇట్లు పరదా పిశాచపీడితలైన టర్కీయువతులు చాల వఱకుఁ జదువుసంధ్యలేమియు లేనివారై యజ్ఞానాంధకారమున మునిఁగియుండి యుత్సాహ మిసుమంతయు నులేక ప్రపంచజ్ఞాన విహీనలై యెట్టెట్టులో సంసారయాత్రను సాగించుచుందురు. మన యోధుని తల్లియు నిట్టిజీవనమునే సాగించుచుండెను. ఆమె తన యేడవయేటఁ దాల్చిన ముసుఁగును ముప్పదియేండ్లనాఁడును మన కెమాలుపుట్టిన పిమ్మటఁగూడఁ దీయలేదు. ఇట్టిస్త్రీలు స్వేచ్ఛతో బయటఁదిరుగరని చెప్పుట యనవసరము; వారు గృహమును విడిచిపోవుట యేయరుదు. అప్పుడైన రక్షకులను వెంట నిడుకొనిపోదురు. జుబీడా తదితర టర్కీస్త్రీ సామాన్యము వలె వ్రాయుటయుఁ జదువుటయు నెఱుఁగక ప్రపంచజ్ఞాన మిసుమంతయైనను లేక యంధప్రాయముగ జీవించుచుండెను.

ఆయమతండ్రి దక్షిణపు టాల్బేనియాదేశములో నొక కర్షకుఁడు. ఆమెతల్లి మాసిడోనియాదేశపు వనిత. ఆ జుబీడా పొడవుగను బలిష్ఠమగు దేహముకలదిగ నుండెను. నల్లనికన్ను

లను దెల్లని శిరోజములనుగలిగి యారోగ్యభాగ్య సమన్వితయై యావనితాశిరోమణి తనకుటుంబములోని వారందఱును దన యాజ్ఞను మీఱకుండునట్లు మెలకువతోఁ బ్రవర్తించుచు, దన మాటకెవ్వరు నెదురాడకుండునట్లు చేసికొనుచుండెను. ఉద్ధత చర్యలచే నుత్తేజింపఁబడిన యప్పుడు క్రోధావేశ దండప్రా మానమాపన యగుచుండెను. పూర్వాచార పరాయణయు దేశ భక్తికలిగి జీవితసామాన్యముల తత్త్వములను లెస్సగఁ గుర్తించి వివేకముతో నొప్పియుండెను

ఆలీరిజా జుబీదాల కిరువురుపుత్త్రులును నొక పుత్త్రిక యుఁగలిగిరి. వారిలో జ్యేష్ఠపుత్త్రుఁడు పుట్టినతోడనే మరణించెను. పుత్త్రికనామము మక్బూలా. ద్వితీయపుత్త్రుఁడే మన కథానాయకుఁడగు ముస్తఫా. ముస్తఫా చిన్ననాటినుండియుఁ దోడిబాలురతోఁ గలిసిమెలిసి తిరిగి యాడుకొనక యేకాకియై తిరుగుచుఁ, దల్లికి ముద్దుబిడ్డఁడగుటచేఁ దనయెడ నామెచూపు ముద్దు మురిపము లామెకు విధాయకములుగఁ బరిగణించుచుఁ దల్లియెడఁ దానించుకయు భక్తి నగుపఱుపకుండెను. మఱియు నాతఁడు దుర్బలుఁడు నస్థిపంజరమువలె నగపడుశరీరము గలవాఁడు మితభాషియునై జనని యాజ్ఞల నుల్లంఘించుచు నట్లుల్లంఘించునపుడామె సౌందర్య దండనమును విద్వేషించుచు శ్వేత నీలాక్షులను బీతరక్త శిరోజములనుగలిగి యత్యభిమానియు స్వతంత్రుఁడు ధృష్టుఁడునై ముస్తఫా పితృగృహమునఁ బెరుగుచుండెను. ఆలీరిజాతన యుద్యోగమునకు రాజీనామానిచ్చి

కట్టెవ్యాపారము చేయనారంభించెను. ముస్తఫాను వర్తకునిగఁ జేయఁ దండ్రి యుత్సుకుఁడైయుండఁ దల్లి యాతనిం బురోహితుని జేయ నిశ్చయించుకొనెను. తల్లి యాతనిని మొదట నరబ్బీయక్షరములను నేర్చికొనుటకును, ఖొరానును స్వరయుక్తముగ నుచ్చరించు నేర్పలవఱచుకొనుటకును మసీదుబడికిఁ బంపెను. ఆబడిలోఁ గొంతకాలముట్లుంచి యాపిమ్మట "చెమ్సి ఎప్పెండి" యను నాతని బడి కొనికిఁబంపెను. ముస్తఫా యచట విద్యాభ్యాసమును లెస్సఁగఁ గావించుచుండెను.

ఇట్లు కొంతకాలము గడచుచుండ నాలీరిజా హఠాత్తుగ మరణించెను. కట్టెవ్యాపారమందాతఁడు లాభమేమియు సంపాదింపఁజాలకపోవుటచే జుబీడాచేతఁగాసైనలేని దారిద్ర్యావస్థకు లోనై యిల్లు మూసివేసిసాలోనికాదగ్గరనున్న జలసానుగ్రామములోఁ గర్షకవృత్తిచే జీవించు తనసోదరునియొండఁ జేరెను.

ఏకాదశ వర్షప్రాయము కలిగియున్న ముస్తాఫా ప్రచండ వృత్తిఁగలిగి జననిమాటల సరకుఁగొనక ధూర్తుఁడయ్యెను. జుబీడామాత మాతఁడు కర్షకుఁడో యాభీరుఁడోయగుట కిష్టపడక తనసోదరుని బ్రతిమాలి ముస్తఫాను బౌరశాలలోఁ జదివించుటకగు ఖర్చు నామెభరించునట్లొప్పించెను. సాలోని కాలో నొకపాఠశాల యందాతఁడు ప్రవేశించెను. కాని యచట నేవో యల్లరులచే సరిగాఁ జదువు జరుగకుండెను మన ముస్తఫా యుపాధ్యాయులవిషయమున విరోధభావముతోడను, సహాధ్యాయుల యెడను దంభాచార్యునివలెను దురాగ్రహ

ముతో సంచరించుచుండెను. అతఁడు తన సహపాఠులతో నాటలాడక వారు తనతో నేమైన జోక్యముఁ గలుగఁజేసికొనిన వారితోఁ గలహించుచుఁ బాఠశాలలోఁ గాలముగడుప నారంభించెను. ఒకనాడు బాలురందఱును గుమిగూడి కలహించుచుండ నుపాధ్యాయుఁడొకఁడా మూఁకనుండి యాతనిం బైకి లాగెను. అంత నీతఁడా యుపాధ్యాయునిం బ్రహరింప మొదలిడెను. అందుల కాయుపాధ్యాయుఁడు మిగుల నాగ్రహించి యాతనిని మెత్తగఁ జదుకఁగొట్టెను. అంతముస్తఫా కోపావేశపరుఁడై బడినుండి యింటికిఁ బాఱిపోయి మఱలఁ బాఠశాలకుఁ దిరిగి పోనని భీష్మించుకొని యింటియొద్దఁ గూరుచుండెను. జుబీడా సోదరి ముస్తఫా నింకొక పాఠశాలకుఁ బంపుటకగు ఖర్చు నీయుననెను. తల్లి యెంత చెప్పినను ముస్తఫా యాపాఠశాలకుఁ బోనని పట్టుపట్టెను. జుబీడా యాతని ననునయింపఁ బ్రయత్నింప నామె కేమియు నుత్తరమీయక పట్టినపట్టును విడువకుండెను. ఆమె యాతనిం గిఱిసి నిష్ఠురోక్తులు కొన్ని పలుక నాతఁడును గడునిష్ఠురముగా నామెకు సమాధానమొసఁగెను.

మాతులుఁడీ పరిస్థితినెల్లఁ జూచి ముస్తఫా యెట్టివ్యాపారము చేయువాఁడుగను నగుపడలేదనియు, నాతనిని యుద్ధవీరునిగఁ జేసిన బాగుగనుండుననియు సాలోనికాలోని సైనికావరజ పాఠశాలలోఁ బ్రవేశపెట్టిన నాపాఠశాల టర్కీ చక్రవర్తిచేఁ బోషింపఁబడుచుండుటవలనఁ దమకెట్టి వ్యయమును లేకుండ నాతని విద్యాభ్యాసము జరుగుననియు, నాతఁడు బుద్ధికలిగి

చదువుకొనిన నున్నతోద్యోగియగుననియు, లేనిచో సామాన్య సైనికుఁడైన నగుననియు, నిట్లైనచో వానిజీవిత నిశ్చయమగు ననియు జుబీడాకు బోధించెను. కాని యామె సోదరుని యుపదేశమును బెడచెవులఁ బెట్టెను. ముస్తఫాకు మాత్రము మామ యుపదేశము నచ్చెను. పొరుగింటియాతనికుమారుఁడు అహమ్మదను నాతఁడు సైనికావరజ పాఠశాలలోఁ బ్రవేశించి చదువుచు సైనికవేషముతో విఱ్ఱవీఁగుచుఁ దిరుగుచుండెను. ఆ పరిస్థితి ముస్తఫా మనస్సునకు రుచించినది. ఆతఁడు పురోహితవృత్తినవలంబింపఁ దలఁచుకొనలేదు. వ్యాపారము యూదులు, ఆర్మీనియనులు మున్నగు పశుప్రాయులకుఁగాని టర్కులకుఁ గాదని యాతని యాశయము. సైనికుఁడై యున్నతోద్యోగము నలంకరించి యావేషముతో నధికారము చలాయించుట యాతని కభిమతము. కావున నాతఁడితరు లెవ్వరికిని జెప్పక తనతండ్రికిఁ బూర్వస్నేహితుఁడును నుద్యోగమునుండి విరమించుకొన్నవాఁడు నగు నొక సైనికోద్యోగిని బ్రతిమాలి తన సత్ప్రవర్తనవిషయమున నధికారులకడఁ బూట యుండుటకాతని నొప్పించి తదర్హతానిర్ణాయక పరీక్షయందుఁ గృతార్థుఁడై తన తల్లి మున్నగువారలకుఁ దెలియఁజేయకయె యా సైనికావరజపాఠశాలలోఁ బ్రవేశించెను.

ఆ పాఠశాలలోఁ గడు శ్రద్ధాసమన్వితుఁడై విద్యను గఱచుచు నందు నేర్పునందుచుండెను. కాని సహపాఠులతోడను మఱియెవ్వరితోడను మైత్రిలేకపోవుటచే నేకాకిజీవనమును

గడపుచుండెను. ఎవ్వరైనఁ దన్ను నిష్ఠురోక్తులాడినను దన గుణదోష పరీక్ష చేసినను దురభిమానముచే వారిపై మండిపడు చుండును. తోడిబాలురెవ్వరైనఁ దనతో జోక్యము కలుగఁ జేసికొనిన వారితోఁ గలహించును. వా రాతనిం దమతోఁ గలిసిమెలిసి తిరుగుమని చెప్పినపుడు, నేకాకివై నీవు సంచరిం చుటకుఁ గారణమేమని ప్రశ్నించునపుడు నాతఁడు మిగుల తీవ్రముగ "నేను మీవలెనుండఁదలఁచుకొనలేను. పేరుప్రఖ్యా తులు గడింపఁ దలఁచితిని," అని వారికిఁ బ్రత్యుత్తర మిచ్చు చుండును. గణితశాస్త్రము, సాంగ్రామిక శాస్త్రము నా తని కభిమానశాస్త్రములగుటచేతను, వానియం దాతనికి సహజ జ్ఞానముండుటచేతను యుద్ధవిద్యలో ముస్తఫా కృతార్థుఁ డయ్యెను. ఈతఁడు పాఠశాలలోఁ బ్రవేశించిన రెండవయేట నుపాధ్యాయులలో నొక్కరగు ముస్తఫా కెప్టానుగారి కాతనిపై నభిమాన మంకురించి ఛాత్రోపాధ్యాయునిగా నతని నియమిం చిరి. వారియనుమతిచొప్పున నీతఁడు కనిష్ఠచ్ఛాత్రగణము నకుఁ బాఠములఁ జెప్పుచుండును. ఈ గురుశిష్యు లిరువురినామ ములు నొక్కటైయుండుటచే శిష్యుఁడగు ముస్తఫా తన నామ మునకు "కెమాలు" అనుపదమును జేర్చుకొనెను. అప్పటినుం డియు నాతఁడు 'ముస్తఫా కెమాలు' అను నామముతో వ్యవహా రింపఁబడెను.

పాఠశాలలో నీతఁ డతిచాతుర్యముతోడను దెలివితేటల తోడను విద్య నభ్యసించుచుఁ బరీక్షాపత్రముల కుత్తరములు

ద్వితీయ ప్రకరణము

వ్రాయుటలో నత్యధికమగు కౌశలము నగపఱచుచు, ఛాత్రగణముపైఁ దాను జలాయించు నధికారమునకును, వారికిఁ దాను బోధించు బోధనవిధానమునకును దనలోఁ దా నానందించుచుండును. మఱియుఁ దన సహపాఠి యెవ్వఁడైనఁ దన్నతిక్రమింప ముందంజవేసిన నసూయాపరవశుఁడై వానిని ద్వేషించుచుఁ దనకుఁ బ్రతిద్వంద్విగా నెవ్వఁడైన విద్యాభ్యాసాదికమునఁ బాటుపడినవానిని నిరసించుచుఁ దాను గావించు కార్యములన్నిఁటిలో నిష్ప్రతిద్వంద్వముగా నద్వితీయుఁడై యుండుటకుఁ బ్రయత్నించుచుండును. ముస్తఫా కెత్తాను స్నేహ మీతనికి మేలు చేయలేదు. పదునాలేండ్లు దాటకమునుపే యీతఁడు బాల్యావస్థ నతిక్రమించి యౌవనవిషయములలోఁ బ్రవేశించి యా యౌవనప్రయుక్త స్త్రీపురుషసంబంధములలో నైసర్గికముగ బుద్ధి చొరఁబఱుటచే క్షుద్రమగు నా మాలిన్యముచేఁ బ్రాయఁబడి పొరుగింటి పడుచులతో నాచక్కను సాగింపఁ జొచ్చెను. తోడిబాలు రాటలాడుకొనుచు నిష్కళంకానిర్వచనీయానందము ననుభవించుచుండక సీతాఁ ముజ్జ్వలవేషధారిణుల సంఘములలోఁ దిరుగుచుఁ గిటికటాలకు వెనుకనుండు యువతులపై శృంగారవీక్షణములఁ బఱపుచు విపణిమార్గమధ్యగత పణ్యస్త్రీలతోఁ గ్రెగంటి పరిహాసములను జేయుచుండును. పదునేడవయేట ముస్తఫా సాంగ్రామికావరజ పాఠశాలాపరీక్షలో గౌరవప్రదముగ నుత్తీర్ణుఁడై మొనాస్టిరున్నతసాంగ్రామిక పాఠశాలకు విద్యాభ్యాసమునకై పంపఁబడెను.

3

టర్కీ సామ్రాజ్య మంత్యావస్థకువచ్చినపుడు క్రైస్తవ ప్రభుత్వములు కుంగుచున్న టర్కీ సామ్రాజ్యములోనుండి ఫలవంతములైన దేశఖండముల నపహరింప నుద్యమించెను. ఏకఫలాపేక్షులకు మైత్రియుండదు కావున నీ క్రైస్తవప్రభుత్వములును పరస్పర మైత్రిలేక యామిషఖండమునకు శ్వానములవలెఁ గలహింపను సంసిద్ధులైయుండెను. టర్కీ సామ్రాజ్యమం దెటుచూచినను ప్రజలలో శాంతిసౌఖ్యములు లేకుండెను. గ్రీసు ప్రభుత్వమువారు క్రీటు నాక్రమించిరి. క్రీటు టర్కీసామ్రాజ్యములో నొక ద్వీపము. టర్కీ ప్రభుత్వము గ్రీసుతో యుద్ధముచేయ నిశ్చయించి సేనలను యుద్ధరంగమునకుఁ దండోపతండముగ నడుపనారంభించెను. బండిఫిరంగులు సర్వదళములుఁ గాల్బలముఁ బ్రతిదినము నెడతెఱపిలేక నడపుచు మొనస్తిరును ధూళిచేఁ గప్పెను. రేయింబవళ్లు లెటుచూచినను దిక్కులు మారుమ్రోగునట్లు సైనికరవము చెలరేగుచుండెను.

కళాశాల సెలవుదినములలో ముస్తాఫా సెలోనికాకు వెళ్లెను. కాని యాతని తల్లి రోమ్సుకుఁ జెందినయొక ధనవంతుని వివాహమాడియుండుటచే సాధ్యమైనంతవఱకు నామె ముస్తాఫాను జూడకుండుటకే ప్రయత్నించెను. కఠినముగా మాటలాడు స్వభావముగల యీ కెమెలు తనతల్లితోఁ దానావివాహము నంగీకరింపలేదని చెప్పెను. అందులకు మాతాపుత్రులొకరితో నొకరు కలహించిరి. కెమెలు తనతల్లి క్రొత్తమగని (సవతితండ్రి)తో మాటాడుటకూడ మానివేసెను.

తృతీయ ప్రకరణము

ఆ సెలవులలోఁ గెమెలు డామినికసిద్ధాంతావలంబకులగు మఠవాసులు కొందఱితో మైత్రి నెఱపి వారియొద్ద పరాసుభాష నభ్యసించెను. జీబ్రిడావాసియగు మోసిజోని యను జాతికిఁ జెందిన ఫెర్తో స్నేహము చేసి వారివలనను వాల్టేరు, రూసో, మున్నగు రాజ్యపరిస్థితివాదుల గ్రంథముల జదువుచు హాబ్సు, జాను, స్టూవర్టుమిల్లు మున్నగువారల యర్థశాస్త్రసిద్ధాంతముల పరిచయమునుగూడఁ గలుగఁజేసి కొనెను. రాజాజ్ఞ యీ గ్రంథములను బఠనీయములు కావని నిషేధించెను. ఎవ్వరియొద్ద నీ గ్రంథములుండునో వారిని జెరసా యందుంచవలయునని రాజాజ్ఞ. ఆ కారణమునఁ ముద్రితా కాగ్రంథములయ, దక్షించి మిక్కుటముగనుండెను

ఈ కాలముననే గెమెలు వర్తకుఁ డగుటకుఁ బ్రయత్నించుచుఁ దోడివిద్యార్థుల సమావేశమునఁ బరదేశీయుల భయమునుండి దేశమును సంరక్షించుట, లోకనింద్యుఁడైన సురతాను పీడనమునుండి దేశమును గాపాడుట, మున్నగు విషయములఁగూర్చి యత్యుత్సాహముతో నతితీవ్రమగు నుపన్యాసముఁ జేయుచు, స్వాతంత్ర్యము, స్వేచ్ఛ మున్నగువానిం గూర్చి యుపన్యాసములను గ్రంథములను, నుద్రేకజనకములు గంభీరములునగు పద్యములను వ్రాయుచుండెను. ఈ మొనస్టిర పాఠశాలలో నీతఁడు వివిధ శిక్షలంబొంది పరీక్షలలో నుత్తీర్ణుఁడయ్యెను. ఉపాధ్యాయు లితనిఁగూర్చి "ఈతఁడు మహామేధావి దుర్విజ్ఞేయస్వభావుఁడు. స్నేహమునకులొంగి దానిం బరిపా

లించు స్వభావముకలవాఁడు కాఁడు" అని వ్రాసిరి. సామాన్యోద్యోగిపాఠశాలలోఁ జదువుట కేర్పఱుపఁబడి కాన్‌స్టాంటునోపిలులోనున్న హార్బియా యను పాఠశాలలో సబులెఫ్టినెంటుగా నియమింపఁబడి యటకుఁ బంపఁబడియెను.

హార్బియా పాఠశాలలో విద్యార్థిగాఁ బ్రవేశించునప్పటి కీతనికిరువదివత్సరముల ప్రాయముండెను. ఈతని కిప్పటికిఁ బ్రపంచానుభవమేమియును లేదు. సెలోనిక, మొనస్టిరు మున్నగునవి చిన్నపట్టణములగుటచే వానియందు సామ్రాజ్యమునకు రాజధానియగు కాన్‌స్టాంటునోపిలునందువలె వైభవమేమియు లేకుండెను. ఈ రాజధాని సకలకళాలవాలమైయున్నను వ్యభిచారాది దురాచారములకుఁ గూడ నిలయమైయుండెను. ఈతఁడీపట్టణమునకుఁ జేరిన మొదటిలోనే దుర్వ్యసనములలో మునిఁగిపోయెను. ప్రతిరాత్రియు జూదమాడుచు సురాపానమందిరములకేగి మద్యసేవ కావించుచుండెను. గలాటావంతెనకడ మాలభూయిష్ఠమార్గముల ప్రక్కనుండు వేశ్యాగృహములలో నివసించు నాక్స్నియను, గ్రీకులంజెలతోడను, పంగల్డిలో వాసమేర్పఱచుకొని యుండు తెల్లవాండ్రైన రండలతోను గామకేళీసుఖముల ననుభవించుచుండెను. మఱియుఁ పెరాలో నొస్టాంబూలులోనే సంకేతగృహమునకు రాజభటభయముచే నితరులకగపడకుండనుండున ట్లాచ్ఛాదనముచేసికొని వచ్చెడు టర్కీపణ్యస్త్రీలతోడను కేళీవిలాసముల సల్పుట కారంభించెను. ఈతఁ డీపణ్యాంగనల నెవ్వరిని బ్రేమింపలేదు. కేవలముఁ

తాత్కాలిక సుఖానందమునకు మాత్రమే మానవుడు వ్యభిచరించె డివాడు కాని శృంగార రసపోషణమునకుఁ గాదు. తనకుఁ గామపరిభోగతృప్తి తీరినతోడనే యాతఁడు దాంపత్యస్త్రీని విడిచి పోవుచునుండును. ఉంపుడుకత్తెలనుంచుట యాతని కభిమతము కాదు. ఒకతె వెనుకని కొకతె చొప్పున నెందఱు వారకాంతలాతనిచేఁ బరిగ్రహింపఁబడి పరిత్యజింపఁబడిరో చెప్పఁజాలము. స్త్రీల నాతఁడు కామపరితృప్తికొఱకే గాని మఱియొందులకు నుపయోగింపలేదు. ఇట్లాతఁడు కొంతకాలము దుర్వ్యసనము విడనాడి యింతేటినుండియుఁ దదేకదీక్షతోఁ బాఠశాలలలో విద్యాభ్యాసము చేయ నారంభించెను అన్ని పరీక్షలలోను నునిసితప్రతిభతో నుత్తీర్ణుఁడగుచుండెను. విశిష్టములగు సామాన్యోద్యోగుల యధ్యయనక్రమములో ననుభవము గడించుటకు నియమింపఁబడి తత్సంబంధములగు పరీక్షలలోఁ బ్రజ్ఞతో జయముఁ గాంచుచుండెను. ఇట్లు క్రమముగా నతఁడు మిక్కిలి త్వరితముగా నున్నతపదవులను బడసి 1901 సంవత్సరము జాన్యువరి మాసమున కప్తానుగా నియమింపఁబడెను.

హార్బియాలోనే కాక మానిస్టిరు పాఠశాలలోనున్నపుడు కూడ మనకెమెలు రాజకీయములలోఁ బాల్గొనుచుండెను. ఈతనితోడి సహాధ్యాయులందఱును రాజ్యపరివర్తన సిద్ధాంతావలంబకులైరి. వారందఱును దేశనాశకమగు సురతాను నియంత్రితప్రభుత్వమును, పరప్రభుత్వములు తమపైఁజూపుచున్న యత్యాచరణమును విద్వేషించుచుండిరి. “వతను’ (జన్మ

భూమి)అను పేరంబరగు రాజ్యపరివర్తనకారి సంఘమునఁజేరి వారు తత్సంఘకార్యములలోఁ బాల్గొనుచుండిరి. వతనం గూర్చి యధ్యాపకులకుఁ దెలిసినను దెలియనియట్లే సంచరించుచుండిరి. ఇట్లు కపటాజ్ఞానమును జూపినవారు సంఘోద్దేశములనుమాత్ర మంగీకరించుచుండిరి. ఈ సంఘము సురతానుగారి పురాణరాజ్యపాలనవిధానమును, వారి సహాయయుక్తులగు నుద్యోగులను, వారి ప్రజాహింసాకరపద్ధతిని, మహామహులగువారిని నశింపఁజేయువారి కార్యమును విద్వేషించుచుండిరి. పురోహితులను శత్రువులుగఁ బరిగణించుచుండిరి. ప్రవృద్ధినిరోధకమగు నిస్లాము మతశాస్త్రమును నిరోధించుచుండిరి. జనులం బీల్చి పిప్పిచేయుచున్న మఠములను మశీదులను మఠస్థులను శపించుచుండిరి. నిష్ప్రయోజనములు నిరుపయోగములునగు కొరానుపై నాధారపడియున్న ప్రాచీన ధర్మశాస్త్రములను నిందించుచుండిరి. ఈ నూతన సంఘసభ్యులు సురతాను నియంత్రిత ప్రభుత్వమును నిర్మూలముఁగావించి వ్యవస్థానురూపప్రజాపరిపాలనవిధానానుసారియగు ప్రభుత్వమును స్థాపించుటకును, బరధనవ్యాఘ్రములకుఁ బ్రజలామిషముకాకుండ వారిని రక్షించుటకును, స్త్రీలు నవగుంఠనవిధానమును వీడియుఁ బశుప్రాయమగు నవరోధనివాసమును వీడియు, విముక్తులుగఁ జేయుటకును వీరు శపథముఁ బూనిరి. సురతాను నాతని పరిచారకులు టర్కీ-రాజ్యమును నిర్మూలము కావించుచుండుటచే సామ్రాజ్యమును రక్షింపవలెనన్న సమ్రాట్టునుండి యధికారమును లాగి

కొని ముదిమిచెందిన ట్లగపడుచున్న టర్కీ సామ్రాజ్యపు రక్త
నాళములలోనికి నూతన జీవప్రదరక్తమును జొప్పింపవలసి
యున్నదని వారి యాశయము. మన ముస్తాఫాకెమాలు వతను
సంఘసభ్యుఁడై సంఘసమావేశములలో నతి తీక్ష్ణముగ నుపన్య
సించుచు, వతను సంఘముచేఁ బ్రకటింపఁబడు లిఖితపత్రము
లలో నతి తీవ్రమగు నుపన్యాసములను భావోద్రేకము నొద
వించుపద్యములను వ్రాయుచుండెను. ఈ వతను సంఘకార్యము
లను పాఠశాలాధ్యక్షుఁడు బాగుగఁ దెలిసికొన్నను బెడఁదముగ
ముతో నావిషయములు తెలియనట్లు సంచరించుచుండెను.
సురతాను బారువసాంఘికుల చర్యలఁ దెలిసికొని చక్రవర్తికి
నివేదించిరి. అదివిని సురతాను మనోవైకల్యమునుజెందెను.
సంఘసభ్యులప్పటికిఁ బ్రపంచజ్ఞానములేని యువకులేయైనను వారు
భా సైన్యాధికారులు సైనికులునగుటచే నారాజునకుఁ గొంత
యనుమానమును భీతియు జనించుటచె నాతఁడు సైనికశిక్షా
విధానమును నడిపించు సత్యున్నతాధికారియగు నిస్మేలుహాకీ
పాషాయను నాతనికి వతను సంఘమును నిర్మూలింప నాజ్ఞాపించె
ను. ఈ హాకియను నతఁడు పాఠశాలాధ్యక్షుని దీవ్రముగ
మందలించుటచే నాతఁ డప్పటినుండియుఁ బాఠశాలావరణ
ములో వతను సంఘసమావేశములు జరుగకుండఁ గట్టడచేసెను
సభ్యులును దమ సమావేశములను బాఠశాలకు వెలుపల జరు
పుకొనుచుఁ గానస్టాంటినోపిలులోనున్న యనేక గూఢసంఘ
ములలో నొకటిగఁ దమ సంఘమును జేసిరి.

పరీక్షలలోఁ గృతార్థుఁడైనపిదపఁ గొంత కాలమే యుద్యోగమును లేక యాతఁడు నిర్వ్యాపారియై యుండెను. ఆతని జనని యాతనికి ధనమిచ్చుచుండుటచే దారిద్ర్యబాధ యంతగా నాతనికిఁ గలుగలేదు. ఇట్టియవస్థలోఁగూడ నీతఁడు వతను సంఘమునెడ నశ్రద్ధవహింపక తత్కార్యక్రమమును నడిపింపఁ బూనుకొని యొక చిన్నసందులోఁ జిన్నగదినొకదాని నద్దెకుఁదీసికొని యందువతను సంఘకార్యస్థానమును స్థాపించెను ఈ సంఘసమావేశములను మాత్రము మిక్కిలి రహస్యముగ మిత్రులగృహములలోనో కాఫీగృహము లోనో, వెనుకభాగమందుండు గదులలోనో జరిపించుచుండెను. సురతానుచారులు వీనిని నివారింపనెన్నియో నుపాయములఁ బన్నుచుండిరి. ఈ సంఘకార్యములను నిర్వహించుటలో నుండవలసిన నిగూఢతయు దానివల్ల సంభవించు నుపద్రవమును నాతని నుత్సాహపూరితునిగ నొనర్చుటయేగాక రాజ్యపరివర్తన వ్యూహానాంకేతికత్వమును, గుహానిర్మాణమును, సంఘములో నూతనముగఁ బ్రవేశించిన వారిభక్తిని బరీక్షించు విధానమును, హస్తగ్రహరహస్యసహిత సంచారవచనసంకేత ప్రతిసంకేతములను నుపయోగించు విధానముం దెలిసికొనెను.

వతను సభ్యులిట్లు సమావేశముల జరిగించుచుండ నీ సమావేశసమయమున నీ సభ్యులనుబట్టుకొను నుద్దేశముతోఁ దమ కాత్మీయుఁడగు నొకానొకని బ్రతినిధిగ వారి సంఘములో బ్రవేశపెట్టిరి. ఈ క్రొత్త ప్రతినిధిని తమసంఘులోఁ జేర్చికొనుట

కొంసభ్యులుత్సాహపూరితులై యుండిరి గాని వానివల్లఁ గలుగబోవు నాపదప్రమాదమును గురుతింపరైరి. లోకానుభవములేనివారగుటచే నీసభ్యులు పోలీసు ప్రతినిధిని దమసంఘములో సభ్యునిగఁజేర్చుకొనుటకు సభ్యులసమక్షమున జరుపఁదగు శపథపాలనము మున్నగు కార్యకలాపమును నిర్వహించుటకై కావింపఁబడు సమావేశము జరుగుకాలమును దెలియఁజేసిరి. నిర్ణీతసమయమున సభ్యులెల్లరును సమావేశమైరి. కాని రక్షకభటులు వారినందఱను బట్టుకొని చెరసాలలో బంధించిరి. వీరందఱిలోను ముస్తఫా కెమలు పెద్దవిద్రోహిగఁ బరిగణింపఁబడుటచే నితర విద్రోహులనుండి యాతఁడు వేఱుచేయఁబడి యేకాంతగృహమున బంధింపఁబడెను. ఈతఁడు పెద్దవిద్రోహియని రక్షకభటులు సుదృఢమైన సాక్ష్యమును దయారుచేయుటచే నీతనికెట్టిశిక్ష విధింపఁబడునో యెవ్వరి యూహకు నందకుండెను. రక్తకారాగారమున బంధింపఁబడినవారిలోఁ బలువురవఱకు నిర్మూలింపఁబడుటచే నదృశ్యులైరి. కెమలు చేసిన నేరము ఘోరమైనదని సురతా నూహించినచో ననేక వత్సరములాతఁడు చెరసాలయందు బంధింపఁబడుటయో, దేశబహిష్కృతుఁడు గావింపఁబడుటయో యాకారాగారమందే నిర్మూలింపఁబడుటయో జరుగకతప్పదు. జుబీడాయును సోదరియు నాతనిం జెరసాలలో దర్శించుటకుఁ బ్రయత్నించిరిగాని వారి ప్రయత్నము నిష్ఫలమయ్యెను. వారాతనికెంతధనమంపినను గీటకావృతము మాలిన్యయుక్తము నంధకారబంధురమును బవన

సంచార విహీనమునగు సంకటకోష్ఠబంధన మాతని కపార సంతాపజనకమై మనమునఁ గడుదారుణమగు దుఃఖము నొదవించుచుండెను.

ఇస్మేలుహక్కీపాషాగారి సమక్షమున కొకనాడు రక్షకభటులతనిం దోడుకొనిపోయిరి. సురతానున కాయుద్యోగి యన్నఁ గడునిష్టము. అప్పుడాయుద్యోగి కడుగంభీరముగా "నీవు కడుబుద్ధికౌశలము నగపఱచితివి. చక్రవర్తి సేవచేయుటకు నీకిష్టమున్ననున్నతపదవి నలంకరించు భాగ్యము నీకు లభింపఁగలదు. కాని నీవు ధరించిన దుస్తులకు నీవేషమునకు నీకును లజ్జాకరమగున ట్లపయశస్సు నార్జించితివి. అధమాధములతో సహవాసముచేయుచు జూదమాడుచు సురాపానముఁ చేయుచు నతి నీచపణ్యస్త్రీలతో వ్యభిచరించుచు నుంటివి. అంతకు మిక్కిలి హీనమగు కార్యము రాజద్రోహము నాచరించితివి. రాజవిరోధులతోఁ గలిసి తిరుగుచుంటివి. రాజున కనిష్టమగు దుష్టప్రచారము చేయుచుంటివి. రాజ్యపరివర్తన ప్రసంగములోఁ బాల్గొనుచుంటివి. అంతియకాక యట్లొనరించుటకు నీ మిత్రులను బ్రోత్సహించుచుంటివి. అల్లాను జక్రవర్తి కినియుక నీమీఁదఁ దవీక్షణములఁ బ్రసరింప నిచ్ఛగించుచున్నాఁడు నీవు చిన్నవాఁడవు మంచిచెడ్డలను గురుతింపజాలనివాఁడవు. నీలో దుర్మార్గతకంటె నున్మత్తతయనుప పన్నత యధికమేమోయని నా కనుమానము."

"డమస్కసులోని యశ్వదళములో నీకుద్యోగము కాఁగలదు. నీపనినిగూర్చి నీపై యధికారిచ్చు నభిప్రాయము

ననుసరించి నీ యభివృద్ధియుండును. కావున నిట్టి యవిచారిత జీవనమును విసర్జించి నీ యుద్యోగవిధులలోఁ గడు శ్రద్ధతో మెలఁగవలయును. నీకింకొక యవకాశమిట్టిది లభింపదు. కావున జాగరూకుఁడవై మెలఁగుము." అని కఠినోక్తులు పల్కి యానాటి రాత్రియందు సిరియాదేశమునకుఁ బోవుచున్న యొక నావపై నాతని నెక్కించి యాతని తల్లినిగాని స్నేహితులనుగాని చూడనీయకుండనే పంపివేసెను.

డెమస్కసునకు దక్షిణముననున్న ఘనపర్వత శ్రేణిలో డ్రూసుజాతివారు వసించుచుందురు. వారెప్పుడును సురతాను ప్రభుత్వముపైఁ దిరుగుపాటు చేయుచుందురు. కెమలు డెమస్కసును జేరునప్పటికి నచటి సైన్యము డ్రూసుల లొంగఁదీయుటకై దాడివెడల సంసిద్ధమైయుండెను. కెమెలునకిదియే ప్రప్రథమ యుద్ధ పరిచయము. ఇంతకాలమువఱకు నాతఁడు సాంగ్రామిక పాఠశాలలో సమరశాస్త్రము నభ్యసించెనుగాని యేయుద్ధమునను జూడలేదు. తన శాస్త్రజ్ఞాన ముపయోగించుటకు సమయము కలుగవలసినదే కాని దేశనైసర్గిక పరిస్థితులును డ్రూసుల యుద్ధ విధానమును నట్టి శాస్త్రజ్ఞాన వినియోగమునకుఁ జోటీయలేదు. దేశమంతయుఁ బర్వతమయమైయుండెను. పర్వతములలో శిలాపూరిత దరులుతప్ప వేఱొకటియులేకుండెను. డ్రూసులు సురతాను సైన్యముతో నిలిచి పోరాటము సాగింపక రేయింబవళ్ళు ఱాళ్ళసందులనుండియు దారితెన్నులేని గుట్టలమీఁదినుండియుఁ దుపాకులఁ గాల్చుచు రాజ్యసైన్యమునకు బాధ

కలుగఁజేయుచుండిరి. ఎక్కడనైన ద్రూసులు గుమిగూడినట్లు తెలియఁగనే టర్కీరాజ్యసైన్య మతికష్టముతో నా పర్వత మార్గముల ననుసరించి వారితో యుద్ధముచేయుటకుఁ బ్రయాణము సాగింపఁగనే ద్రూసులు చెల్లాచెదరై యన్నివైపుల నుండియు శతఘ్నిగోళ పరంపరను వారిపై గురిపించుచుందురు. కావున గ్రంథసంచయమువలన యుద్ధనైపుణ్యము సంపాదించిన మన యోధపుంగవునకీదాడి యెట్టి యుపయోగమును గలుగఁ జేయలేదు. టర్కీసైన్యములుకూడ ద్రూసుల నేమియుఁ జేయ జాలక నిర్మానుష్యములగు పల్లెలలోని వారి గృహములను బరశురామప్రీతి కావించియు, వారిపంటల నశింపఁజేసియు సీత కాలమును గడపుటకుఁ దిరుగ డెమస్కసును జేరుకొనిరి.

ఈవఱకు బందీగృహమునఁ గలిగిన యనుభవముచేత నెంతమాత్రము కెమెలు పిఱికితనముఁజెందక ధైర్యముతో మెలగుచుండెను. హాకీపాషాగారి బెదరింపులవలన కెమెలు భీతిఁజెందలేదు. కెమెలు రాజకీయసంస్కరణాభిమాని. దైవము రాజ్యసంస్థాపనము నడుపుననిన నాతనికి సహజముగ గౌరవము లేకుండెను. పవిత్రమైన దాతని కేదియును లేదు. సుస్థాపితమైన దేదియును లేదని యాతని దృఢవిశ్వాసము. కారాగృహ విమోచనానంతరమం దతఁడు యువకులకుండవలసిన సహజమగు నుత్సాహముతో జాగరూకత కలిగి సంచరించుచు వ్యవహారవిషయమునం దన్నియంశములను లెస్సగఁ బరిశీలించి పాటుపడుటయుఁ బ్రారంభించెను. కార్యతత్పరతయును గవితాసారస్వతాదుల సేవ

కును విరోధభావమున్నదని నిశ్చయించి యాతఁడు తత్కార్యములను విడనాడెను. గ్రంథపఠనము మనోనిశ్చయమును దుర్బలముగ నొనర్చుననియు, సత్కార్యార్థాభిలాషలను గలుగఁజేయుననియు, వ్యాపారవిరుద్ధముగు బుద్ధినిబుట్టించుననియు వాని నమ్మకము. ఆతఁడు డెమస్కసుచేరగనే సారస్వతసేవను విడనాడి రాజ్యపరివర్తనముచేయుట కవసరములైన విషయములను లెస్సగా నేర్పాటుచేయుచుండెను. పిన్నవయస్కులగు తోడి యుద్యోగులందఱును రాజ్యపరివర్తన సిద్ధాంతావలంబకులును, నా యుద్యోగులలోని పెద్దలు పిన్నవారి యాశయములపై సానుభూతిని జూపువారునని ముస్తఫా తెలిసికొని పూర్వ సహాధ్యాయియైన ముఫీడను నాతని ప్రోత్సహింప నాతఁడు వీరి సాయముతో రాజ్యపరివర్తనకారి సంస్థాపనము నతి త్వరలో నేర్పాటుచేసి డెమస్కసునుండియే రాజోపద్రవమును గలుగఁజేయ నుద్యుక్తుఁడైయుండెను. దానికి ముస్తఫా కెమాలు అండయైయుండెను. సైనికోద్యోగులందఱును దిరుగుబాటుచేయుటకు సంసిద్ధులైరికాని యక్కడి ప్రజలుమాత్ర మనుకూలింపక వీరికి విరోధభావము నగపఱచిరి. బాల్కనుమండలమే రాజోపద్రవకారకులకునికి పట్టనియు, సెలోనికాపట్టణమున కుద్యోగము మార్చించుకొనిన నభీష్టార్థములు కొనసాగఁ గలవనియు మన కెమెలునకు స్నేహితులుపదేశించిరి. బాల్కనుమండల ముపద్రవములకుఁ గేంద్రస్థానమగునో కాదో యని కనుగొనుటకు సెలవిచ్చినను నీయకున్నను దత్స్థానమునకుఁబోవ

నిశ్చయించి యధికారులయొద్ద నల్పసమయమునకు మాత్రము సెలవుఁ దీసికొని కెమెలు జఫ్ఫాయను రేవుపట్టణమును జేరెను.

ఆపట్టణములోనున్న సైన్యాధికారి వతను సంఘసభ్యుఁడగు నహమ్మదుబేయను నాతఁడు. కెమెలు సెలోనికాపట్టణమునకు గుప్తముగాఁ బోవుటకుఁ దగిన సదుపాయములను జేయుట కాతఁ డంగీకరించెను. అతఁడు మాఱుపేరు ధరించి కృత్రిమాభిజ్ఞాన పత్రముల సృజించి వర్తకునివేషమును వేసికొని స్వగుప్త దేశమునకుఁ బోవుచున్న యొక నౌకాడస్పైఁ బ్రయాణమయ్యెను. అచటినుండి యాథెన్సు పట్టణమునకును నచటినుండి సెలోనికాపట్టణమునకును వచ్చెను. ఆ ప్రదేశములో నెచటఁజూచిన నసంతృప్తియు గుప్తసంఘముల రాజ్యపరివర్తన ప్రారంభ చిహ్నములును గాన్పించుచుండెను.

కెమెలు సెలోనికాపట్టణమునకుఁ జేరి తనతల్లి యింటిలోని యధికారులకుఁ దెలియకుండ దాగియుండి యచటి పరిస్థితులు పరీక్షింప నారంభించెను. సెలోనికాపట్టణ ముపద్రవములకుఁ గేంద్రస్థానమని యాతఁడు తెలిసికొని యచటఁ జేరిన వెంటనే తనపెద్దతల్లి సాయముతోఁ గొందఱుద్యోగులను దర్శించి తన్నాయూరిలోనున్న సైనికోద్యోగ పాఠశాలలోనికి బదిలీ చేయుఁడని విన్నవించుకొనెను.

సురతానుచారులు కెమెలును గనుఁగొని తమపై యధికారులకుఁ దెలియఁజేసిరి. ఈతనిని వెంటనే బంధింపవలయునని

యాధికారులు హుకుము జారీచేసిరి. పోలీసునాయకుని సహకారి జెమెలను నాతఁడు కానస్టాంటినోపిలులోని వతను సంఘసభ్యుఁడు. ఆపోలీసునాయకుఁడు జారీచేయించబడిన హుకుమును కెమెలునకు దెలియఁజేసి యాతనిం గాపాడుకొమ్మని కోరెను. రెండురోజులకన్న నెక్కుడు కాల మధికారులు జారీచేసిన హుకుము నమలుచేయకయుండరాదని యాతఁడనెను. విధిలేక కెమెలు మిగుల ప్రయాసముతో గ్రీసుదేశప్రాంతమునకుఁ దప్పించుకొనిపోయి యచటనుండి నావపైని జాఫ్ఫాకుఁబోయి చేరెను. ఈతనిని బంధింపవలెనను హుకుమిచటికిఁగూడ వచ్చియుండెను. కావున సహాయ్యము జేయను నాతఁడు కెమెలు జెప్ఫాలో దిగకుండఁగనే కెమెలుయొక్క నిర్విశేష వేషమును నభిజ్ఞానపత్రములను నోడలోనుండఁగనే యాతని కందఁజేసి యెవ్వనికిని దెలియకుండ నాతనిని గాజాయనుచోటికిఁ బంపివేసెను. గాజా కు సమీపభాగములలో నేదియోకలకలము సంభవించినది ముఫ్ఫిదులుట్ఫియను నాతఁడాప్రదేశములోని యల్లకల్లోలమును బల్లాఱుప్పుట కేర్పఱుపఁబడిన యుద్యోగి. అహమ్మదుగారే కానస్టాంటినోపిలులోనున్న పై యధికారులకు విన్నవించుకొనెను. తనకు జారీచేయించిన హుకుము పొరపాటునఁ గావింపఁబడినదైయుండి యుండవలెననియు నేదియెట్లైనను దానుచేయవలసిన విధులఁగూర్చి తిరిగి హుకుము లంపవలెననియు నివేదించుకొనునంతలో ముఫ్ఫిదులుట్ఫియాయుదంతము సత్యమైనదేయని పై యధికారులకు వ్రాసికొనెను. తుదకిట్లు కొన్నివారములుత్తర

ప్రత్యుత్తరముల నడిపి యీ విషయము పైకిరాకుండ కెమెలు యొక్క స్నేహితులు త్రొక్కివేసిరి.

పిమ్మట నొక సంవత్సరముపాటు కెమెలిట్టి విపరీతచర్యలేమియుఁజేయక తనవిధుల నతిశ్రద్ధతో నిర్వర్తించుకొనుచుండెను. అంత నతనిపైయధికారులు కెమెలధికారపదవికి యోగ్యుఁడేనియుఁ దనకర్తవ్యము నతిశ్రద్ధతో నిర్వర్తించుచున్నాఁడనియు కాన్స్టాంటునోపిలులోని పైయధికారులకుఁ దెలియఁజేసిరి. వారు సెలోనికాలోని వారలు పొరపాటుపడిరనియు కెమెలు బాలిశ్యమును విసర్జించి సన్మార్గవర్తియై యున్నాడనియు యోచించి యూరకొనిరి. సాంగ్రామికాధికారస్థానములలో నధికృతులైన వారియందు వతను సంఘసభ్యులెవ్వరో తెలిసికొని సెలోనికాలోనికి బదలీచేయించుకొనుటకు సర్వవిధప్రయత్నములను సలిపి తుదకు సఫలప్రయత్నుఁడై త్వరితముగా రాజపరివర్తనకార్యకేంద్రస్థానమగు సెలోనికాను జేరెను. టర్కీయందలి మూఁడవ సైనికదళాధికారవర్గములో నొకపదవి యీతనికీయఁబడినది. ఈ నూతనాధికారవర్గమువల్ల నాతనికిఁ గొంతకాలము సెలోనికాలోను గొంతకాలము రైలు పరీక్ష నొనర్చుచుఁ బ్రయాణముచేయుటలోను గడువ వలసివచ్చుచుండెను. సెలోనికాలోనున్నపుడు జననీసోదరులతో గలిసి వసించుచుండెను. కెమెలు మాఱుతండ్రి మరణించుటచే జుబీడాకు సెలోనికాపట్టణ మధ్యభాగమున నొకపెద్ద గృహమును గొంతధనముఁగూడ సమకూడినవి.

తృతీయ ప్రకరణము

ముస్తఫా నధికారపార శాలలో నెఱింగిన వారు సేనలో నుండిరి. వారిసాయముతో నాతఁడొక వతనుసంఘముయొక్క నూతనశాఖను నిర్మింపయత్నించెను. కాని వారు మాత్రి మాతని సంభాషణ వినుచు వానితో నేమియుఁ బ్రసంగింపక వాని నొకచారునిగ ననుమానించుచున్నట్లు నటించుచుండిరి. ఒకప్పుడు వారి గుంపొకచోట మాటాడుచుండెను. ఆసమయమునఁ గెమెలు వారియొద్దకుఁబోయెను. అప్పుడు వారు తమసంభాషణనుగట్టిపెట్టి యూరకుండుటచే వారేదియో రహస్యకార్యమునుచేయఁబూనినట్లాతనికిఁదోచెను. కాని వారు చేయఁబూనిన కార్యముమాత్ర మాతనికిఁ దెలియదయ్యెను. అయినను తుద కాగుంపులోనొకఁడు కెమెలు రహస్యముగనుంచుట కంగీకరించి యొట్టుపెట్టుకొనునటుల చేసి తరువాత సెలోనికాలో ఘనమగు రాజ్యపరివర్తన సంఘ మొకటి యేర్పడియున్నదనియును, దానిపేరు "ఐకమత్యప్రవృద్ధి" అనియును, బట్టణములోఁ జాలమంది యూదులున్నారనియును, వారిలోఁ బలువురిటలీప్రజలై యిటలీ దేశపు మసానికసంఘములకుఁ జెందినవారనియును, వారిటలీ ప్రజలగుటచే టర్కీచేఁ గావింపఁబడిన సమయ సమర్పణము చేతను నములులోనున్న సంధులవలనను సుల్తానువారిని నిర్బంధింపఁ జాలఁడనియును, సురతానుని పోలీసులు వారి గృహాములను సోదాచేయఁజాలరనియును వారిపై ధర్మానుసరణముగఁ జర్చయేమైనఁ గావింపవలెనన్న నిటలీరాష్ట్రప్రతినిధి న్యాయస్థానములోనే నట్టివి కావింపఁబడవలెననియు ముస్తఫా

కెమెలునకు చెప్పెను. ఫెతీ మున్నగు పెక్కురు సైనికాధికారులు కెమెలుతోఁగూడ మొసానికసంఘములో సభ్యులుగఁ జేరి తత్కర్మకలాపవ్యాజముతో నైకమత్య ప్రవృద్ధిసంఘము నేర్పాటు చేసిరి. వారిమిషతోనే యూదుల గృహములలో సమావేశము గావించుచుఁ బుష్కలముగ ధనసాహాయ్యమును బొందు చుండిరి. రాజద్రోహులయి సురతానుచే దేశమునుండి వెడలఁ గొట్టఁబడి పరదేశములలో వశించుచున్న టర్కులతో నుత్తర ప్రత్యుత్తరములను గావించుచు వారి యుదంతములను దెలిసి కొనుచు వారితో సంబంధము కలిపెను. ఇంతవరకు నైకమత్య ప్రవృద్ధి సంఘముయొక్క కార్యనిర్వాహక సంఘసభ్యులు కెమెలుయొక్క మంచిచెడ్డలు పరీక్షించుచుండిరి. ఫ్రీమేసను కాగనే తమ సంఘమందు సభ్యునిగా జేరమని వారాతనిం గోరిరి.

ముస్తఫా చేరిన మొసానికులాడ్జిపేరు వెడటా. వెడటా సభ్యులచిట్ట లాతనికి నచ్చలేదు. ఈసంఘ మంతర్జాతీయ భావ శూన్యవాద సంఘములో జేరినది. అందలి సభ్యులన్నిజాతులకు జెందినవారై ముఖ్యముగ యూదులను బీడించుచున్న రష్యాదేశమును నిందించుచును ధనమార్జించుటకు వీలైన వియన్నాపట్టణమునుఁ బొగడుటయుఁ గని ముస్తఫా వారి నసహ్యించుకొనుచుండెను. మఱియు నా సంఘసభ్యులు చోరుల వలె సంచరించుచు ననేకములగు రహస్యకార్యముల నాచరించుచు నర్థముకాని విధమున మాటాడుచు నుండెడివారు.

తృతీయ ప్రకరణము

ఈ మెసానికుసంఘములోఁ దెలియకఁ జేరుటచే ముస్తఫా యంతర్జాతీయ ధనాగపు రాజ్య పరివర్తనవిషయిక గుప్తసంస్థాపనయొక్క మాయావ గురములో జిక్కువడినట్లు గుర్తెరుంగ నారంభించెను. ఆతనికి సంతర్జాతీయ యాశయములపైని యూదుల దురవస్థలపైని నెంతమాత్రమభిమానములేదు. మెసానికుమతితంత్రము నాతఁడు నిరసనభావముతోఁ దిలకించుచుండెను. ఆతనికి మాతృభూమిపై ప్రేమ యధికము. టర్కీ దేశమందు జన్మించుట కాతఁడు మిగులగర్వించుచుండె. ఆ దేశమును సురతానుని దుష్పరిపాలనము నుండియు నవివేక మహాపంకమునుండియు పరదేశీయుల పీడనములనుండియు సంరక్షించుట కాతఁడు బద్ధకంకణుఁడయ్యెను. ఇట్టి యుద్దేశములతోఁ బాటు ముస్తఫా మెసానికుసంఘమునఁ జేరుటచే సంఘములోని పెద్దలయాజ్ఞ నెరవేర్పవలసివచ్చుచుండెను. ఇతరుల యాజ్ఞల ననుసరించుటయన్న నాతనికి నెంతమాత్రము రుచింపదు.

ఆహేతువుచే నియమించిన కార్యముల నెరవేర్పక నిష్ఠురముగ సంఘాధికారుల యాజ్ఞల ఖండించుచుండెను. సహజముగ నాతఁడితరుల నాజ్ఞాపించు స్వభావము కలవాఁడు గాని యడకువతో నితరులయాజ్ఞల నెరవేర్చువాడుగాఁడు. ఎవ్వరివాదమయినను ఖండింపవలసివచ్చినచో మొగమాటమిసుమంతయును లేక ఖండించును. ఆసమయమందాతని నెవ్వరయిన నిరోధించిన కోపావేశపరవశుఁడై సంచరించును. ఐకమత్య ప్రవృద్ధి సంఘమాకస్మికముగా జన్మించి యనుపయుక్తమయిన

దనియు, సంఘసభ్యులు వాక్శూరులుగాని కార్యశూరులు కారనియు పలుసారులు తెగడుచు పలుకుచుండును. సిద్ధాంతములకొరకు పోట్లాడక సత్యవిషయముల చెప్పుఁడనియు గడు జాగరూకతతో ముందుగా నాలోచించి కార్యక్రమమును నడిపింపుఁడనియు నాతఁడు తీవ్రముగా వారితోఁ జెప్పుచుండును. ఉత్సాహమెంతయవసరమయినను మితిమీరినచో నది కార్యసాఫల్యమును గూర్పలేదని యాతని యుద్దేశము. సంఘసభ్యులన్న నాతనికి గౌరవమేమియు లేకుండెను. ఎన్వరు సాహసికుఁడు అసమీక్ష్యకారియనియు, జెమలు యున్నమితబాహుఁడు శ్యామవర్ణుఁడు కుటిలమనస్కుఁడనియు, సెలోనికా యూదుఁడయిన జావిదు తనమతమునకు విరుద్ధమగు నిస్లాము మతావలంబకుఁడనియు నాల్బేనియా దేశస్థుఁడైన నైజీయున్మత్తుఁడు విచారశూన్యుఁడనియు గాగిబాల్డివంటివాఁడనియు, తపాలగుమాస్తాయగు టాలటురుత్కమువలెనుండు మందగామియనియు నెంచి ముస్తఫా యుపాధ్యాయుఁడు ఛాత్రులను జూచున ట్లీసంఘనాయకుల నందరను జూచుచుండెను.

తోడియుద్యోగస్థుల నాదరకు నాతనిపై నిష్టములేదు. ఆతఁడితరులు వాదమును ఖండించునపుడు సరసముగ నట్టిఖండనముల గావింపక వెగటుగను తీక్ష్ణముగ గావించునని వారికాతనిపైఁ గోపము. యూదుల కితనిపై నమ్మకములేదు. వారు తమరహస్యముల నతనికిఁ జెప్పక యాతనిం దూరముగా నుంచెడివారు.

తృతీయ ప్రకరణము

ఒకనాఁడాతఁడు తన యింటికడ రాజద్రోహులగు మిత్రులతో మాటాడుచుండెను. సేవకులు వారి సంభాషణమును విని తన తల్లితోఁ జెప్పిరి. ఆమె తాళపుకన్నములోనుండి వారి సంభాషణమును మెల్లఁగ విని వారు వెళ్ళిపోయిన పిమ్మట నట్టిపని కూడదని ముస్తఫాను మందలించెను. ఆతఁడు నూతన నైతిక సిద్ధాంతావలంబియై జననితో వాదింప నారంభించెను. వారిరువురును తీవ్రముగా వాదించిరి కాని యామె చివరకు పుత్రవాత్సల్యము చేతను నాతఁడిల్లు విడిచి పారిపోవునను భయము చేతను ముస్తఫాకు లొంగిపోయి యాతనికి సాయము చేయ నంగీకరించెను. కాని సురతానుపై పన్నుగడలు పన్నుటయు మతమును ద్వేషించుటయు బాలిశ్యమని యెల్లపుడు నాతని మందలించుచుండెను. కుటుంబసంబంధయులు, బంధువులుపంటకు వృథాలాపంబులు వాడు వాండ్రసూక్ష్మనిరీక్షణంబులు సంచారములో నుండు నిరోధములు నాతనికి బాధ కలుగఁ జేయుచుండెను. సహనమాతని స్వభావములో లేదు. స్వాతంత్ర్యమున కెట్టి నిరోధము కలిగినను నాతఁడు సహించఁడు. ఆ హేతువుచే నాతఁడు తన తల్లి యింటను వసించుట మాని యద్దెకొక గృహమును దీసికొని యందు తన వాసము నేర్పాటు చేసికొనెను. తరచుగా దన తల్లిని చూచుచు తల్లిదగ్గర తాను నివసింపకుండుటచే గావలయు నామె చేయు నుపదేశములం బెడచెవిని పెట్టక సహనముతో వినుచుండెను. పగలంతయు తన యుద్యోగ కార్యముల నత్యధిక శ్రద్ధతో నాచరించుచు రాజద్రోహులతోఁ గలసి సురతాను

నకు నవాతమాచరించు కార్యములఁగూర్చి పన్నుగడల పన్ను చునుండెను. ఆతఁడెంతకాల మాసంఘములోనున్నను నాయకులాతనినమ్మక తమరహస్యాలోచన సంఘములోనికి దీసుకొనక పోవుటచే దుతకాతఁడు వారినివిడచి యేకాంతవాసముచేయుచు మితభాషియైయుండెను.

౪

నయ్యాజీయు యను నతఁడు యున్మత్తునివలె సంచరించుచు యాలోచనలేక చేయవలసినకార్యముల గురించి యించుకయు నాలోచింపక అల్పపరివారపరివృతుఁడై రెస్నయను పట్టణమును విడచి దక్షిణ మాసిడోనియా మండలములోనికి బోయి రాజాధికారమును ధిక్కరించెను. వెంటనే మాసిడోనియాదేశపు ప్రాగ్భాగములో ఎన్వరను నాతఁడు రాజపరివర్తనము నుద్ఘోషించుచు నొకపత్రమును బ్రకటించెను. ఐకమత్య సంవర్ధకసంఘములో మూఁడువందలకు మించిన కార్యశూరులగు సభ్యులులేరు. ఈ ప్రజాప్రకోపన కార్యమును జయప్రదముగా నడపించుట కెట్టియేర్పాటులును జరుపబడలేదు. ఇట్టి యవసరములలో రాజ్యపరివర్తనకారులకు సైన్యములు సంపూర్ణసహాయము చేసినగాని జయము లభింపదు. సైన్యము లెట్లు చరించునో తెలియదు; యిట్టి పరిస్థితులలో ముస్తఫా మాత్ర మెట్టి సంపర్కమును తిరుగుబాటుదారులతోఁ గలుగఁజేసికొనక తన విధులను నెరవేర్చుకొనుచుండెను.

దైవయోగముచే రాజ్యపరివర్తనకార్యము జయప్రదముగా జరిగెను. కొలదిమాసములలో జరిగిన యుదంతము వ్రాసిన ఆశ్చర్యజనకముగానుండును. కొన్నివందలమంది పితూరీదారులు కొండలబట్టి దిరుగుచుండ వారి నడంచుటకు రాజసైన్యముకొంతపోయెను. ఆసైన్యము కొంతకాలమునకు వారిలో కలసిపోయెను. సైనికులకు జీతములు క్రమముగా నియ్యకుండు

టచే వారికి సురతాన్సుపై నమ్మకము పోయెను. ఏ సేనాదళమును బంపినను నవి తిరుగుబాటుదారులతో గలియుచుండెను. టర్కీ రాజ్య మధ్యభాగమునందు నున్నవారికి రాజాభిమానము మిక్కుటముగా నుండునని యోచించి తిరుగుబాటుదారులను నిర్మూలనము గావింపగలరను నాశతో సురతాను ప్రబలము యిన సైన్యమును ద్రోహులున్న ప్రాంతముల కంపిరి. కాని వారును రాజద్రోహులతో గలసిపోయిరి. అత్యాశ్చర్యజనక మగునటులు రవ్వంత గాలివీచినను పండుటాకులు భూమిపై వ్రాలునటుల సురతాను నాధిపత్యము నధికారము బలము జారిపోయెను. ఐకమత్య సంవర్ధక సంఘములోని యువకు లింతసులభముగా తమకు జయముగలుగునని కలలోనైన నూహించి యుండలేదు.

పిమ్మట సురతాను యిస్తాంబూలను పరదేశములో వరదువలె గాచుకొనియుండి జరిగిన కష్టములకు ననాచారములకు తనమంత్రులే కారకులని నిశ్చయించి రాజ్యపరివర్తన కారులను నభినందించి చాంసర్గమును పనులనుండి తప్పించి వ్యవస్థాను రూపమయిన ప్రభుత్వము స్థాపింపబడెనని ప్రకటించెను. నయ్యాజీ అన్వరులకు టర్కులు క్రీస్తుమతావలంబకులుగూడ నత్యుత్సాహముతో దేశోద్ధారకులని స్వాగత మొసంగిరి. సంఘములోని తదితర సభ్యులు ముస్తఫాతోగూడ సెలోనికా పట్టణములో కలిసికొని వారిని గౌరవించిరి. ఒలింపసుప్యాలసు హోటల్ వరండానుండి ఎన్వరు నూతన వ్యవస్థానరూపమయిన

పరిపాలనావిధానమును ప్రకటించెను ప్రజలయొక్క జయ
జయధ్వనులు మిన్నుముట్టెను. మన ముస్తఫాకెమాలు సంఘ
సభ్యులలో పేరుప్రతిష్ఠలు లేక ఎన్వరు వెనుక నిలువబడియుండెను.
అబ్దుల్ హామీద్ చే ఇరువదివత్సరములనుండియు దేశబహిష్కృతు
లుగాబడిన నజీరుపదభ్రష్టులు రాచబిడ్డలు మంత్రులు మున్నగువా
రు కానిస్టాంటునోపిలు పట్టణముఁజేరి యువకులగు సంఘసభ్యుల
నాకమూలలకు నెట్టి యధికారమునకై కపట ప్రబంధముల చేయ
నారంభించిరి. అన్వరును రాజదూతవర్గములో సైనికోద్యోగిగా
నియమించి బెర్లినుపట్టణమునకు బంపెను. ట్రిపోలిలోనున్న టర్కీ
సేనల పరిస్థితులగూర్చి వ్రాసి వేదికనంపుటకు కెమాలునుత్తరాఫ్రికా
ఖండమున కంపిరి. నయ్యాజి యాల్బేరియాకు దిరిగివచ్చినతో
డనే యాతని నటసంహారించిరట. ఇంతలో ఆస్ట్రియా ప్రభుత్వ
ముబోస్నియా హెర్జిగోవినాయను మండలములనాక్రమించెను.
గ్రీకుప్రభుత్వము క్రీటు నాక్రమించెను. రష్యా సాహాయ్య
ముతో బల్గేరియా స్వాతంత్ర్యము ప్రకటించెను. అల్బేనియా
దేశ ప్రజలును నరాబియాదేశపు ప్రజలును తిరుగుబాటు
చేసిరి. క్రైస్తవులు మహమ్మదీయులు, పరస్పరము సంహారము
గావించుకొన నారంభించిరి. దేశమందు సంక్షోభము మితిమీ
ఱెను. ఇట్టి సమయములో సురతానుపై నభిమానముగలవారు
కూడ తంత్రముల బన్ననారంభించిరి. కానిస్టాంటునోపిలులో
నున్న సైనికులకు ధనదానము చేసుకొని లోబరచుకొనిరి.
వీరిసు మున్నగు దుష్టపట్టణములలో ప్రచారములోనున్న

యాశయములచే ప్రోత్సహింపబడి సంఘసభ్యులు నాస్తికులనియు, ఇస్లాము మతద్రోహులనియు కేలిఫేటును నాశముసేయుటకు నిశ్చయించుకొనిరనియు వారు యూదులుఫ్రీమేసనులు నగుదురుగాని మహమ్మదీయులు, టర్కులు నెంతమాత్రము కారని పురోహితులమూలమున వాఙ్మూలమునను ప్రజలలో తీవ్రప్రచారము గావింప నారంభించిరి. ఇట్టి ప్రబోధములచే కాన్‌స్టాంటినోపిలులోనున్న సైనికులు మతావేశపారవశ్యముచే తీవ్రకోపులై విజృంభించి సురతానునకు నిస్లామునకును, నిస్లాము మతావలంబకుడగు కాలిఫునకును తమ యభిమానము వెల్లడించుచు సైనికోద్యోగుల దునుమాడి సంఘసభ్యుల బారదోలిరి. ఆ సంఘసభ్యులు మేసిడోనియాలోనున్న సైనికుల సాయమునుపొంది, తత్సైనిక సాహాయ్యములేనియెడ మునుపటివలె నబ్దుల్ హమీదును వాని యనుచరులు మరలయధికారము స్వీకరించి దేశమును పూర్వపు దుస్థితికి తేగలరని ప్రజలలో భీతిలేకపోలేదు.

మహమ్మదు షెవుకెటుపాషాయనునాతడు మెసిడోనియా సేనలకు నాయకుడు. ఆతడు పొడగైనవాడును కొంగవలె శవసవర్ణమయిన దృష్టికలవాడును, క్షీణదేహుడునైయుండియుద్ధతంత్రములందు కడునేర్పరియయ్యు మనస్సంప్రదారణముచే తొందరగా బనులుచేయజాలనివాడై యుండెను. ఆసమయములో నాతడేమిచేయుటకు తోచక కింకర్తవ్యతామూఢుడై యుండెను. సంఘసభ్యులుమాత్రమతికష్టముతో నాటనిందమ

వైపు త్రిప్పుకొనిరి. మాసిడోనియాలోనుండెడి రెండుమూడు సైన్యదళముల నాతడు కానుస్టాంటినోపిలుమీది కంపెను. ఎన్వరు దేశములో జరిగిన యీయుదంతములన్ని తెలిసికొనగనే బెర్లినుపట్టణమును విడచి, మేసిడోనియా జేరెను. అచట నుండి మొదటి బయలువెడలిన సైనికదళములో నాల్గవదళ నాయకుడయ్యెను. ముస్తఫా సహాయాధికారి వర్గములో ముఖ్యుడైయుండెను. వారు రాజ్యపరివర్తన కార్యవిరోధిపక్షమున విదళీకరించుచు సెలోనికాలో విల్లా అల్లటినిప్రాసాదములో అబ్దుల్ హమీదును బంధించి మేసిడోనియను దేశస్థుడయిన ఫెతీనికారా గారాధికారిగానియమించి సింహాసనముపై హమీదుయొక్క సన్నిహితజ్ఞాతి నధిష్ఠింపజేసి స్వసంఘమునకు బలమును చేకూర్చెను. సంఘసభ్యులలో నెన్వరు జనరంజకుడై ప్రభుమన్ననలకు బాత్రుడయ్యెను. ఆతడు ప్రభాశాలి యోజస్వి సాహసి; స్వతసిద్ధముగా ప్రసిద్ధిసంపాదనలో శక్తియుక్తుడు; వాని నగ్రస్థానమునలంకరింపజేసినవీగుణములె. ముస్తఫామాత్రముదుర్దాంతుడైక రాళరూపయుక్తుడు, నప్రమత్తుడువిమృశ్యకారియునైయుండుటచేలోకప్రసిద్ధినొందకుండెను ఎవ్వరిని లక్ష్యపెట్టక మిత్రరహితుడై యేకాకియైసంచరించుచు నందరియెడను గుణదోషవివేచనము చేయుచు నెవ్వరి సలహాలను నాదరింపకుండుటచే నాతనిని వెనుకకుపారద్రోలి సాంగ్రామిక వృత్తిలోనికి బంపివేసిరి.

నైసర్గికముగా ముస్తఫా యోధుడు. తనవిధుల నతి శ్రద్ధతో నిర్వర్తించుకొనుచు సైనికాధికారుల యశ్వారోహణోపన్యాస శిక్షణకార్యములం జక్కగా నేర్పరిచి నెపోలియను మాల్ట్కీ మున్నగువారి యుద్ధచరిత్రలను లెస్సగా బరిశీలించుచుండెను. అతినూతనోత్సాహములకును శీఘ్రశ్రేష్ఠపదవాప్తికిని దగినకాలమది. ముప్పదివత్సరములు ప్రాయమువచ్చునప్పటి కాతడు మేసిడోనియాలోని మూడవ సైన్యమునకు ముఖ్యాధికారియయ్యెను.

అలీరిజాయను సేనానితో గలసి యధికారి వర్గములో నొకడుగా జేరి క్రీస్తుశకము 1910లో ముస్తఫా ఫరాసు దేశమునకు వెళ్ళెను. పికార్డిలో జరిగిన ఫరాసులసాంవత్సరిక మిథ్యాయుద్ధ వ్యపదేశములందు పాల్గొని బుద్ధికౌశలమునకును శక్తిసామర్థ్యములకును నాలీరిజా మన్ననలకు పాత్రుడై దేశమునకు దిరిగివచ్చినపిమ్మట సెలోనికాలో సైనికోద్యోగుల కొరకు స్థాపింపబడిన పాఠశాల కధ్యక్షుడుగా నియమింపబడెను. ఆపాఠశాలను మిక్కిలి వైదగ్ధ్యముతో పునర్నిర్మాణము గావించెను; గాని యీపనిలో నాతనికంత యిష్టము లేకుండెను. రాజకీయ వ్యవహారములలో పాల్గొనవలయునను కుతూహల మాతనికెంతయున్నను నవకాశముమాత్రమేమియు లేకుండెను. ఎన్వరు, టాలటు, జమాలు మున్నగువారు ఆకాలములో పాలనను నడపించుచుండెడివారు. యూదమతమునువిడనాడి మహమ్మదీయమతము నవలంబించిన జావిదు రాజస్వాధి

కారియయ్యెను. అయినను మన ముస్తఫా కెమలు వారల్పులనియు పరిపాలనము చేయుటకుఁదగినవారు కారనియు వారిని నిరసించుచుండెను.

పాఠశాలలోను, వెలుపలను కెమలు తనయుద్దేశములను ప్రకటించుచుండెను. క్రైస్తవ ప్రభుత్వములు దురాశా దూషితములైయున్నవనియు, జర్మనీప్రభుత్వము టర్కీ కంఠము బట్టి నొక్కుచున్నదనియు జర్మనీదేశములోని కోటీశ్వరులు టర్కీ దేశములోని వివిధములగు ధనసంపాదన విషయస్వత్వములను సంపాదించిరనియు, జావిదు రాజద్రోహియై బాగ్దాదు రైలుమార్గపు టధికారమును విక్రయించుటచే వారు దానిం బరిగ్రహించిరనియును, జర్మనీదేశములోని నిపుణులగు దూతలు కానుస్టాంటునోపిలులోనే జర్మనీదేశపు మేలునకు పాటు బడుచున్నారనియు పరదేశీయులకు నందుముఖ్యముగా జర్మనీదేశీయులకు టర్కీదేశము దుర్మార్గులగు పరిపాలకులచే విక్రయింపబడుచున్నదనియు, టర్కీదేశములోని పరిస్థితులు రాజ్యపరివర్తనము జరుగుటకు ముందుటివలె కడు శోచనీయములై యున్నవనియు అబ్దుల్ హమీదుకాలములో వలెనే యిప్పుడుగూడ యుద్యోగివేతన ప్రదానవిధానము పరిపాలనావిధానములును సాధారణపరిస్థితులును యభద్రములై యున్నవనియు సైనికులలో యసంతృప్తి ప్రబలియున్నదనియు యుక్తమయిన యేర్పాటులు తక్షణమే గావింపనవసరమైయున్న దనియు నాతఁడుద్ఘోషించుచుండెను.

ముస్తఫా యిపుడున్న పదవి నలంకరించుచుండెను. ఈతఁడు కార్యదక్షుఁడనియును బహుకౌశల్యము కలవాఁడనియును తగవరు లనుకొననారంభించుచుండెడివారు. సైనికాధికారులలో నసంతృప్తి ప్రబలముగా వ్యాపించి యెట్టి సాహస కృత్యములకైనను సంసిద్ధులై యుండెడివారు. అట్టివారందరు కెమలు ప్రచారమునకు చెవియొగ్గుచు వానిం బరివేష్టింపనారంభించిరి. ఇదివరలోనుండినట్లు నిరసనభావము చూపుటమాని యట్టివారితో మంచిమాటలు చెప్పుచు వారు చూపించు గౌరవముచే సంప్రీతుఁడగుచు నొక నూతనప్రవృత్తినాయకుఁడై యుండెను.

కెమలు చేయు చేష్టలన్నియు కానిస్టాంటినోపిలులోని సాంగ్రామిక శాఖామంత్రికిఁ దెలిసెను. బాల్కను మండలములు ప్రభుత్వమునకు నాపత్సంపాదకములని యీయంతఁడు గుర్తించుటచే కెమలు నటనుండి స్థానాంతరము పంపించుటకు నిశ్చయించి ముప్పదియెనిమిదవ కాల్బల దళమునకు నాయకునిగా నేర్పరచి సెలోనికాలో నాతని యుంచెను. మంత్రియగు మహమ్మదుషెవుకెటుపాషా ముస్తఫా కార్యదక్షతను బాగుగా గుర్తించియుండెను. ముస్తఫాయును తనవిధుల లెస్సగా నిర్వర్తించుకొని తోడివారి గౌరవాభినందనములకు పాత్రుఁడగుచుండెను. సైనికోద్యోగులాతని చుట్టును జేరనారంభించిరి. త్వరగా రాజ్యపరివర్తనముచేయు నుద్దేశముతో

నాతఁడు రహస్యముగా నేర్పాటులు చేయు నారంభించెను. పర దేశీయులను దేశమునుండి వెడలఁగొట్టి తద్దేశపరిపాలనము దక్షతతో నడపించుట యాతని ముఖ్యాశయము. టర్కీదేశము టర్కీలదేయని యాతఁడు సింహానాదము గావించుచుండెను. చారులీతని చర్యలను ప్రభుత్వమునకుఁ దెలియఁ జేయగా ప్రభుత్వసంఘసభ్యులీతనిదండింపవలయునని పట్టుపట్టిరి. తదనుసారముగా షెవుకెటుపాషా యాతనిఁ బిలపించి సైనికులుప్రభుత్వముపై దిరుగుబాటు సేయునటులు ప్రేరేపించుచున్నాఁడను నింద నాతనిపై మోపగా నాతఁడు ప్రత్యుత్తరమిచ్చెను. కాని యాయుత్తరములు మంత్రికి సమ్మతికలుగఁజేయలేదు. అయినను ముస్తఫాను చెరసాలలోనుంచుటకుఁ దగిన సాక్ష్యమేమియు లేకపోవుటచే అతనినిసైనికదళపదవినుండిదొలగించి కానిస్టాంటునోపిలులోనున్న యుద్ధకార్యశాఖకు రప్పించెను. కెమెలు భీతియనునది యెరుగఁడు. బిభీషకులను సరకుగొనఁడు. తమ సమక్షములోనున్నచో నాతఁడు జాగరూకతతో సంచరించునను నమ్మకముతో నధికారులాతనిం దమయొద్దనే యుంచుకొనిరి.

కానిస్టాంటునోపిలులోసైతము సంక్షోభమెక్కువగనే యుండెను. రాజనీతినిపుణులు యధికారములకొఱకై తంత్రములఁబన్నుచుండిరి. ప్రతిపక్షముననను మంత్రివర్గములు మారుచునేయుండెను. రాజనీతినిపుణులలో చాతుర్యముతో వ్యవహారములు నడపించుటకు దక్షుఁడైనవాఁ డగపడలేదు. షెవు

కటుపాషామాత్రము సర్వతోముఖ కార్యదక్షుఁడై యుండినను యాతఁడు మంత్రివర్గము గూర్చుకొని పరిపాలనము నడపించుటకు యీయకొనలేదు. జార్మనీయుల ద్వేషించు వారికెట్టి సంబంధమును బరిపాలనములో లేకుండఁజేయు నుద్దేశముతో నొకకక్షయేర్పరచెను. సైనికోపాధ్యాయులుగానున్న జార్మనీయులన్నను, జార్మనీదేశపురాయబారియైన వాన్‌వాంఘెన్‌హీము యన్నను యీపక్షమువారికి కడుపుమఁట. వాన్‌వాంఘెన్‌హీము, మహాకాయుఁడు, క్రూరుఁడు, నక్కజిత్తులమారి, కుశాగ్రబుద్ధియుక్తుఁడు. ఎన్వరునకు మిత్రుఁడు. ఈతఁడు టర్కీ ప్రభుత్వమును జార్మనీదేశ ప్రభుత్వముచేతిలోని కీలుబొమ్మగాఁజేయు సర్వప్రయత్నములు జరుపుచుండెను.

ఈపక్షమువారు స్నేహభావమును గనపరచుచుండుటచే వారాతని స్నేహమునుగోరి తమపక్షములోనికి దీసికొందురను నాశ కొలదికాలమువరకు నాతని బాధించుటచే నాతఁడు సామాన్యరాజకార్య నిపుణుల గృహప్రాంగణముల యందు కాలముగడుపుట కారంభించెను. మాటలాడ నారంభించినచో మితము మేరయులేక యాతఁడు మాటలాడుచుండును: మాటలాడుటమానినచో గంటలకొలదీ మూకీభావ మవలంబించి యూరకొనుచుండును. ఒకప్పుడు అసభ్యునివలె వారలతో సంచరించుచుండెను. కాన్స్టాంటునోపిలులో నాతఁడీకార్యవాదుల కెంతమాత్రమునుపయోగింపకుండెను. తత్కారణమున వారాతనిం

దూరముగానుంచిరి. కాని యుద్ధకుశలుఁడుగూడ నగుటచేఁ గొంచెము కొంచెముగాఁ వారాతనిఁ జేరఁదీయుచుండిరి.

రాజ్యపరిస్థితులిటులుండగ క్రీ.శ. 1911. అక్టోబరులో నెట్టిసూచనయులేకుండగనె యిటలీ ప్రభుత్వమువారుత్తరాఫ్రికా ఖండములోనున్న ట్రిపోలిప్రాంతములకు ప్రాస్తానిక సైన్యము నంపి ట్రిపోలీపట్టణమును పరిసరస్థసాగరప్రాంతమును నాక్రమించుకొనిరి.

కెమలు మహాయోధుడు. యుద్ధముసేయుట నాతనివృత్తి. యుద్ధమన్న నాతనికి పరమప్రీతి. ఇటలీసేనలు ట్రిపోలీని పట్టుకొనగ ముస్తఫా యచటపోయియుద్ధములోపాల్గొనుటకు ప్రయత్నమునలిపెను. ఎన్వరు యప్పటికే యుద్ధభూమికి పోయియుండెను. ఫెరీవేపసునుండి చేపలుపట్టువాని యొక్క చిన్న తెప్పలో నెక్కి సముద్రమునుదాటి ట్యూనిసునగరమునకువచ్చెను. సిరియా ఈజిప్తు దేశముల మూలముగా భూమార్గముల ననుసరించిననేదప్పు వేరొకవిధమున ట్రిపోలీకిసేనలనంపుటకు టర్కీ కవకాశములేదు. ఇటలీదేశస్థులు మధ్యధరాసముద్రములో నుండి టర్కీల యోడలురాకుండఁజేయు నధికారము గలిగియుండిరి. మఱియు, టర్కీప్రభుత్వమునకు రెండే యుద్ధనావలుండెను. ఆనావలలోనుండు యంత్రసామగ్రి తుప్పుపట్టెను. నావికాదళములు మాయమయ్యెను. ఆకారణముచే కెమలిరువురు స్నేహితులతో భూమార్గము ననుసరించి యాల్పాశయ ద్వారముగ సిరియా పేలిస్టీన్ దేశములలోనుండి రైలుమార్గమున్న ప్రదే

శములలో రైలుబండిపైని, లేసిహో గుఱ్ఱములపైని బండ్లపైని ప్రయాణముచేసి యలెగ్జాండ్రియాపట్టణమును చేరెను. అచ్చట నాంగ్లేయులు ప్రవేశించి యీజిప్తుదేశ మేపక్షమునకు జేర లేదనప్రకటించి ప్రాంతములలో యుద్ధము సేయువారికి సాయ మేమియు జరుగకుండజేసిరి. ఈజిప్తుదేశము టర్కీకి జెందిన ప్పటికిని యాంగ్లేయు లిట్లు చేయుచుండుట కెమాలునకు ప్రచండ కోపకారణమయ్యెను. కాని చేయునదేమియులేక నాతడాతని మిత్రులతో నోడ యుపరిమార్గమున వారు యడ్రియాటికి పోవ ప్రయత్నములు సలుపనారంభించెను. ముస్తఫాకెమాలు దేశస్థుని వలె వేషముధరించి ప్రయాణమునకు సిద్ధపడెను. మరియొక మార్గమును సమ్మతించెను. జెనీవా ప్రాంతమువారు సహాయపడిరి. యుద్ధ కారి యాతనిగాంచెను. అయినప్పటికి సహాయ లేని యాంగ్లేయులో నొక్క యాంగ్లేయుడని ముస్తఫా వద్ద నిలుపుడు నాసు నాప్రాంత భూములు దాటకుండజేసి యాంగ్లేయ బలగ యుండ వలయునని యుక్తిగ సంభాషించెను. ఆ ప్రాంతదేశములయందున్న యను కాని యీజిప్తుదేశస్థుడు క్రైస్తవమతావలంబకులందరనేకులందు ముఖ్యముగా నాంగ్లేయులపైని, యిటలీదేశస్థులపైని ప్రబల మయిన విద్వేషమాతని కుండుటచే నరబ్బీ భాషాజ్ఞానము తనకు లేకున్నను కన్నులనుబట్టి కెమాలును సులభముగా తెలిసి కొనెను. అట్లు తెలిసికొనియు నాతనిబంధింపక యాశీర్వదించి సంగ్రామభూమికంపి పిల్లికళ్ళుగల యింకొక ప్రయాణికుని బం ధించి యలెగ్జాండ్రియాకు నంపెను.

ఎయిన్-అల్-మాన్సూరు యనుపట్టణము డెర్నాయను రేవుపట్టణమునుండి పదునేను మయిళ్ల దూరమున నున్నది. అదియే టర్కీ సేనలకు ముఖ్యకార్యస్థానము. ఆపట్టణము చేరగనే తగినంతమంది నాయకులు లేకుండుటచే నచటి వారాతనికి స్వాగత మొసంగిరి. డెర్నా కెదురుగానున్న భాగములోనున్న సేనలపై నధికారిగా నీతఁడు నియమింపబడెను. ఎన్వరునకు యుద్ధము సేయుచున్న యన్నిసేనలపైగూడ నధికారము నొసంగబడెను. ఆయిరువురి నివాసములు యన్. అల్. మాన్సూరిలోనే యుండెను. కెమెలు షేజనుపదవి నలంకరించెను.

నావికాదళముల రక్షణముండుటచే నిటాలియనుల సైన్యములు రేవుపట్టణముల నాక్రమింపగలిగెను: కాని దేశములోనికి ప్రవేశింపలేకపోయెను. వారికడ్డముగ టర్కీ సైన్యములు యుద్ధసన్నద్ధములై నిలిచియుండెను. టర్కులవెనుక నుత్తరాఫ్రికాఖండము నంతటిలోనున్న వివిధజాతులకుఁ జెందిన మహమ్మదీయులందరును పురోహితులచే ప్రేరేపింపబడి జేహాడ్‌ను (మహమ్మదీయ ధర్మసంరక్షణకొఱకగు యుద్ధముఁ ప్రకటించిరి. సహారామరుభూమిలో దక్షిణముననున్న లిబియాదేశము, కుఫ్రాయను శాద్వలస్థలము మున్నగువానినుండిగూడ లెక్కకుమీరినంతమంది వివిధజాతులకుఁ జెందిన మహమ్మదీయులు తమమతమును కాపాడుకొనుటకై తండోపతండములుగ సంగ్రామప్రదేశములనుఁజేరిరి. మతోద్రేకముతో నుజ్వ

లులగుచు నుత్తరాఫ్రికా దేశీయులగుమహమ్మదీయులు కలిఫా ప్రతినిధియగు నెన్వారును దర్శింపవచ్చిరి.

సెనుస్సి జాతివారి షేకు (అధిపతి) తనయోధులనంపెను. తూఆరెగు, హాస్సిని జాతివారి యోధులునచటచేరిరి. ఎన్వారు ఘనమైన యొకదూష్యమును రచియించి యందు షేకులతోను, ప్రచండయోధులతోను, సంభాషించుచు, వారిని ధనవాదముచే సంప్రీతమనస్కులుగఁ జేయుచుండెను. నలువదిమంది యోధుల నొకగణముగా నేర్పరిచి యాగణమును ముగ్గురు టర్కీయుల యధికారమున నుంచెను. యీయోధులకు వంటకములఁ దయారుచేయుట కొక్కయూడుదాని నేర్పరిచెను. ఆయోధులకు పారితోషికములనిచ్చియు యుద్ధములో మడిసిన వారి కుటుంబమునకు పుష్కలముగ ధనమొసంగియు వారికి భోజనసదుపాయముల నెన్నగా నాచరించియు నెన్వరు వారిని సంప్రీతమనస్కులుగాఁజేసి వారిసాయముతో నిటలీ సేనలు ముందంజవేయకుండ నరికట్టియుంచెను.

ముస్తఫా సైన్యాధికారియగుటచే నెన్వారునకు లోబడియుండవలసివచ్చెను. వారిరువురును దృఢమనస్కులుగర్విష్ఠులు ప్రతికూలాన్యాసహిష్ణులు నిర్భయులునైయుండిరి. మహదాశయములచే నుద్దిష్టుడై ఎన్వారు మనసంకల్పులగ్న మనస్కుఁడై సవిస్తరముగ నెట్టివిషయమునైన పరిశీలించుట కోపికలేకయుండెను. అనిశ్చితాశయములన్న ముస్తఫా కనుమానమెక్కువ. శక్తికిమించిన యభీష్టాగముల నాతఁడెన్నఁడును మనసున జొర

చతుర్థ ప్రకరణము

నీకనవిస్తరముగ విషయమునంతటిని పరిశీలించినగాని యాతఁడు దేనిని చేయఁబూనుకొనకయుండెను. తలపెట్టిన యెట్టివిషయములోనైనను దానినిజస్థితి దెలిసికొనకుండ నాచరణయందు బెట్టకుండెను. టర్కులన్న నాతనికి గౌరవము తదితరజాతుల యందరి యందును నాతనికి నిరసనభావమే,

మొదటినుండియు ఎన్వరునుజూచిన కెమెలున కిష్టము లేదు. ఇప్పుడుగూడ నాతనివిషయమున నిరసనభావము గలిగి యున్నిసమయములందు నాభావము ప్రకటముగ గనపరచుచుండెను. ఈవైరిశ్యమునకు దోడెన్వరుపై నసూయయు జనించెను. ఎన్వరుకంటె తానే ప్రజ్ఞగల సేనానియైనప్పటికి నెల్లప్పుడును వానికంటె తక్కువపదవిలోనున్నందుకు కెమెలునకు కడుపు మంటగా నుండెడిది, ఉత్సాహపూరితుఁడు విక్రాంతుఁడు దానశీలుఁడు ఓజశ్శాలియునైయున్న ఎన్వరునకు ధూసర ముఖుఁడు కరాళరూపయుక్తుఁడు నిందాశీలుఁడునగు కెమెలు దర్శనము శుభకార్యము సేయుసమయములో గొల్లవాఁడెదురు పడినట్లయ్యెను. ప్రతియుపాయమును ఖండించుచు సైనికుల నిరుత్సాహులుగ నొనర్చుచుండెను. ఎన్వరుగారి యుత్సాహము నెంతఖండించిన నాతని యధికారమునుమాత్రము ధిక్కరించుటలేదు. తపనునిబాధ విస్తారముగానుండు నాయెడారిలో నొక సంవత్సరముపాటు పెద్దయుద్ధమేమియు చేయక యప్పుడప్పుడు దాడులు సేయుచు రాళ్లగుట్టలచాటునపొంచుండి శత్రువులపై తుపాకులఁ బేల్చి నశించునంత రెండుపక్షములవారికి

నెట్టిలాభమును గలుగకుండెను. ఇంతలో సహజవైరముగల ఎన్వరు కెమలులు కలహించిరి. ముస్తఫా తన చిన్నగుడారమును విడువక సైనికులవలె కష్టజీవనమును గడుపుచు నెన్వరు సుందరహర్మ్యములోనికి వెళ్లుటమానెను. సౌమ్యుడగు ఫెరీ వారిరువురను సౌఖ్యపరుప ప్రయత్నించెను గాని యాతనిప్రయత్నము వ్యర్థమయ్యెను.

ఇదియిట్లుండగ బాల్కను క్రైస్తవరాజ్యము లన్నియు నొకచోజేరి యొక్కమారుగ మాంటినీగ్రోటర్కీపై యుద్ధము ప్రకటింప టర్కీరాజ్యముపై దాడివెడలినవి. టర్కీ మిక్కిలి వేగముగ నిటలీ ప్రభుత్వముతో సంధిగావించుకొని మైగుప్తదేశమునకు టర్కీసేనలనుదీసికొనిపోయి మైగుప్తదేశపు స్వాతంత్ర్యమును ప్రకటించుమనియు టర్కీసాంగ్రామికోద్యోగులను మాతృభూమికిబంపుమనియు ట్రిపోలీలోనున్న సేనాధ్యక్షుని టర్కీప్రభువులు యాజ్ఞాపించిరి. శతృవులువిజృంభించి మర్మస్థానమును బట్టుకొనుటకు సిద్ధముగానుంట టర్కీదేశవినాశము సంభవించినదా యని దేశభక్తులకు విషాదము భీతియు గలుగుచుండెను.

ముస్తఫా తనయధీనములోనున్న సేనలను ప్రభుత్వముచే నియమింపబడిన నాయకున కొప్పజెప్పి ఫరాంను ఆస్ట్రియా రుమేనియాదేశముల మూలముగా బ్రయాణపు టాటంకములను బెక్కింటిని తప్పించుకొని డిసెంబరు మాసములో కాని స్టాంటునోపిలుచేరెను. అన్ని యుద్ధరంగములలోనూ టర్కీవారిసేనలు యపజయముగాంచెను. ఉత్తరము నుండి నిరాటంక

ముగా సెర్వియా దేశపు సేనలు ప్రయాణముసాగించుచుండెను. గ్రీకు దేశపు సేనలు దక్షిణమునుండి దాడి వెడలి సెలోనికా పట్టణమును నిరువదియైదువేల బందీలతోఁ గూడ పట్టుకొనెను. బల్గేరియా దేశపు సేనలు కాన్‌స్టాంటునోపిలు పై దాడి వెడలి యా పట్టణమునకు పదునైదు మైళ్ల దూరములోనున్న చెటల్జా యొక్క దృఢములైన మార్గములను ముట్టడించి యా చటల్జా క్కోటల దాటుటకు సిద్ధముగానుండెను. రాజధాని యున్నను యాస్వల్పప్రదేశము నుండియు బల్గేరియా సైనికులచే ముట్టడింపఁబడిన అడ్రియానోపిలు దుర్గమునుండియు దప్ప యూరోపుఖండములోనుండిన తదితర దేశములలోనుండి టర్కులు తరిమివేయఁబడిరి.

ఇట్టి దురవస్థలోనూ నౌకావిజయము మాత్రము ముత్సాహముఁ గలుగఁజేయుచుండెను. రాఫ్ వి బేదర్ నాయకుఁడు పిన్నవయస్కుఁడయ్యు హామిడైదు అను శిథిలావస్థలోనున్న యుద్ధనావపై డార్డనెల్సు సంధియందున్న యుద్ధమును దాటి యీజియను సముద్రములోఁ శత్రువులనుండి రక్షించుకొనుచు తీరుస్థలములపై శతఘ్ని గోళవర్షములుగురిపించి దగ్ధమొనర్చుచు శత్రుసైన్యము కలవరించుచుండెను. కాని యీతని యద్భుతచర్యలు యుద్ధనిర్వాహణములపై నెట్టిఫలమును కనుపరపలేకపోయినవి.

కాన్‌స్టాంటునోపిలు క్షతగాత్రులతో నిండియుండెను. ఆసుపత్రులేగాక క్రైస్తవ మహమ్మదీయ దేవాలయములు పురజనుల గృహములు క్షతగాత్రులతో నిండియుండెను. ఆ

పట్టణముచుట్టునున్న ప్రదేశమంతయు శరణాలయములతో నిండియుండెను. ఆహారపదార్థములు వచ్చుటకు మార్గము లేకుండెను. అసంఖ్యాకులగు మనుజులు కలరా, టైఫాయిడు మున్నగు దుర్వ్యాధులవలనఁ బీడింపబడుచుండిరి. వేలకొలఁదిజనులు ఆకలిబాధవలనను చలివలనను చచ్చుచుండిరి. రాజకార్యధురంధరులు దొంగవారలతో సహకారమునకు పెనుగులాడుచు దేశమునకు శత్రువులుచేయు నపకారమునకన్న నధికముగా నపకారముఁ జేయుచుండిరి. ఆసుపత్రులలో పరిపాలనా విధానమునుగాని యుద్ధప్రక్రియనుగాని నడిపించు దక్షులెవ్వరును లేరయ్యెను.

ముస్తఫా తన కుటుంబోదంతమునుగూర్చి యాందోళనము పడుచు సెలోనికానుండి తప్పించుకొనివచ్చిన వారి నడుగ వారా పట్టణము శత్రువులకు వశమయ్యెననియు, గ్రీకు సైనికులు తల్లిని వధించిరనియు వారింటిచుట్టునుండు ప్రదేశముల కగ్నిముట్టించిరనియు చెప్పిరి. అదివిని ముస్తఫా శరణాలయములందు తల్లి మున్నగువారికొఱకు వెదకి వెదకి తుదకు వారిని స్కూటరిలోని యొక శరణాలయమునఁ జూచెను. జుబీదా వయసునకు మించి ముసలిదాయెను. దేహము బలిసి బరువెక్కెను. నేత్రవ్యాధియుగూడ గలిగెను. మక్బూలాయు, జుబీదాయు రక్షణముగోరి కాన్‌స్టాంటినోపిలునకు బ్రయాణము చేయుటలో బహుకష్టములకు లోనయిరి. ఆహారము దొరకకుండుటచేతను చలియధికముగ నుండుటచేతను వారి బాధ లత్యధికములయ్యెను. ముస్తఫా వారిని కాన్‌స్టాంటినోపిలులో

నౌకాదళములో సహితమార్చెను. పుత్రసందర్శనముచే నామకు సమిత మగునానందము గలిగెను. సెల్లోని శాత్రవులయధీనమయ్యెను. బంధువులు వారిచే వధింపబడిరి. ఆమె గృహమును వారు స్వాధీనము గావించుకొనిరి. ఈరీతిగా నా సర్వస్వము కోలుపోయెను. అల్లానామసంకీర్తనము చేయుచు నేను కేమి చెప్పిన నూరకుండిల్లక కష్టభారముచే నతి క్లేశపరంపరలలో నై జరాధార పీడితయైయుండెను. జననిమోక్-యునీసదిమోక్-యుపంపడు ణముననే కేర్పాట్లు గావించి కెమలు భసరాజును సమధికారుల కెరింగించెను. గాల్లిపోలీ ద్వీపకల్పము కిరామమునైనాన్న బులేరు నెదుట క్రిమయను యుద్ధములో నాంగ్లేయులచే నప్పటికే బడి హెంప్లైకింపట కట్టబడిన కోటయమున్నగు కట్టడములు సందేశ మున కేర్పడిన సైనికాధికారిప్రాద పనిచేయు సర్కారువ్గ ములో ముఖ్యుడుగా నియమింపబడిన కెమలు చేసిపేడు సరికి సావాసేహావ్ అను బల్గేరియను సేనానాయకుడు ... యుద్ధచర్య నతి తీవ్రముగా నడిపింప ... అ... యే సంగ్రామ ప్రదేశములో ముఖ్యస్థానము ... లలోబడిన డాన్ డినల్సు వారియధీనమగుచునా ... ఖండములో నున్న టర్కీ రాజ్యమునకు దారిచ్చెను. ... తదితర టర్కీ దేశభాగములనుండి వేరుపరుపబడెను. ... యను లనేకసారులాస్థానములను జయింప బ్రయత్నించెగాని టర్కీ సేనలు మాత్రము వానిని విడువకుండెను. అతి ఘోర మగు యుద్ధమచ్చట జరిగెను. తుదకు సంధిజరిగి యుద్ధము

పరిసమాప్తి జెందెను. ఇంతలో ఘనప్రభుత్వములు సంధిసేయుటకై యుద్ధము సాగించుచున్న వారినందరిను సమావేశపఱుప నారంభించెను. బాల్కను రాజ్యములన్నియు కొనస్టాంటునోపిలు తప్ప యూరోపుఖండములోనున్న టర్కీదేశభాగములు నిచ్చివేయుమని కోరెను. బల్గేరియనులు అడ్రియానోపిలు నిచ్చివేయుమని కోరిరి. టర్కీలోను నిష్పక్షము లేర్పడెను.

జరాపీడితులయిన వజీరులలో ముఖ్యుడైన కెమిలు పాషాయును అతనిపక్షము వారునుగూడ దేశమునకెంతదైన్యము సంభవించినను సంధిచేసికొనతప్పదని పట్టుబట్టుకొని యుండిరి. అల్పసైనికోద్యోగులందఱును వినాశము సంభవించినను శత్రువులను శరణువేడకూడదను దృఢసంకల్పముతో నుండిరి. ఇట్టి పరిస్థితులలో సైనికదళము అధికారుల ధిక్కరించుటయు రాచకార్యములజక్కబెట్టువారు కపటకుతంత్రములం బన్నుటయు, దేశములో తీవ్రమగు సంక్షోభము సంభవించుటకు కారణమయ్యెను. ఇట్టిసమయములో ఎన్వరు ట్రిపోలినుండి తిరిగివచ్చి ఐక్యమత్య సంవర్ధక సంఘమునొక్క కార్యనిర్వాహకవర్గ సమావేశము గావించి యల్పసైనికోద్యోగులవెంట దీసికొని సబ్లిముపోర్టునకుబోయి యచట సమాత్యుల మంత్రిసభ జరుగుచుండగా నందులోం బ్రవేశించి సభను జేరిన ముఖ్యుడైయున్న సాంగ్రామిక శాఖాధికారిని కాల్చి వధించి పిస్తోలుపట్టుకొని ముఖ్యవజీరును తదితర

మంత్రిగను బాదరోలి మహమ్మదు షెవ్కెటును ముఖ్యవజీరుగా నియమించి, తాలటు, జెమలు, మున్నగువారి సాయముతో రాజ్యకార్యములం జేయ నారంభించెను. కడుసమర్థుడై యుక్తిదాక్షిణ్యములు గలుగటచే పరిపాలనమును సాగించుచుండెను. రాజ్యకార్యనిర్వహణమునకు దానిని ప్రతిఘటించిన వారినెల్ల నణిచివేసెను. అధికారమును ధిక్కరించినవారిని దయావిరహితుండై కఠినముగా దండించి యధికార ధిక్కారములే కుండం జేసెను. బాల్కను రాజ్యములు సంధినిమిత్తముం జేయు నుపన్యాసములు నిరాకరించెను.

సంధిని నిరాకరించినను నాడ్రియనోపిలును బల్గేరియను చేతులలోబడకుండం గాపాడుట ముఖ్యకర్తవ్యముగా నెన్వరు భావించెను. ఆండ్రియనోపిలును సంరక్షించుటకై తాను బ్రయోగింప నిశ్చయించిన తంత్రములు యుద్ధయోగా నుపయోగములను జర్చించుటకై యెన్వరు సైనికోద్యోగుల సమావేశము నాయుద్ధనావపై గావించెను. నావికాదళమును గోల్డెను హారను లోనుండి పంపించి యూనావలు రక్షణము గావించుచుండ పదివేల సైనికదళము బులైరున కుత్తరమున నున్న షార్కై యుద్ధభూమిం జేరవలయుననియు, బులైరులో నున్న సేనలు బల్గేరియాను సేనల నెదుర్కొనవలయుననియు, నపుడు షార్కైలో నున్న సేనలు బల్గేరియనులను పార్శ్వభాగము నుండి యెదుర్కొనుననియు, నప్పుడీ రెండు సేనలు గలిసి యుత్తరమున నున్న యాడ్రియనోపిలు సంరక్షణముకై తిన్నగా పోవలయుననియు,

నా సమావేశమున నిశ్చయింపఁబడెను. ఇదిశత్రుప్రత్యావర్తనము గావించుటచే ఖర్జాను వదలి యాడ్రియనోపిలు సంరక్షణకై శత్రుసైన్యములు పోవుటలు చేయును. అదివిని కెమాలీతంత్రము ప్రయోగముల కవకాశము కానివని నొక్కిచెప్పెను. ఇట్లు తాసీఖండనము గావించుటకు కారణముల నీక్రింది విధముగా నుడివెను.

1. షాక్టై దగ్గరనున్న కొండలు బల్గేరియను సైనికుల యధీనములోనుండుటచే నచట టర్కీలు పోతావరోహణము గావించుటకు వీలులేదు.

2 జునైనులో నున్న టర్కీసైన్యములు బల్గేరియను సేనలను వెనుకకుదరుమ లేవు. ఒకవ్వఁడు వారు బల్గేరియనులనుతఱు ముగలిగినను సంశగ్రేశము వారి స్వాధీనములో నుండియుండుటచే శత్రువులు తమకంటె తక్కువకాని సంఖ్యగల సేనలనచటకు పంపఁగలరు. ఎన్వరుతంత్రము పైకి సమముగా నగపడినను వాస్తవముగాఁ బరిశీలించినప్పుడది ప్రయోగార్హము కాదని కెమాలు దృఢముగా నిశ్చయించి చెప్పుటచే నెన్వరు కోపావేశపరవశుఁడై తనయాజ్ఞలను నెఱవేర్చుటయే కెమాలు నొక్కపని యని నిష్ఠురముగాఁబలికెను. ఎన్వరు తంత్రము చొప్పున నేర్పాటులుగావించిరి. ఫిబ్రవరు 8వ తేదీ యుదయమున జులేరు సేనలలో రెండువంతులు బల్గేరియనుల నెదుర్కొనుటకు బయలువెడలెను. కొన్నిమైళ్ళువెళ్లిన తరువాత వారికి మార్గావరోధము కలిగెను. బల్గేరియను సేనలెడమవైపు నుండి

మెల్లగా జేరి వారిపై శతఘ్నివర్షము గురిపించ నారెండుదళము లలో నొకటి చెల్లాచెదరాయెను. రెండవదళములోని ముఖ్యాధికారి కెమెలు ఆ దళములోనే బదుగురు సైనికులు ప్రాణముల గోల్పోవ మిగిలినవారు వారిస్థానములనుఁజేరిరి. పాంసైగెలోఁ బడవనెక్క యత్నించుచు పదియవ సైనికదళములో నారువేల సైనికులను నష్టపోయి మిగిలినవారు పోతావరోహణము చేసి తప్పించుకొని పారిపోయిరి. ఈయుద్ధతంత్రి మిట్లు టర్కులకు హానికరమయ్యెను. ఇది జరిగిన మాసములోపల నాడ్రియనోపిలు శత్రువుల కధీనమయ్యెను. ఎన్వరు నడిపించుచున్న ప్రభుత్వము కెమలుపాషాచే నంగీకరింపబడిన సంధి నేయంగీకరించి సంధిపత్రములో సంతకము చేసెను.

ఈయుద్ధానంతరమున కెమలు కాన్స్టాంటునోపిలును చేరెను. ఇంతలో నీయుద్ధమును గావించుచున్న టర్కీవారిలో నంతఃకలహము ఉద్భవిల్లెను. టర్కీ దేశములో జయింపఁబడిన దేశభాగమును పంచుకొనుటలో వారిలోవారు కొట్లాటలను ప్రారంభించిరి. బల్గేరియనులు సూచన లేకుండగనే సెర్వియా గ్రీసు దేశము నెదుర్కొనెను. ఆ రెండు దేశముల సైన్యములు గలిసి బల్గేరియను సేనలనోడించి తటిమి వేసినవి. ఇదియే మంచి సమయమనుకొని ఎన్వరు వీలయినంతమంది సైనికులఁ బోగు చేసుకొని మిగిలియున్న బల్గేరియను సైనికుల దోలివుచ్చి యాడ్రియనోపిలుపై దాడివెడలెను. పేరు ప్రఖ్యాతి లేని కెమెలు మహావిజేతవలెను నాల్వకదళము తనవెంట నంటి

వచ్చుచుండ సెన్వరాష్ట్రము ప్రవేశించెను. జను లద్దానిని నభినందించుచు జయఘోషములు గావించుచుండిరి.

ఈవృత్తాంతము పరిసమాప్తిజెందిన తరువాత కెమాలు కానిస్టాంటు నోపులుచేరి యుద్యోగమేమియు లేకుండగనే జననీ భగినులతో జీవించుచుండెను. పని లేకుండుటచే కెమాలు నిరాశాపీడితుండై యసంతుష్టాంతరంగుండై చికాకుపడుచుండెను. తాను నిరసించుచున్న సుల్తానులలో ముఖ్యులుగాని రెండవ తరగతి వారితో బరిచయము గలుగ జేసికొనుచు, వారి నాశ్రయించుచుండెను. మహమ్మదు షెల్కెటు ఖూని చేయబడెను. ఎన్వరు తాలతు జెమాలునను త్రిమూర్తులనుగలసి ప్రభుత్వమును వైదగ్ధ్యముతో నడపించుచుండిరి. తొల్లిటి రహస్యసంఘములు తుదముట్టినవి. తాలతు, జెమాలులు మంత్రులైరి. ఎన్వరు కీర్తి, దేశాంతరములకును బ్రాకెను. అతడు సాంగ్రామిక శాఖా మంత్రియై రాజవంశపు కన్యను పెండ్లాడి బోస్వరసులో నున్నదొక మహాప్రాసాదములో సర్వసౌఖ్యములు ననుభవించుచు జీవించుచుండెను. మహమ్మదీయులనందఱను నొక్కనుగ తాను కలీఫా యాధిపత్యముక్రింద నుంచుట యైకమత్యము కలుగజేసి జీర్ణించిన ఆట్టోమను సామ్రాజ్యవైభవమును తిరిగి సమకూర్చుట కుత్సహించెను. జర్మని దేశపు ప్రభుత్వము, వానిని మిత్రునిగా భావించి గౌరవించుచుండెను.

ముస్తఫామాత్రము మునుపటివలె నల్పసైనికోద్యోగియయ్యె. ఎన్వరుతో నితడు కలహించుటచే నాతడితని

శత్రువుగా బరిగణించుచుండెను. ఐకమత్య సంవర్ధక సంఘము యొక్క కార్యనిర్వాహక సంఘసభ్యులతనిని ననహ్యించుకొనుచుండిరి. జర్మనీదేశస్థుల విద్వేషించుటలో మాత్రమితనికిని జెమలునకును నైకమత్యము గలిగెను.

ఎన్వరు తనమనోరథమును సఫలము గావించుకొనుటకు సేనాపునర్నిర్మాణ మావశ్యకమయ్యెను. ఇందుల కాతఁడు లిమనువాన్ సాండర్సు అను రష్యాదేశపు సేనానిరావించి సేనాపునర్నిర్మాణమునకాతని నియోగించెను. ఇట్లుచేయుట యసందర్భమని జెమెలు రాజకార్యనిపుణులతోను సైనికోద్యోగులతోను విరామము లేకఁజెప్పుచు నిట్టిహానికరమగు కార్యము ఖండింపుఁడని వారల నెడతెఱపి లేకుండఁ బీడించుచుండెను.

"మన జీవనాధారమయిన సేనల జర్మనీ దేశీయుల యధీనములోనుంచుట వెఱ్ఱితనము. టర్కులము మనము. మనము మనకార్యములను జక్కపెట్టుకొనవలయును. ఈ జర్మను దేశీయుని యాహ్వానించుట స్వజాతీయుల నవమానపఱచుటయే యగును" అని జెమలు అన్నిచోట్లను జాటుచుండెను. జెమలునుసందర్శించి వానితో వాగ్వాదముగావించెను. జెమలు కోరినను నెన్వరాతనికి దర్శనమీయకపోవుటచే నొక నిష్ఠురమయిన లేఖ నతనికంపెను. త్రిమూర్తులలో నితఁడు మిక్కిలి కష్టకారిగఁ గనబడుచుండెను. తమకు హానిచేయుట కాతనికి శక్తిలేకపోయినను క్లేశముమాత్రము గలిగించుచుండెను. ఇంతలో ఫెరీ టర్కుప్రభుత్వపు రాయబారిగ సోఫియాపట్టణము

సహాయపడెను. ఫెరీదును, కెమాలును స్నేహితులు, కెమాలును వదలఁగొట్టుకొనుట కదియే మంచిసమయమని యోచించి ఫెరీకి సాయముగా నాతనిం బంపెను.

సోఫియా కేయుద్దేశముతో నెవ్వరు తన్నంపెనో తనకుఁ దెలియును. అతనికీ యుద్యోగమునిచ్చి సోఫియాకుఁ బంపుట దేశబహిష్కారము గావించుట వంటిదని యాతఁడు గ్రహించెను. యుద్ధవృత్తి నవలంబించినవానికి నట్టియుద్యోగములో నెట్టి పనియునుండదు. తనవిధులను మాత్రమాతఁడు లెస్సగా నెరవేర్చుకొనుచు బల్గేరియను సేనానాయకుఁడైన కిడ్ఫ్రెఫ్‌తోను నాతని యుద్యోగులతోను స్నేహముగావించి వారి యుత్సవములలో నాట్యములలోను బాల్గొనుచు వారిసేనల యుద్ధానుభవమునకై గావించు కృత్రిమయుద్ధములం జూచుచుఁ దానచట గాంచిన విశేషవిషయములను ఫెరీకి నివేదించుచుండెను.

జుక్కీసులో తన్నోడించిన సవసావాఫ్రులతో స్నేహము గావించుచుండెను. తనతోఁ బోటీచేయుచున్న తోడియుద్యోగులను రాజతంత్రజ్ఞులను విద్వేషించుచు ధైర్యస్థైర్యములు గల శత్రువులతో స్నేహము నెరపుట కెమాలునకు స్వభావము. సాహసధైర్యశాలియైన శత్రువయినను నాతనినసకియు తనస్నేహము గావించెను.

కెమాలు చేయవలసినపని యతిస్వల్పము. నిరాడంబరముగ నొకచోఁ గూర్చుండుట యాతనిస్వభావముగాదు. పనిచేసినను కేళీవిహారము సల్పినను తదేకదీక్షతోఁ జేయవలసినదే

కాని రోషనోవిధముగా చేయుటలవాటాతనికి లేదు. చేయుటకు బలి యేమియు లేకపోయినచో కేళీవిహారలోలుడగును. సాం గ్రామిక కోద్యోగస్థ సమాతనికి రాత్యకర్మ నిపుణులకుండు నధి కారములను నిర్భయత్వమును గలిగించుటయేగాక సైనికున కుండు శృంగారవిలసనంబులకు నవకాశమొదవించుచుండెను.

నర్తనాగారములందు శిక్షకుని యొద్ద నాతఁడు నృత్యము నేర్చుకొని యవకాశము గలుగునప్పుడెల్ల నృత్యము చేయుచుం డెను. దర్శనగోష్ఠములకు తరచుపోవుచు సోఫియా స్త్రీలకు శృంగారభావములఁ గనబఱుచు వెలుదవుటకు బ్రయత్నించు చుండెను. కాని వారికాతని చేష్టలు వికృతముగా గన్పడుచుం డెను. టర్కులన్న వారికెప్పుడును నిష్టము లేదు.

ముస్తఫా రూపవంతుడుగాఁడు వాని చేష్టలితరుల కను రంజకములయినవి కావు. ముఖము ముడుచుకొని తిరుగుచుం డుటయో హఠాత్తుగా సంభాషించుటయో యాతనికలవాటు పలుపురతో సంభాషించుట గాని కామినులతో సరససల్లాప ములగావించుట గాని యాతనికి దెలియదు. యువకులతో ప్రే మవిలాసముల గావించుట యాతనికలవాటు లేదు. కామినులను సంభోగమునకు నాతఁడుపిలిచినపుడామె యాతనికంగీకరింపక పోయిన నామెనువదలి యింకొకవనితనుగోరుట యాతని కాచా రము. కొంతకాలము కోవడ్బేల్ సేనానియొక్క రూపవతు లగు కొమారితలను మోహించెను. కాని వారాతనిని నిరాక రించిరి. కొలదికాలములోనే యువకులాతని ఛాందసునిగను

వికృతచేష్టలుగలవానిగను, పరిగణించి వానిజోలిపెట్టకయుండెను. శీఘ్రకోపి యగు కెమెలు మృదుకీతులనాచరించుచు విప్రలాపములు పల్కుచుండు సంఘయువతుల నిరసించుచుండెను. వారితనిమహాశూరునిగ బరిగణింపకుండుట యాతనికి గష్టముగానుండెను. తన్నతి గౌరవముతో జూచెడి పురుషులతోను సోఫియాలోనుండు పణ్యస్త్రీలతోను మిక్కిలిసుఖకరముగ సంచరించుచుండెను. వేశ్యాగృహములలోను కేఫులలోనుసూర్యోదయమువఱకును సురాపానముసేయుచు రాసక్రీడలచే రాత్రులువెళ్లబుచ్చుచుండెను. ఘంటలకొలది ద్యూతక్రీడయొనర్చుచుండెను. ద్యూతమాడుటకెవ్వడు దొరికిన నాతనితోనాడితీరును. ఈరీతిగ వ్యసనభూయిష్ఠుడై యింద్రియసుఖనిమగ్నుడునయ్యెను. ఈకారణముచేనాతడు సుఖవ్యాధులకు లోనై యారోగ్యమును గోలుపోయెను. ఇట్టి జీవనవిధానముననుసరించుటచే స్త్రీ లోకమున కాతనియెడనమ్మకముపోయెను. పురుషులలోనే బద్ధభావుడయ్యెను.

ఇట్లు కొంతకాలముజరుగగ 1914వ సం॥రమున సర్వియా దేశములలో ఆర్చిడ్యూకు ఖూనీచేయబడెను. అదినిమిత్తముగా జేసుకొని యాంగ్లేయపరాసు జర్మనీ రష్యా యాస్ట్రియా హంగరీదేశములు యుద్ధరంగమునబ్రవేశించెను. టర్కీదేశము జర్మనీదేశము యుద్ధరంగమున బ్రవేశించెను. టర్కీదేశము జర్మనీదేశ పక్షమవలంబించెను బల్గేరియాదేశ మేపక్షమునకుజేరక తటస్థముగానుండెను. టర్కీగూడ నిట్లే తటస్థముగా

నుండి యసూచన లగపడినపక్షము లవలంబించుటయుక్తమయిన పనియై నప్పటికిఁ కెమాలు యోధుఁడగుటచే యుద్ధరంగమునకుఁ బోవుట కుత్సహించుచు, నాయుద్ధము కొలఁదివారములలో ముగియునని నమ్మినవాఁడగుటచే సోఫియాలో చేయుటకే పనియు లేనుండుట యాతనికి కష్టకారణమయ్యెను. యుద్ధరంగమునకు పిలిపింపుఁడని యెన్వరున కాతఁడు జవాబునిచ్చెను. తిరిగి తంతినంప నద్దానికిజవాబైన నీయలేదు. ఇది సహింపజాలక సాధారణసైనికుఁడుగ యుద్ధరంగము బ్రవేశింప నుద్యుక్తుఁడైయున్న కెమాలును కానిస్టాంటునోపిలునకుఁ దిరుగరమ్మని యెన్వరాజ్ఞాపించెను.

౫

అది 1915 సం॥ ఫిబ్రవరి మాసము. ఎన్వరు రష్యను లతో బోరాడుటకై కాకసు ప్రాంతములకొక సేనను దీసుకొనిపోయెను. ఇంటివాడైన హాకీపాషా క్వార్టరు మాష్టరు జనరలు అధికారస్థానములోనుండెను. ఎన్వరుయొక్క యిష్టానిష్టముల సరకుగొనక సైనికోద్యోగుల యావసరములనపాటించు చుండుటచే కెమలువంటి యుద్ధనిపుణుని విడచిపుచ్చలేకపోయెను. ఆంగ్లేయులు రెండుపర్యాయములు దమ యుద్ధనావలతో డార్డినెల్సు మూలముగా త్రోసికొనివచ్చుటకుఁ బ్రయత్నించిరి. ఆంగ్లేయులు గాల్లిపోలిని జయించుటకు నైగుప్తుదేశముతో ఘనమైనసేనను గూర్చుచుండిరి. లిమనువాన్ శాండర్సు వారినడ్డుటకై యెడతెగని ప్రయత్నము సల్పుచుండెను. కెమలుని యుద్ధకుశలతను గుర్తెరింగినవాఁడగుటచే హాకీపాషా యాతని రాపించి సాండర్సున కాతనిఁ బ్రకంపించెను. గాల్లిపోలి దక్షిణ భాగములోనున్న సేనలపై లిమను కెమలును సహకారిగాఁ జేసెను.

సాధారణ టర్కి సైనికోద్యోగియన్న లిమనునకు నిరసనభావమే గాని యచిరకాలములోనే యాతఁడు కెమలుని యుద్ధకౌశలము దెలిసికొనెను. ఆతఁడు తన యుద్దేశములను నిష్ఠురముగాఁ జెప్పు స్వభావముకలవాఁడు. అది పలుకష్టము లకుఁ గారణమయినను, సాంగ్రామికోద్యోగిగ నాతఁడసాధారణ ప్రజ్ఞను చూపఁగలఁడని లిమనునకు నమ్మకము గలిగెను. ఏవిష యమును సవిస్తరముగ బరిశీలించిగాని యాతఁడు దనయుద్దే

శముల నెలుపఁడు. దయయన్న నిసుమంతయు లేని పరమ కఠినుఁడు పరులననోర్వఁజాలని స్వభావము గలవాఁడు. అతనికి గర్వము మెండు. వీనికిఁదోడు కెమలున కహంకారము హెచ్చు. “అతికౌశలముగల సాంగ్రామికోద్యోగి, నాయకుఁడు” అని వాన్ సాండర్సు కెమలుంగూర్చి చెప్పుచు నాతనిఁ బూర్ణముగా విశ్వసించుచుండును.

సామాన్యముగా బరదేశీయులను వారు ముఖ్యముగా నెవ్వరు దెచ్చిన జార్మనీయులను కెమలు ద్వేషించుచున్నను వాన్ సాండర్సు మాత్రము గౌరవించుచుండెను. ఎంతవారి నయినను బ్రశంసించు స్వభావము కెమెలునకుఁ లేదు. ‘అమను వాన్ సాండర్సునకు నున్నతాధికారికి నుండవలసిన గుణము లన్నియు నున్నవి. మేము తరుచుగా భిన్నాభిప్రాయుల మగుచున్నను నా యిచ్ఛవచ్చినట్లు వారి యాజ్ఞల నిర్వహించుటకు దగు సామర్థ్యము నాకిచ్చుచున్నాఁడు” అని యాసేనానిగూర్చి కెమెలు చెప్పెను.

ఎనుబదివేల సైనికుల నైగుప్టు ప్రదేశమున నాంగ్లేయులు సిద్ధపరచియుండిరి. ఘనమగు యుద్ధనావికాదళము సిద్ధముగ నుండెను. జ కైరోయా ధన్య పట్టణములను డీ యాంగ్లేయులు బాడి వెడల సంసిద్ధులగుచున్నారని చారులు చాటుచుండిరి. గాల్లిపోలీ ద్వీపకల్పము యొక్క సముద్రతీరము నేఁబదిరెండు మైళ్ల పొడవుగలది. దేశమువో పర్వతమయము. నానిలో నెక్కడెనకొండను దేనినైన స్వాధీనముచేసుకొన్న సాండర్సు

సైన్యములను దేశమునుండి తఱిమివేయుశక్తి యాంగ్లేయులకుఁ గలుగు. ఈయేఁబదిరెండు మైళ్ళపొడవయిన సముద్రతీరములో నెచ్చటనోయొకచోట నాంగ్లేయులు దమయుద్ధనావికాదళసాహాయ్యముతో నీయేఁబదివేల సైన్యముదించి యేదియో యొక యున్నత పర్వముసాధించి టర్కీసేనలు రూపుమాపి కానిస్టాంటునోపిలు మార్గమును నిరాటంకముగా గావించుకొందురని యాతనిభయము. సాండర్సునొద్ద నరువదివేల సైనికులుండిరి. ఆ సేనను మూఁడుభాగములుగా విభజించి యాభాగములను మూఁడుస్థలములలోనుంచెను. ఆంగ్లేయసైన్యములవతరించినచోటనున్న టర్కీసైన్యములు శత్రువులకన్న నల్పసంఖ్యాకములు. వారినెదుర్కొని సాహాయ్యము వచ్చువఱకు నిరోధించవలయునని యాతనియాజ్ఞ. ఇంతలో నెవ్వరు రష్యానుండి దిరిగివచ్చి కెమెలు నధికారస్థానమునుండి తప్పింపవలయునని సాండర్సు నాజ్ఞాపించెను. సాండర్సు తదాజ్ఞను విచారించి నను చేయునదేమియులేకను కెమెలును సేనలో 19వ భాగమున కధికారిగ నియమించి మైదానులో పాస్టిరక్షక సైన్యముగా దానిని నియమించెను. ఆంగ్లేయులెదుర్కొను ముఖ్యస్థానము తెలియునంతవఱకు నతి జాగరూకతతో సంచరింపవలయునని యాతని నాజ్ఞాపించెను. ఎవ్వరియొక్క చేయుడమువలన కోపావిష్టుఁడయ్యు కెమెలు వాన్‌సాండర్సునందు గౌరవము కలవాఁడయి యుండుటచేతను తనయధీనములోనున్న బలమును ఒక టర్కీదళమును దుర్బలములయిన కొండరబ్బీదళములును నచిరకాలములో తెస్సగా జయింపగల దిట్టముగ మార్చి చుట్టు

నన్న దేశమును బాగుగాఁ బరీక్షించి శత్రువులరాకకై వేచి యుండెను. ఫ్రెంచి యుద్ధవిద్యా సైనికశక్తి నాంగ్లేయసేనలు యుద్ధము నకు ప్రేరేపించినది. అకస్మాత్తుగా ఈ హాలిఫాక్సులోనుండి యాంగ్లేయయుద్ధనౌకాసమూహములో నొక భాగము ద్వీపకల్పపు టుత్తరభాగమునకున్న నుదీరముఁ జేరెను. ఆంగ్లేయులు టగుఁగుల ముఖ్యస్థానచుటకే తీరునొద్ద కొందళము సంపిరి. మిగిలిన నావికాదళము దక్షిణమునకుఁ బోయెను. యాంగ్లేయులచర్యలఁ బాసీ పొందరును మొనగించెను. ఆంగ్లేయులుత్తర దక్షిణభాగములుండేగాక మధ్యభాగమున భూమిపైదిగుట కారంభించిరి. ఆంగ్లేయసేనాని తెలిపియుప నిమ్నప్రదేశములో నొకలనుండి తన సైన్యములనంపి మైదానమునకు దిన్నగా వానింపనుకొనిపోయి యుద్ధప్రదర్శనము చేసి ద్రోసకు చేరనున్న పర్వతశ్రేణి నాక్రమించుటకు నిశ్చయించెనని కెమిలు యూహించెను. అచట నలవరస్తరమైన సముద్రప్రవాహముండుటచే నావలు దిగవలసినచోటున కుత్తరముగాఁ గొట్టుకొనిపోయెను. సైనికులాశ్చర్యకరముగా అజ్ఞానముతో సంబున్న రేవులో దిగి యచటనుండు గుట్టలలోనుండి చౌనకు జేరుపర్వతమునెక్క బ్రారంభించిరి. ముస్తాకేదయమయ్యెఁ జెలియదు. నాటియుదయమైదుగంటలముత్పడమిషముకు సైనికదళములన్నిటిలో శ్రేష్ఠమగు నేంబదియేడవదళము యులవాటునకై సాధారణకృత్రిమ యుద్ధసంరంభము సేయుటకొఱకు యుద్ధాభ్యాసము చేయుడని యాజ్ఞాపించెను. అతఁడు కొండనెక్కు

చుండ డంబ యుద్ధకారులు చొనకుబేరు యొక్క యొకప్రక్క-నుండి వచ్చుటచూచి మీరేమి చేయుచున్నారని యడిగెను.

"ఆంగ్లేయ యోడలుదిగి భూమిని జేరినారు. సముద్రప్రాంతముననున్న సేనారక్షకదళములోనివారమగు మమ్ము వెనుకకు దఱిమినారు."

"వారెక్కడ యోడనుండిదిగినారు"

"అరిబుర్నులో"

"నిస్త్రాంశములనమర్చి వెనుకకు దుముకుడు" అని కెమెలు వారిని యాజ్ఞాపించెను.

ఇదియైన కొన్ని నిముషములలోనే కుడిచెప్పుననున్న తొమ్మిదవఖండమునుండి యాంగ్లేయసైనికులాప్రదేశమును జేరినట్లును తనపార్శ్వము రక్షించుట కొకదళము కావలసియున్నట్లును తొమ్మిదవఖండ సైన్యాధికారి ఖబురంపెను. ముస్తఫా తత్క్షణమే యోచించి బులేరునొద్దనే యాంగ్లేయసైన్యములు యుద్ధమారంభించునని వాన్సాండర్సు నమ్మియుండెను, చొనకుబేరు మాత్రమే యుద్ధరంగమునకు ముఖ్యస్థానమని నిశ్చయించెను. ఇంతలో గొప్పసైన్యము పోతములనుండి దిగుచున్నదనియు, నాంగ్లేయులు చొనకుబేరును స్వాధీనపఱచుకొనుటకే ప్రయత్నించుచున్నారనియు నిశ్చయమయ్యెను. ఏమైననుసరియే చొనకుబెరును సంరక్షించుటయే ముఖ్యకర్తవ్యమనియు, వెంటనే ప్రతిక్రియ నారంభించినగాని లాభముండదనియు నిశ్చయించుకొని "మనయొద్ద గుండుతోటి తూటాలా, గుండులేని

కూటలో యున్నవని" ప్రక్కనున్న యుద్యోగినడిగెను. అధికారి వస్త్రములోనున్న మేజరు "గుండ్లు" అని ప్రత్యుత్తరమిచ్చెను. "అటులయిన చోనకు బేరున శత్రుస్వారితనముగా సైన్యములో" బోవలెనని యాజ్ఞనొసంగెను. ఆతనిచేతిలో నొక యుల్పపరి బుశప్రదేశమును తెలియజేయుటకై వ్రాయబడిన దేశపటముండెను. చూరకంటిరాయినాయకునితో నొక సైనికుడు దారి చూపు రెండువందలమంది సైనికులతో నాతడు ముందుకు బోవుచుండెను. ఆప్రదేశము మిక్కిలి యెక్కుడుగలదియై రాళ్ళతో నిండియుండుటయేగాక పెద్దకందరములచే ఘాటితమైనట్లుండెను. ఆతడు కొండశిఖర మెక్కునప్పటికి కొలదిమంది సైనికులే యాతనితోనుండిరి. తనకు క్రిందుగనే గిరినితంబమధ్యభాగమున నాల్గువందలగజములదూరమున నాస్ట్రియా సైనికదళము కొండనెక్కుచుం గాన్పించెను. ఆదళనాయకుడు సైనికుల ప్రోత్సహించుచుం గొంతదూరములోనుండెను. ఆతడు దనయొద్దనున్న యధికారులందఱిలోం బెద్దయగు వానింబిల్చి తగినంతమంది సైనికులను సమకూర్చి యాశత్రుదళము నెదుర్కొనుమని యాజ్ఞాపించెను. ఏఁబదియేడవదళములోనివారందఱు నలసి యాపిరిరాక కొండ చివరభాగమునుం జేరగనే వారిని తానే వ్యూహముగా నేర్పఱచి ముందునకు నంపెను ఇంతలో శతఘ్నికామాన శ్రేణి యాశిఖరమును జేరెను. అందులో మొట్టమొదట శతఘ్నికను తగిన స్థానములోనికి దానే త్రోసెను. శత్రువిముక్త శతఘ్నిగోళికావర్షమతని చుట్టును బడుచుండెను. ఉన్మత్తునివలె నమా

నుపసత్త్వముతో నాతఁడు పాటుపడుచుండెను. సేనాని యాజ్ఞ లేకుండ దనస్వాధీనమయినే రెండవ సేనాఖండమును యుద్ధరంగములోనికి దింపెను. ఇందువలన ప్రయోజనము లేకుండుటచే గానలయుఁ మూడవ సేనాఖండమునుగూడ యుద్ధములోనికి దింపెను, జాగరూకతగలిగి సంచరింపుమని చెప్పిన సేనాని యాజ్ఞను నిరాకరించి హార్దిక సైన్యము లేకుండ జేసికొనియెను. అవసరముగలిగినచో యుద్ధము చేయుచున్న వారలకు సాయము చేయుటకొరకు సైనికుఁడైనను లేకుండెను. తానున్న చోటననే యాంగ్లేయుల ముఖ్యాఘాతము జరుగక ఇంకొక చోటయయినయెడల తనచర్యవలన మహాదుపద్రవము టర్కులకు జరుగుట నిశ్చయము. అటుగాక యుండిన దాను జేసిన యూహాయుక్తమేయగును. ఈతని కాత్మవిశ్వాసము మెండుగా నుండుటచే తానూహించి యీపన్నాగము సరియైనదేయని పూర్ణముగా విశ్వసించియుండెను. ఆదినమెల్ల నుత్తర నితంబ భాగమునందు దతితీక్ష్ణముగా యుద్ధము జరిగెను. మూడుభాగములలో రెండుభాగములవఱకు నాంగ్లేయసైన్యములు కొండ చరియనెక్కఁగలిగినవి కాని యది దాటిపోఁజాలినవికావు. టర్కుల సైన్యము మిక్కిలి యలసిపోవుచుండెను. ఏబదియేఁడవదళములో చాలభాగము సైనికులు నశించిరి. ఆరబ్బుసైనికులు యుద్ధమువిడచి పారిపోవఁ బ్రయత్నముచేయు చుండిరి. ఆస్ట్రేలియా సైనికులుగూడ నలసిపోయిరి. ఇరుకక్ష్యలవారు నిట్లలసియున్న సమయములోనే పక్షమువారికి మఱికొంత సైన్యసహాయము లభించునో వారికి జయము సిద్ధించుట

దప్పదు. రాత్రియగుదనుక పర్వతోత్సంగము టర్కీల వశమునవే యుండెను. ఆస్ట్రేలియా సైనికులుమాత్రము కొంచెము క్రిందుగా నాపర్వతనితంబము నాశ్రయించి యుండిరి. ముస్తఫా పర్వతోత్సంగమునకు వెనుకఁ గొంచెముదూరములో తన కార్యస్థానము నేర్పఱచి యారాత్రియును, మఱుచటిదినమును నాంగ్లేయసైన్యములను సముద్రతీరమునకుఁ దఱిమివేయుటకై యొక యాఘాతమువెనుక నింకొకటిచొప్పున బంపుచునే యుండెను. ఆస్ట్రేలియా సైనికులు పర్వతోత్సంగమును వశపఱుచుకొనలేకపోయినను ధైర్యముతో చలింపక యచటనే యుండిరి.

చోనకుభేరు పర్వతోత్సంగము నాక్రమించిన డార్డనెల్సు వశమగును. డార్డనెల్సు వశములోనుండిన కానిస్టాంటినోపిలుగూడ వశపడును. ఇట్లు డార్డినెల్సు, కానిస్టాంటినోపిలు, నాంగ్లేయులకు వశమయిన జర్మనీదేశమునుండి టర్కీ వేఱుచేయఁబడును. జర్మనీసాయము లేనప్పుడు టర్కీప్రభుత్వ మాంగ్లేయులతో సంధిచేసికొనును. అప్పుడు గ్రీసు, రుమేనియా, బల్గేరియా మున్నగు ప్రభుత్వములుగూడ నాంగ్లేయపక్షమునే యవలంబింపగలవు. ఈ కారణముచే రష్యాదేశములోనికి నిర్విరోధమయిన మార్గమేర్పడి, యుద్ధపరికరములు భోజనపదార్థములు తీసికొనిపోవుటకు వీలగును. ఈసంభవములేవియు జరుగకుండ నిరోధించుచు, ముస్తఫా ప్రకృష్టవ్యక్తి

నిర్దేశమువలన దుర్బలులై మిక్కిలి యలసియున్న టర్కుల సైన్యములను యుద్ధరంగమునపై నిలువబెట్టి యుంచెను.

ఆస్ట్రేలియాసైనికులు ముందంజవేయలేక యుండిరి. టర్కులువారిని సముద్రతీరమునకు దఱిమివేయలేకుండిరి. ఇట్లు రెండుపక్షములవారు నాళీఖననము ప్రారంభించిరి. కొన్ని వారములు ఇట్లువారు నాళీఖననముజేసి సురంగముల దవ్వి పడరానిపాట్లుపడిరి.

౬

ఉపద్రవమెటనుండి సంభవించునో యని రేయింబవళ్ళు కాచుకొనియుండిరి. ధైర్యము నశింప దేహమెప్పుడును ముడుచుకొనియుండుటచే నాళములలో గలుగుబాధ మిక్కుటమగుచుండ ధృతిని నశింపఁజేయు ఘనశతఘ్నీ నాళములు తగిలి తెంపులేని మర్భరమగు నినాదము గావింపఁబడెను. ఎవ్వనికిని జెందని యుభయపక్షనాళములలోని యంతర్నాళములద్వైన సంకటలోహతంతువులు బాగుసేయుటకై సైనికహృదయముల విదళించుచుండెను. నాళశిరమునొద్ద గుమిగూడి శత్రువులపై నొక్కమాటుగా దాడివెడలిపడుటకై వేచియుండుట, తీవ్రవేదన ననుభవించుచు నేసమయమున హఠాత్తుగా శత్రువులు నిస్త్రింశములతోను చేతిగ్రనేడులతోను దమపైఁబడుదురో యను మర్భరవ్యథ మనముల బీడించుచుండ, సన్నని నాళములలో కరుణావిరహిత శత్రునిస్త్రింశములకు బలియగుచును భయపక్షములువారును, నాళయుద్ధము గావించుచుండిరి. ఈ దుఃఖములకుఁదోడు గ్రీష్మతపనుని తీవ్రప్రతాపము దినదినమునకు నెచ్చుచుండెను. దాహోపాదకములు లేకుండెను. తపనుని ప్రచండప్రతాపముచే నిర్వృక్షశిలామయపర్వతములు పరితప్తములై తత్తాపరక్తధూళిచే నాకసము నింపుచుండెను. నాళపంక్తులమధ్యను శవములు పతితములయ్యుండ స్థూలనీలమక్షికలు నభోంతరాళములనుండి భోజనపదార్థములపై కప్పువలె

కప్పుచునుండెను అతిసారము విషజ్వరము కోట్లకొలదియూకములున్ సైనికులను పీడింపనారంభించెను. రెండుపక్షములవారును రోగనివారణశక్తిశూన్యులయి యుండిరి. ఇట్టియవస్థలోనైనను కెమెలు కొంచెమయినను విశ్రమింపం బ్రయత్నింపలేదు. యుద్ధముచే సంతోషపూరితమనస్కుండై యతిస్వల్పముగా నిద్రించుచు విరామములేకుండ నుద్యోగులచే పనిచేయించుచు నతిశ్రద్ధతో సవిస్తరముగా నిర్ణయములచేసి యసందిగ్ధములగు నాజ్ఞల నొసంగుచుండెను. కెమెలునకుం గుడివైపున సైనికదళములపై నధికారియైన కాన్నెనుగీజరు అతని శక్తిసామర్థ్యములను జూచి విస్మయమందెను.

యుద్ధరంగమునకుం దఱచుబోయి యుద్యోగులతోడను సైనికులతోడను మాటలాడుచు సరియైన సమాచారమును దెలిసికొనుచుండెను. నాళశిరములలో నిక్కిని గాళ్లగుట్టలు మున్నగువాటి పక్కను నక్కి శత్రుసైనికులు కాన్పించునరికి వారిం దుపాకీగుండ్లతో ప్రేల్చి చంపు ప్రమాదమండలములోనికి సైతము పోవుచుయుద్ధభూమిని బరీక్షించుచుండెను. మేమానమందయి నసంధి సమయములోను శవములనుభూమిలో, పుంచ్ఛగణములలో నల్పోద్యోగిగా పనిచేసియు నాస్ట్రియనులున్న నాళములను బరీక్షించెను. ఎడతెగకుండ నెక్కడికక్కడ శత్రువులకయి దాడి వెడలుచుండెను. ఆపాతమయము వచ్చునరికి దానాస్థలమున నుండి సైనికులను శత్రువులపైకి బంపుచుండెను. ఒకప్పుడు

తానే వారలకుదారి చూపుచుండును. ఒకనాడైనను తాను విశ్రమింపక సైనికుల విశ్రమింపనీయక యెడతెగని యుద్ధము సాగించుచుండెను, పెక్కుపర్యాయములు వడగళ్ళ వర్షములో వడగళ్ళవలె తుపాకీగుండ్లు పడుచున్నప్పుడు యుద్ధరంగములోనుండి సామాన్యసైనికునివలె దాను ప్రమాదములగు స్థలములలో విజృంభించుచు నిరుపార్శ్వములను సైనికులలోని సేవకులు విగతజీవులగుచుండినప్పుడును తానొక్కమారైనను గాయమయిన జాడ లేదు. ప్రాణములపయి నాశలేనివానివలె దాను నిర్భయముగ సంచరించుటచేత నుత్సాహపూరితులయి సైనికులు యుద్ధమును జరుపుచుండిరి.

ఒకనాడాతఁడొక నూతన నావపై గూరుచుండ నాంగ్లేయులు కామాన శ్రేణినాతనిపై పేల్చ నారంభించెను. శతఘ్నికాపరియోక్తలు చివరకు లక్ష్యమును బాగుగా గురితించుటచేఁ గెమెలున్న స్థానము చుట్టును శతఘ్నిగోళికావర్ష మధికమగుచుండెను. ఉద్యోగులాతని నాస్థలమును విడిచి పొమ్మనిరి. కాని యాతఁడు “అట్లు చేయకూడదు. ఈసమయములోనే నేను రక్షణము నపేక్షించిన సైనికులకది మంచి దృష్టాంతమగు” అని ప్రత్యుత్తర మిచ్చెను. కొంచెమయినను భీతిలేక సిగరెట్టు నంటించి ప్రమాదమేమియును లేని సురక్షితప్రదేశమునను న్నట్లు ప్రక్కనున్నవారితో నిష్టాలాపములాడుచు గూరుచుండెను. క్రింది నావలలోనున్న సైనికులు కనునాశ్చర్యములతోఁ

గెమెలును జూచుచుండిరి. కెమెలు చుట్టుప్రక్కలంబడిన గోళము లచే పైకి లేచిన మట్టిచేఁ గప్పఁబడినను నో. చిన్న దెబ్బయు యున దగులక చెక్కుచెదరకయే యుండెను. ఇంతలో శతఘ్ని కామానశ్రేణి యింకొక లక్ష్యముపై గోళవర్షము గురిపింప నారంభించెను. ఇంకొక పర్యాయము గాల్లిపోలికి దిరుగ ప్రయా ణముచేయుచున్నపుఁ డాంగ్లేయుల యుద్ధవిమానము నాతఁడు ప్రయాణముచేయుచున్న మోటారుబండిపై నవపాతము గావించి యాబండి ముందు వెనుకలుగూడ మార్గమును గోళ పాతనముచే త్రవ్వివేసి యింకొకగోళముచే బండి నడపు వానిం జంపినను కెమెలుమాత్రము చెక్కుచెదరక యుండెను. రణములోని స్థలములలో మెల్లగా నడచుచు సైనికుల ప్రోత్స హించుచుండెను. మిక్కిలి దగ్గరలోఁ గూడ శత్రువుల తుపాకు లాతనికి హాని గలుగఁజేయకుండెను. ఏగుండును తనకుఁ దగుల దని యాతని నమ్మకము. ఇట్టి నమ్మకముతో నిశ్చయముగా సంచరించుచుండెను కెమెలు.

జూను మాసములో శత్రుబల విన్యాసములో దోష ములుగనిపెట్టి యచ్చోట నవపాతముగావించిన శత్రునాశము లన్నియు గకుణశీలిస్తై నాశములనువిడిచి సముద్రతీరమునకు బారిపోవునని నిశ్చయించి జూనుమాసమున నిరువదియెనిమి దవ తేదీనాటికి నవపాతము నేర్పాటుచేసెను. కాలస్త్రిగానయ్యో దటువచ్చిన ముస్తఫారగతి సైనికదళముచేతను పరాజితుడవ

సప్తమ ప్రకరణము

సైనికదళము చేరను దక్కిన సైనికదళముల సాయముతో నీపని చేయించుకొనుటకు నిశ్చయించుకొనియెను. జూన్ మాసమున నిరువదియాఱవ తేదీనాటికి సాంగ్రామిక మంత్రియును సేనాధ్యక్షుండు నయిన యెన్వరు గాల్లిపోలీ యుద్ధరంగము దర్శించి కెమలుచే నేర్పఱుపఁబడిన యీ యవపాతము కూడదని శాసించి పయియధికారుల యంగీకారము లేకుండ నిట్టిపనులఁ గెమాలు చేయకూడదనియు గెమాలు దలపెట్టిన కార్యము యుక్తమనియు నిష్ప్రయోజనములగు నవపాతములలోఁ గెమాలు సైనికుల ప్రాణముల సాకుగానున్నాఁడనియుఁ జెప్పుచు రెండు శతఘ్నులను బందీకృతులను జూచినగాని తానామాటల నమ్మననియుఁ జెప్పుచుఁ గెమాలు నగౌరవపఱచెను. కెమాలింతలకు గోపముతో మండిపడుచు నుద్యోగమునకు రాజీనామా నంపెను. వాన్ సాండర్సు కెమాలునియొక్క శక్తిసామర్థ్యము లెఱింగిన వాఁడు గనుక నాతనిం బ్రతిమాలి యనవసరముగా జోక్యము కలిగించుకొననని యెన్వరును నిందించి యాతఁడు కెమాలు తంత్రము నంగీకరించునట్లు చేసి రాజీనామాను సంహరించుకొనుమని కెమాలుతోఁ జెప్పి యొప్పించెను. ఎన్వరు చేష్టలచేఁ గెమాలు నిరుత్సాహపూరితుఁడై చేయవలసిన ప్రయత్నముఁ బూర్ణముగఁ జేయకపోవుటచే నీయవపాతమువలన నపజయము సంభవింప పదునేనవదళము నాశనమయ్యెను. ఈచెనుగు కెమాలువల్లనే గలిగినదని యెన్వరు నిందించుటచే మరలఁ గెమాలుద్యోగమునకు రాజీనామానిచ్చెను. వాన్సాం

డన్న నిర్బంధమువలన మరల నుద్యోగముచేయుట కంగీక
రించెను.

జూలై మాసాంతములో నాంగ్లేయులు ఘనమగు నవ
పాతము ను సంకల్పించినట్లు టర్కీల సేనానికిఁ దెలిసెను. విశే
షముగా సైనికదళముల నాంగ్లేయులు సిద్ధపఱచు చున్నారని
యుఁ దెలిసెను. అన్నిచోట్లనుండియు సాధ్యమయినంతవఱకు
సేలయున ప్రత్తిస్నకునిగూడ గాల్లిపోలీలోనికి టర్కీల సేనాని
పంపెనుగాని వాన్ సాండర్సునకు మాత్రమెచ్చోట నాంగ్లేయావ
పాతము జరుగునో తెలియకుండెను. ఆగస్టు మాసమునందుఁ
6వ తారీకున నాంగ్లేయావపాతము సంభవించెను. చెనకు బేరు
కుత్తరమునకున్న హాంజాచెమనను శిఖరమును వశపఱచుకొని
యాక్రమించుట కాంగ్లేయులీ ప్రయత్నముఁజేసిరి. ముస్తఫా
కెమెలున్న నాళములకుఁ గుడిప్రైపున నాశిఖరమున్నది, కొండ
చరియలపై టర్కీల సైనికులుండిరి. కాని శిఖరముపై లేరు.
ఆంగ్లేయులా శిఖరమును స్వాధీనముచేసికొనిన వారు చొనకు
బెకును చేర శతఘ్నికాగోళ వర్షముంగురిపించి టర్కీల రక్షణ
ములన్నిటిని బార్న్యముఁనుండి స్వాధీనపఱచుకొని ద్వీపకల్ప
ముఁ జయింతురని నిశ్చయమయ్యెను.

ఒకదళ మాస్ట్రేలియనుల యొడమప్రక్కనుండి హాంజా
చమనుపై దుముకుటయు నిరువదియైదువేల సైనికులుగల
యింకొకదళ మచటి కైనుమునిళ్ల కుత్తరముగా సుల్వాఖాత

ములో భూమిపై కవతరించి దేశములోనికిఁ జని హోజాచె మనుపై దాడి వెడలిన దళముతోఁ గలిసి ముందునకుఁ బోయి ద్వీపకల్పకంఠమును బట్టుకొనుట కాంగ్లేయులు నిశ్చయించిరి. ఇందులో జయముగాంచినయెడల డార్డనెల్సు వారి యధీనమగును. డార్డనెల్సు వశమయిన కానిస్టాంటునోపిలునకుదారి వారిచేతు లలోనే యుండును.

ముస్తఫా సైన్యముల కెదురుగా నాస్ట్రేలియనులున్న ప్రదేశసమీపమునందలి సముద్రతీరముననొక వారముదినములు ప్రతిరాత్రియు నాంగ్లసైనికులోడలనుండిదిగి యతిగుప్తముగా దాగియుండిరి. ఆఱవ తేదీ రాత్రి వెన్నెలలేదు. కటికచీకటిలో పదునాలు వేలమంది యాంగ్లసైనికు లాస్ట్రేలియా సైనికుల వెనుకభాగమునుండి సముద్రతీరముననే యొక మయిలుదూర మునడచి నీరులేని గడ్డలోనుండి హోజాచెమను శిఖరమునుఁ జేరుటకయి బయలువెడలిరి. వారా శిఖరము నుదయమగు సరికిఁ జేరునట్లేర్పాటులు గావింపఁబడినవి. ఈయుదంతము వాన్ సాండర్సునకు తెలియగనే యాతఁడు కాన్నెను గేజరును తన సైన్యములతో వారి నెదుర్కొనుమని యాజ్ఞాపించెను. ఆనిమ్నోన్నత ప్రదేశముపై నతిత్వరితముగాబోయి కాన్నెను గేజరు శిఖరము నుదయము నాలుగూ ముప్పదినిమిషములకుఁ జేరెను. ఆ సంధ్యాసమయమున వెలుతురధికముగా లేనిసమయములో నాతఁడు మూఁడువందల గజములక్రిందుగా

నతికష్టములతో నాసిడంబ ప్రదేశము నెక్కినన్న యాంగ్లేయ సైన్యమునుజూచెను. అతనితో నమువదిమంది సైనికులు మాత్రమే యుండిరి. ఆంగ్లేయసైన్యమును జూచినతోడనే తుపాకులతో వారింగాల్చ నాజ్ఞాపించెను. బలమైన శత్రుసైన్యము లచ్చటనుండి తను పైఁబడునని యాలోచించి యాంగ్లేయు లచ్చోటనాగిరి. టర్కీల రక్షకదళములు వారిని గని ఘోర సైన్యములతో నడ్డిరి. రాత్రియెల్ల సూదులవంటి రాళ్లతో నిండిన నిర్జరములగు కొండలలో నడచి యాంగ్లసైనికులెన్నియో కష్టములఁబడిరి. రాత్రి వేడి మిక్కుటముగానుండెను. ఆసైనికులు విశ్రమించు మతూహాలములో నుండిరి. ఆదినమంతయు వారు విశ్రమించుచుండఁగ కెమాలు వ్యక్తికి పిలువునంతమంది సైనికులఁబంపి నాళములదర్శించెను. కాన్నమగీజపునకు గాయములు తగులుటచే ముస్తఫాయే వారిపనినిగూడఁ జేయుచుండెను. ఇంతలో సుల్వాలోగూడ నాంగ్లసైన్యమొండలనుండి సముద్ర తీరమునదిగి విశ్రమించుచుండెను.

హాసపాండర్స్ యాంగ్లేయసైనికులచేయుబోపు "లోత్రిసహ" పాతమును దానివలన దసకుఁగలుగు నుపద్రవమును గుర్తెఱిగి సైన్యాసునుండి పాక్షిరయుక సైన్యములను హాహా చేయున నకిలీ త్వరితముగా గొంపోయెను. బులేయనుండి పిలువున పత్రిసైనికులగూడ సుల్వాలో నాంగ్లేయుల నిరోధింపుమని పంపెను.

సుల్వాలో నాంగ్లేయుల నెదుర్కొనుట కల్పుడు పదునేనువం దంసిపాయిలు మాత్రముండిరి అగష్టుమాస మేవ తేదీ నాంగ్లేయులు విశ్రమించుటమాని నిశ్చయించి కీలిని బ్రయాణముసాగింప వారి నెదుర్కొనియున్న యాకోలదిపాటి టర్కుల సైన్యమును సలిపివైచి జయముంగాంచియేయుందురు. అట్లు చేయుటమాని వారేడవతేదీని పూర్ణముగా విశ్రమించిరి. ఎనిమిదవతేదీనాటి యుదయమున హెలాజాచెమనుపై నాంగ్ల సైన్యములు దాడివెడలెను. ఆంగ్లేయ సేనల మధ్యస్థభాగము పర్వతములో పల్యాయనముపటెనున్న భాగమును జేకటకుఁ బ్రయత్నించుచుండెను. ఒకవైపుననున్న సైన్యములు హెలాజా చెమనుపైని రెండవవైపుననున్న సైన్యములు చొనకుబేరులోని నాళములోనున్న టర్కులపైకి దాడిసలిపినవి. సంగ్రామమతి ఘోరముగా జరుగుచుండెను. చొనకుబేరుశిఖరమును న్యూజీలాండర్సుచేరగా కేమాలువాని దళిమివేయుటకుఁ బ్రయత్నించెనుగాని వ్యర్థప్రయత్నుఁడయ్యెను. ముస్తఫాకిరిది యుద్యోగులు సైనికులెల్లరు సలసిరనియు సపజయము సిద్ధించుట దప్పదనియు వెనుకకుఁ దిరిగిపోవుట మంచిదనియుఁ జెప్ప నారంభించిరి. వారిట్లు భయవిహ్వలులైయుండ కేమాలుమాత్రము మిధైర్యముతో సంచరించుచు నగ్నిసర్పము గురియుచున్న ప్రదేశములలో నిర్భయముగా దిరుగుచు స్వకీయము లగు ధైర్యస్థైర్యముల చే సైనికుల నుత్సాహవంతులగఁ గావించుచుండెను.

ఆంగ్లేయులుపల్యాయనమునుగాని హాజీచెమనుశిఖరమునుగాని చేరలేకపోయిరి. చానకుబేరు శిఖరమును జేరిన వారచ్చటనే యుండిరి.

ఆరాత్రి అనఫార్టాయను గ్రామములో వాన్‌సాండర్సుండి కెమెలునకుఁ గబురంపెను. బులేరునుండిరమ్మని యాజ్ఞాపించిన సైన్యములింకను నచ్చటికి జేరలేదనియు నట్లు సేరక పోవుటకు వారి యధికారియైన ఫెవ్‌జీయొక్క చేతగానితనము నాలస్యశీలత ముఖ్యకారణములనియుఁ జెప్పుచు ప్రచండకోపియై యాతనిసేనానాయకోద్యోగము నుండితప్పించితానున్న యుద్ధరంగములోని సేనలనన్నిటిని జమచేసి వానికధిపతిగా కెమెలును నియోగించెను. సువ్లాలోనున్న యాంగ్లసైనికుల నెదుర్కొనుట కతిస్వల్ప సంఖ్యాకులున్నారనియును, నాంగ్లేయులు కొలదికాలములోనే యచ్చటనుండి ద్వీపకల్పములోనికి బ్రవేశింపఁ బ్రయత్నించెదరనియు, వారినడ్డువారు లేరనియు టర్కులయవస్థ మహాకష్టములోఁబడియున్నదనియుఁ జెప్పుచు చేయుటకేమియు గాన్పింపక చీకాకుపడుచుండెను. కెమెలధికారమును స్వీకరించి యాంగ్లసైనికులనడ్డుటకై యెడతెగని యేర్పాటులగావించుచుండెను. ఇంతలో ఫెవ్‌జీయొక్క సైన్యములాస్థలమునకుఁ జేరినవి. అప్పుడు వారికతిస్వల్పమైన విశ్రాంతి నొసంగి మఱునాటి యుదయమున నాంగ్లేయులపై దాడివెడలించెను. అప్పుడే యాంగ్లేయావపాతముగూడ సంభవించెను.

ఆ సేనలతి ఘోరముగా పోరాడెను. ఆంగ్లేయులుమాత్రము ముందునకు నడుగువెట్టలేక లేకపోయిరి. సుల్వా సురక్షితముగా నుండెను.

ఇంతలో చోనకు బేసు హోజాచెనుకు శిఖరములయందుం బోరాటము తీవ్రముగా జరుగుచుండెను. హోజాచెమునులో గొంతవఱకు నాంగ్లేయులను టర్కులు వెనుకకు దఱిమిరి. గాని హైందవాంగ్లేయ సైన్యములుగలిసి పల్యయనముపైకి నిస్త్రింశములతో నతిరయమున జేరి టర్కులను పర్వతనితంబములనుండి పారద్రోలుచుండ నాంగ్లయుద్ధనావలు పొరపాటున నాంగ్లేయ సైన్యములపైనే గుండ్లనువ్రేల్చి పెక్కుమందని నశింప వారు వెను కంజవేసిరి.

న్యూజీలెండు సైనికులు చోనకు బేసుపై స్థిరముగానుండిరి. వారి నచ్చటనుండి టర్కుల సైన్యములు కదల్పలేకుండెను. పందొమ్మిదవ సేనాఖండముయొక్క యుద్యోగులు ధైర్యమును గోల్పోవుచుండిరి. ముస్తాఫాకు దమదురవస్థను టెలిఫోనుమూలమునం దెలియజేసిరి. సైనికులు ధైర్యపడుచున్నారనియు వానికిం జెప్పిరి. అప్పుడు "కొంచెము మరేమియు భయమును లేదు. ఇరువదినాలుగు గంటలకాలము మాత్రమోపికపట్టి స్థానముల విడువకుడు. అంతలో నాస్థానములోని విషయములను సరిజేసి నేనచ్చటికివచ్చి విరావ్యవహారములను సర్దుబాటు చేయుదును", అని కెమెలు టెలిఫోనులోం జెప్పెను.

రాత్రి యెనిమిదిగంటలకు ముస్తఫా చోసకుబేరును జేరెను. శత్రుస్థానములఁ బరీక్షించుటకుఁ బానేబయులుదేరెను. అప్పుడు రెండు తుపాకీగుండ్లాతనిపై రహస్యముగా ప్రేల్చఁబడెనుగాని దైవవశముచే నవివానికిఁ దగులలేదు. న్యూజీలండులోనున్న నాళములకతిసమీపముగాఁబోయి వారున్న స్థానము బరీక్షించి యచిరకాలములో వారినచ్చటనుండి తఱిమివేసిన గాని తమకపజయము తప్పక సంభవించునని నిశ్చయించి తిరిగి కార్యస్థానమునకువచ్చి రాత్రియెల్లఁ దంత్రమునుబన్నుచుండెను. వాన్సాండర్సెనిమిదవ ఖండమును బంపెను. పంధొమ్మిదవ ఖండమునకు మూఁడుదళములుగలిపి దాని నధికముచేసెను. నాళములలో సాధ్యమయినంత దగ్గరగా సైనికు లుండునట్లు క్రిక్కిరిసియుంచి వారితో సరససల్లాపములఁ జేయుచు వారి నుత్సాహవంతులుగఁ గావించుచుండెను "నాయకులారా! తొందరపడి శత్రునాళములపై దుముకకుఁడు. నేను యుక్తకాలము చూచి ముందుపోయెదను. నేను చేయియెత్తగనే మీరు నిస్త్రింశములను దృఢముగాఁబట్టి నావెనుకరండు', అని వారితో జెప్పెను. యోధులగు న్యూజీలెండు సైనికులు విశ్రాంతికొరకుబోవుచు నాటకనార్తులాంకషైరు దళమునకును నైదవవిల్ట్సుషైరు దళమునకును నాళముల నొప్పజెప్పుచుండిరి. మఱునాడుదయముగాక మునుపే టర్కీలశతఘ్నులు శత్రుస్థానములపైగోళికావర్షమును గురిపించుచుండెను.సంధ్యా

షష్టమ ప్రకరణము

సమయమునకు మూఁడుగంటలకుముందు కెమెలు నాళములను విడిచి ముందునకు నడువసాగెను. ఆంగ్లసైనికులు తుపాకులఁ బేల్చనారంభించిరి. ఒకగుండు వగిరి యాతని గడియారము వ్రక్కలయ్యెనుగాని అతనికెట్టి గాయమును దగులలేదు. ఇంతలో టర్కులు ఫిరంగులను బేల్చుటమానిరి. కెమెలు తన చేతినెత్తి నడువసాగెను. టర్కీసైనికులు సింహనాదముచేసి నాళములలోనుండి బయటికిదుమికిరి. నిస్త్రింశ సముద్రమో యనునట్లు చూపరులకు తోఁచుచుండెను. సింహనాదములు సలుపుచున్న నరతరంగము లాంగ్లేయసైనికులపై పొర్లపడెను. నాస్త్రేలాంకషైరుసైనికు లుభయవిహ్వలులై పలాయనముచేసిరి. విల్ట్సుషైరు దళము నిర్మూలము గావింపఁబడెను. వెన్నిచ్చి పారి పోవుచున్న యాంగ్లేయులను సముద్రతీరమువఱకును టర్కులు వెంటదరిమిరి. సముద్రతీరమును జేరునరికి యుద్ధనావలనుండి ఫిరంగిగుండ్లు టర్కులపైఁబడి నాశనముగావింపఁజొచ్చెను. అది చూచి టర్కులు చొనకుబేరునకు చేరి నాళఖననము నారంభించిరి. చొనకుబేరు శత్రువులకు వశపడక రక్షింపఁబడెను.

అటుతరువాత ముస్తఫా మూఁడుమాసముల ననఫార్టా యుద్ధరంగమున సేనానియై యుద్ధమును నడిపించెను. అది ముఖ్యముగ నాళయుద్ధము. ముస్తఫా పాషాబిరుదాంకితుఁ డయ్యెను. రెండుసమయములలో మాత్రము సుల్వానుండి యాంగ్లేయావపాతములు సంభవించెను. ఆ రెండు సమయము

లలో ఘోరసంగ్రామములు సంభవించెను. అప్పుడు బహుసంఖ్యాకమగు సైన్యము మరణించెను. ఆ రెండు పర్యాయములును కెమెలు, చివరవాడగు సైనికునిగూడ యుద్ధములో వినియోగించి జయముం గాంచెను. ద్వీపకల్పము కాన్‌స్టాంటునోపిలుకూడ శత్రువులనుండి రక్షింపబడెను. 1915 సంవత్సరము డిశంబరు మాసములో నాంగ్లేయులా ప్రాంతమును విడిచి పోయిరి. ముస్తఫాపాషా కాన్‌స్టాంటునోపిలునకుం దిరిగి పోయెను.

“డార్డనెల్సు కాన్‌స్టాంటునోపిలులను రక్షించినవాడు,” అని వార్తాపత్రికలు ముస్తఫాకెమెలుపాషా నభినందించినవి. యుద్ధనైపుణ్యమునం దితడు ప్రఖ్యాతిం గాంచెను. ఆ కారణముచే రాజకార్యనిపుణులితని గౌరవించుచుండుటచే తమలోం జేర్చికొందురనునాశ యీతనికిం గలిగెను. మునుపటివలెనే టర్కీ దేశమును టర్కులే పరిపాలింపవలయుననియును, జర్మనీదేశస్థుల నుపయోగించుకొనవలసివచ్చిన సేవకులుగనే వినియోగింపవలెననియును, ఎన్వరుచేతకానివాడై దేశమునకు శత్రువై దేశమునకు నాశముం గలిగించుచున్నాడనియును కెమెలుపాషా యెల్లెడలం బ్రకటించుచుండెను. కెమెలు అభిప్రాయములు టర్కులలో వ్యాపింపం జొచ్చినవి. యుద్ధోత్సాహము వారిలో క్షీణించుచుండెను టర్కులకును జర్మనీదేశస్థులకును వివాదములు సంభవించుచుండెను. జర్మనీయంత్రములో టర్కీ యొక భాగమయ్యెను.

జయ మువరికిఁ గలిగినను నష్టము మాత్రము టర్కీ దేశమునకే యను ననుమానము ప్రజలలో వ్యాపించుచుండెను. జర్మని యుద్యోగుల నందఱను దేశబహిష్కృతులఁ జేయుఁ దంత్రములు పన్నఁబడెను గాని యవి సాగలేదు.

జర్మని దేశీయుల సాయముతో నెన్వరు టర్కీ దేశమున కనియంత్రిత ప్రభువయ్యెను. ఎన్వరన్నను ప్రజలలో నయిష్టము జనించెను. ఐకమత్య సంవర్థక సంఘములోని యతని మిత్రులతోడను నతనికి శత్రుత్వమేర్పడెను. అతని విరోధులెన్నియో కుతంత్రములఁ బన్నుచుండిరి. తన్నుఁ దుదముట్టింతురను భయముచే రక్షకభట సాహాయ్యము లేకుండ నాతఁడిలు వెడల మానెను.

కెమాలుపాషా మిత్రుఁడైన జెమాలు సిరియా దేశములో నుండుటచే నాతఁడు ముఖ్యవజీరగు టాలటును దర్శించెను. అప్పుడు, కెమాలునకు సగౌరవముగ సత్కారముసలిపి, సాంగ్రామిక మంత్రిపదవికై తనకున్న యర్హతను దెలుపు సమయమునఁ గెమాలు చెప్పినదంతయు విని సూటిగ సానుభూతి నగపఱచినట్లు నటించి యాతని పరోక్షమునం దాతని గర్వాతిశయమును బిగ్గరగ నవ్వెనట. అదివిని కెమాలు టాలటునెన్నఁడును మఱువలేదు.

పరదేశవ్యవహార శాఖలో నుపకార్యదర్శిగానున్న హాలీ బును గలిసికొని జర్మనీ దేశస్థులేమని యనియుచున్న పరదేశ

వ్యవహారశాఖామంత్రియగు నెస్సీముతో మాటలాడుటకేర్పాటు గావించెను. ముస్తఫా కెమెలుపాషా నెస్సీము దగ్గఱకును వెళ్లినప్పుడామంత్రి పరివారందరలో నుండుటచే గొంతకాలము పాషా వేచియుండవలసి వచ్చెను. అందులకు గోపించి యాతని దగ్గఱకేగి నప్పుడాతనితో సామాన్యాధికారపర్గము ప్రకటించు చున్నయుదంతములన్నియు నసత్యములనియు, టర్కీదేశ నాశనము సంభవింపనున్నదనియు, నెవ్వరు చేతకానివాడనియు విదిమెల్ల బ్రధానమంత్రులగు తమకు దెలిసియు నూరకుం డుట దేశనాశమునకు దామంగీకరించినట్లగుననియు నిందా గర్భముగ బల్కెను. నెస్సీమది విని మిగుల గోపించి సాంగ్రా మిక కార్యస్థానాధికారులతో నాయుదంతముల నివేదింపుమని ముస్తఫాతో గఠినముగ బల్కెను. సాంగ్రామికాధికారుల కడకు జనుట పార్శ్నీదేశస్థులకడకు జనుటవంటిదనియు వారు సర్వాధికారమును వహించి తన్ను బంపివేయ బ్రయత్నము చేసిరనియు జెప్పి కోపపారవశ్యముతో నాడలు తెలియక నెస్సీము నొద్దనుండి వెడలిపోయెను.

యథాపూర్వముగా మనకెమిలు నెవ్వాని నక్కఱచేయ కుండెను. గర్వానిష్టమతియై యెవ్వరుమతము నంగీకరింపక యుండరు దన దగ్గఱకువచ్చి తనయాజ్ఞల నిర్వహించుచుండ వలయునని యాతనియుద్దేశము. ఎప్పటికప్పుడు తనయుద్దేశములు నెరవేఱకుండుటచే గోపమతిరేకించి యన్నిసమయములలోను

షష్టమ ప్రకరణము

దనయుద్దేశములను తీవ్రముగాఁ బ్రకటించుచుండెను. ఎన్వరును ఇష్టపడని జాకబుజెమాలును జంప్రుడు కుతంత్రములు పన్నుచుండెను. చేతగాని యుద్యోగులందఱు నీతంత్రములలోఁ జాలోఁ గొనిరి. ఎన్వరునకడ దెలిసి జాకబును నాతనిమిత్రులను కూడ నురిదీయించెను. కెమెలున కట్టి దండనమునే విధించి యుండి యుండునుగాని యాతనిపై నట్టి నేరమును మోపుటకు వీలు లేకుండెను. కెమెలు దూరముననుండినగాని తనకు సుఖము లేదని నెన్వరు నిశ్చయించుకొనెను. పదునాఱవసేన కధిపతిగాఁ జేసి యాతనిం గాకెసుపర్వతముల కంపెను. అచ్చటనుండి రెండవ సేనా దళమున కధిపతిగా మార్చి డెయర్బెకిరను అతిదూరస్థ కార్యస్థానమున కంపెను.

కానస్టాంటునోపిలునుండి మూఁడువందల కిలోమీటరులదూరమున నంగోరాపట్టణమునకొక రైలుమార్గము గలదు. కానస్టాంటునోపిలులో బయలుదేరి యామార్గము యంగోరాపట్టణమున నంతమగును. కెమెలు రైలుమీద నంగోరానుఁ జేరి యచటనుండి కొంతదూరము మోటారుబండిమీద మఱికొంత దూరము సామాన్య శకటముమీఁదను నింకను గొంతదూరము గుఱ్ఱము మీఁదను బ్రయాణము చేసి యంగోరానుండి యాఱువందల కిలోమీటర్ల దూరములోనున్న నానుయుద్ధరంగము చేరెను. ఆప్రయాణము మిక్కిలి కష్టభూయిష్టమాయెను. రాజబాటలు సంవత్సరములకొలఁది మరమ్మత్తు చేయఁబడకుండుటచే మిక్కిలి

చెడిపోయియుండెను. కొన్నిచోట్ల స్వరూపమే లేకుండెను. దేశములో శీతలోన్నత ప్రదేశమున సంగోరాయను నాగరకత లేని యొక చిన్నపట్టణముండెను. దానికిఁ దూర్పున సగభాగము ఫలవంతముగానిది, దాగుణశిలామయమునగు ప్రదేశముండెను. అందులో నెవ్వరో కొన్ని దరులలోఁ దప్ప వేఱొక్కఁడును జనులు వసించుటకు వీలులేదు. అచట గ్రీష్మములోఁ దాపమధికము. శీతకాలమందు చలి మిక్కుటము. ఈ దేశమందున్న టర్కీ-సైన్యములు సంపూర్ణముగా నవ్యవస్థితం జెందినవి. గతసంవత్సరములో నెన్వరు సాహసకృత్యములపైఁ గార్యములనుండిపడి వారు వెనుకకుఁ బోవుమార్గము నరికట్టి కాకసుపర్వతశ్రేణిపైనుండి వెనుకకుఁ దారిపోవు నట్లు చేయుటకై యొక యుద్ధతంత్రము సంకల్పించుకొనెను. అందులకై ఎర్జరమునొద్ద నొక పెద్దదగు సేననుగూర్చి దానియాధిపత్యము వహించుటకొఱకు దానే స్వయముగా నచ్చటికిఁబోయెను. సిద్ధాంతములోని తంత్రము సరిగానున్నను దూరము, కాలము మున్నగు విషయములను సవిస్తరముగా యోచింపకపోవుటచే టర్కీసైన్యములు పర్వతమార్గములలో జనేవరుమాస ప్రారంభమున నంధులుగా జేయు హిమాసప్రకంపనములోఁ జిక్కుపడెను. యుద్ధమునకు దాడివెడలిన నూఱువేలమందిలో పండ్రెండువేలమంది సైనికులే బ్రతికివచ్చిరి. ఒక్కజిల్లాలోనే నేడిమికై గుంపుగుంపులుగా గుమికూడి నొక్కచోనుండిన ముప్పదివేలమంది టర్కీసైనికులు

హిమబాధచే మృతులైయుండ రష్యనులు చూచిరి. నిజ టర్కీ సైన్యములలో నతిశ్రేష్ఠములైన యూనటోలియను దళములకు చెందిన సైనికులు అప్పటినుండియు కాకసుయుద్ధము పరిత్యజింపఁ బడెను. డార్డనల్సు రక్షణమునకై ప్రత్యేక సైనికుఁడు ప్రతిశతఘ్నియు నక్కఱలేనట్లైయుండెను. రష్యనులు మెల్లగా స్థైర్యముతో బాటలను రైలుమార్గములను నిర్మించుచు నావరింపఁబడిన ప్రదేశములలో నధికారముల బలపఱచుకొనుచు దేశముల నాక్రమించుకొనుచుఁ బోవుచుండెను. వాను బిట్లిసు, మషు, ఎర్జరము మున్నగువానిలోని దుర్గములను స్వాధీనము చేసుకొనిరి. ఇదివరలో వారు పార్సియులతో జరుగుచున్న యుద్ధము మీదనే శ్రద్ధవహించియుండుటచే టర్కులఁగూర్చి విశేషముగా నేమియుఁ జేయకుండిరి. ఇప్పుడన్ననో వారు టర్కీ హృదయస్థానమును భేదించెడి యాక్రమిక సంరంభమును జేయ ప్రయత్నించుచుండిరి. రష్యను సేనానియైన గ్రాండు డ్యూకునికొలసే సంరంభములను నడిపించుట కచటికి వచ్చెను.

టర్కీ సైనికులు యాహారపదార్థములు, తుపాకులు, ఫిరంగులు, మందుగుండుసామానులు, మందులు, సరిగా లేక బాధపడుచుండెడివారు. వారికి దుస్తులయినను సరిగా లేవు. సైనికులకీవస్తువులనిచ్చు బేహారులుగూడ నుద్యోగులతో గూడి దోచుకొనుచుండిరి. ఎక్కడజూచినను దొంగతనమే తాండవమాడుచుండెను సంభార పరికల్పనము సేయు సేవక

వర్తకులును, చికిత్సకవర్గముగూడ నిరుపయోగులై యుండిరి. క్షామాతిసారము వల్లను విషజ్వరములవల్లను, వేలకొలది సైనికులు చచ్చిపోవుచుండిరి. మిగిలినవారికి రోగనివారణశక్తి బహ్వల్పముగా నుండెను. ఎన్వరు చేతగానితనముచే టర్కీసైన్యములిట్టి దురవస్థ యందున్నందున, కొతని నిందించుచు సైన్యపునర్నిర్మాణమునకు శ్రద్ధతో కెమెలుపాషా శ్రమతీసుకొన నారంభించెను. పందొమ్మిదివందల నేడవ సంవత్సరములో రష్యనుల యుపఘాతము జరుగునని నిశ్చయించి సాంగ్రామిక కార్యస్థానమునకు మందులు, మందుగుండు సామానులు, సైనికులు, తదితర సంభారములన్నియు గావలయునని తంతి నంపెను. అందుకెట్టి జవాబు రాకుండుటచే నెన్వరునకు నిష్ఠురముగా తంతివార్త నంపెను. ఎన్వరు దానికిని జవాబియ్యక యూరకుండెను. అప్పుడు కెమెలుపాషా చేయునదేమియు లేక యున్న పరికరములనే బాగుచేసికొనుటకుఁ బ్రయత్నములఁ జరుపుచుండెను. వ్యాపారస్థులను, దొంగిలించు నుద్యోగులను నాతఁడు దండింప నారంభించెను. వారిలో గొంతమంది కెమెలుపాషా మనసును గుర్తెఱుంగలేక యాతనికిఁ దమ దోపిడిలో పాలునిచ్చి బ్రతిమాల మొదలుపెట్టిరి. దానికాతఁడు గినిసి యట్టివారి నురితీయించెను. దొంగిలించువారిని కమ్చాలతోఁ గొట్టించెను: అలసులను జేతకానివారిని దండించుచు దళములను, చికిత్సకసంభారకల్పక సేవకవర్గములతోఁ బునర్ని

త్రాణమును గావించుచు, సేనలను నూతనోత్సాహపూరితులుగ నొనర్పఁ బ్రయత్నించు చుండెను.

ఇస్మాయిలు అను నాతఁడు కెమలుపాషాయొక్క యాంతరంగికోద్యోగి. అతఁడు వివర్ణుఁడు: అల్పమయినవాఁడు. చిన్న బుఱ్ఱయుఁ బెద్దవంకరయగు ముక్కును నాతనికిఁ గలవు. బాధిర్యము కొంచెమాతనికి గలదు. చెవిటివారికుండు తూష్ణీంభావముతో మెలంగుచుండును. నిశ్చలమయిన మానసిక స్వభావము, మితిమీరిన శాంతము, నమితమగు పర్యవస్థానము నాతనికిఁగలవు. అతఁడుద్యోగసంబంధ కార్యనిర్వాహదక్షుఁడు; నిత్యక్రమమునడిపించుటలో నతినిపుణుఁడు. సవిస్తరముగా విషయములఁ బరిశీలించి జాగరూకతతోను శ్రద్ధతోను యథావృత్త కార్యసిద్ధిక్షమతోను నాజ్ఞల నిర్వహించువాఁడు. కెమలు తరువాత యుద్యోగి జనరలుకయ్యాజిమ్ కరాబెకిరు అను నాతఁడు, ఇతఁడు స్థూలకాయుఁడు; ఒడలు బరువైయున్నను బుద్ధిమాత్రము మందము. కార్యశక్తిగలవాఁడు, కర్మశీలుఁడు, సమర్థుఁడు దృఢభక్తియుక్తుఁడు, సైనికులకిష్టుఁడునై యుండెను. వీరిరువురును నతి ఋజువర్తనులై యున్నతాసనములలో నుగ్రులై కెమలుపాషా యందు భక్తిగలిగి వానికి హితులు సహకారులునై యుండిరి. ఇట్టిసహకారులుండి యెంతశ్రద్ధతోఁ బనిచేసినను రష్యనులు గావించిన యుపపాతమునకు, టర్కీసైన్యములు చెల్లాచెదరయి శత్రువులకు దారిచ్చునని ఖిన్నుఁడగుచుండెను. ఇంతలోఁ గెమలు

పాషా యుద్ధప్రస్థానసమయమున రష్యాలో రాజ్యపరివర్తనము జరుగుచుండుటచే రష్యను సైన్యములలో విప్లవము రేగెను. వారిలోనప జయములచేఁ బాధపడుచు; సైనికులు పారిపోవుచుండిరి. గ్రాండుడ్యూకు నికోలసును మాస్కో-పట్టణమునకుఁ బిలిచి వేసిరి. వసంతములోఁ గావింపవలసిన యుద్ధపాతము పొడిగింపఁబడెను.

అటుతరువాత వసంతగ్రీష్మఋతువులలో రష్యను సేనలు గాలిమెదుట ధూళివలె చెల్లాచెదరయి యుద్ధము నై యంతరించెను. తక్షణమే కెమాలుపాషా తన సైన్యములతో ముందుకు బోవ నారంభించెను. ఆర్మీనియనులు, జార్జియనులు తీవ్రముగా వారిగృహములకై పోరాడుచున్నను కెమాలు వాను, బిట్లిసు, మషు, అనుపట్టణముల వశముచేసుకొని బాటుముపైకి దాడివెడల నారంభించెను. ఇంతలో దక్షిణమున నుపద్రవకారణముద్భవించుచుండెను. సిరియామూలముగ నాంగ్లేయులాక్రమణోద్యమమును జేయసిద్ధముగానుండిరి.

సిరియాదేశములో రాజ్యప్రయుద్ధరంగమునకుఁ బోవన్లె నియు, సాధ్యమైనంతమంది సైనికులను ఫిరంగులను బంపవలె నియు కాన్‌స్టాంటినోపిలునుండి హుకుము జారీచేయింపఁబడెను. కైయజిమ్ కరాబెకీరునకు తనయధికారము నొప్పజెప్పి సిరియా నుజేరుటకై కెమాలుపాషా కాన్‌స్టాంటినోపిలు పట్టణమునకుఁ బ్రయాణమాయెను.

సప్తమ ప్రకరణము

ప్రమాదముత్పన్నమగు మండలము లిప్పుడు మెసపొటేమియా సిరియా దేశములు. భారతీయ సైన్యములతో నాంగ్లేయులు బాగ్దాదుపట్టణమును వశపఱచుకొని మూసూలుపై దాడివెడల సంసిద్ధులైయుండిరి. ఐగుప్తుదేశములో నొక సైన్యమును సిద్ధపఱచి పాలెస్టీను సిరియాదేశములపై దండెత్తఁ బ్రయత్నించుచుండెను. వారట్లుచేయకుండ నిరోధించి బాగ్దాదును మరల వశపఱచుకొనవలెనని టర్కీల ప్రయత్నము.

జర్మనీదేశపు సాంగ్రామిక శాఖాధికారులు సేనానియగు వాన్ ఫాల్కెనుహేనును "బిఱుగ"ను నామముతో సైన్యముల నేర్పఱచుట కెన్వారుకొఱకై పైని పంపిరి. ఆసేనల ముఖ్యకార్యస్థానము ఎలెప్పో. అది జర్మనీదేశపు సాంగ్రామికాధికారులతోడను సైనికులతోడను నిండి నిబిడీకృతమైయుండెను. ముస్తఫా కెమలుపాషా యేడవ సైన్యమునకు నాయకుఁడుగ నియమింపఁబడెను గాని యాతని కది తృప్తినొదలింపలేదు. జర్మనీదేశీయుల యధికారమునకు లోఁబడియుండుట యాతని కనిష్టము. వాన్ సాండర్సుతో మైత్రికలిగి కలిసిమెలిసి పనిఁ జేసెనుగాని ఫాల్కెనుహేనుతోఁ బొందుకుదురకుండెను. ఆ జర్మనీదేశస్థుఁ డేమిచేయుటకును దోపక బంగారునాణెముల పెట్టెను గెమలుపాషా కంపెను. ఆపెట్టెముట్టినట్లు రశీదిచ్చి తరువాత బంగారు నిచ్చివేసినప్పుడు రశీదు వాపసుచేయుమని కోరెను. మొదటి యధికారివర్గ సమావేశము నెస్వరు

జెమలు, కెమెలు, ఫాల్కనుహేను, తదితరులగు షార్మనీదేశపు సాంగ్రామికోద్యోగులు గూడియుండిరి. ఫాల్కెనుహేను యొక్క యుద్ధతంత్రమును గెమెలు తీవ్రముగ ఖండించెను. సూయజు కెనాలుపై దాడిని, బాగ్దాదుపై నడపాణమును, నతిపరుషముగ నిరసించెను. ఆషార్మనీదేశీయుడును గెమెలు ఖండనను దత్తండనావిధానమును మిగుల ద్వేషించెను. జెమలు కెమెలుతో నేకీభవించెను. షార్మనీదేశీయులపై జెమలునకును విద్వేషమే, కెమెలునకును ఫాల్కనుహేనునకును వివాదలు మెండగుచుండెను. అందుచే గెమెలు తన యుద్యోగమునకు రాజీనామా నిచ్చెను. ఎన్వరు ఫాల్కెనుహేనుగూడ రాజీనామా నుపసంహరించుకొనుమని కెమెలును గోరిరి కాని యాతడందుల కియకొనలేదు. కెమెలు నధికారధిక్కారమునకై ఫాల్కనుహేను దండింప యత్నించెనుగాని యెన్వరు భయపడి దయార్బెకిరులోనున్న సైన్యములకు నాయకుడుగ నియమించి కెమెలు నచ్చటికి బంప యత్నించెను. దానికిని గెమె లంగీకరింపలేదు. పిమ్మట జేయునదేమియు లేక యెన్వరు చికిత్సావిషయాకముగ సెలవును గాలపరిమితి లేకుండ గెమెలున కిచ్చెను. కెమెలు జమలునొద్ద గొంతసొమ్ము బదులుపుచ్చుకొని కానుస్టాంటినోపిలునకు బోయి చేరెను.

ఎన్వరు కెమెలుల వివాదము ముదిరి బయటబడుటకు సిద్ధముగనుండెను. షార్మనీయులుక్రింద బనిచేయుట కంగీకరిం

పక యధికారధిక్కారముఁ గావించినందులకుఁ గెమేలుపైఁ
జర్యదరిపినఁ బ్రజలకుఁ దనపై విద్వేషము కలుగునని యోచించి
యెన? దూరముండెను.

కొంతకాలము కెమేలు తన జననీభగినులతోఁగూడి
“అక్వారిస్లైరు”యొక్క డెబ్బదియారవ గృహమున నివసించు
చుండెను. ఈ గృహమున్న వీధి పట్టణమునకు వెలుపలఁ
గొండపైనున్న మధురలోనిది. బంధువులతోఁ గలిసి జీవించుట
యాతని కెప్పుడును బాధకరముగనే యుండెను. ఆడువాం
డ్రెల్లప్పుడు ప్రదల్పించుచు నుపదేశించుచు ఖండించుచు నసఁ
గుచునుందురు. అది యాతని కిష్టము లేదు. నిత్యకృత్యములలో
గూడ నితరులెవ్వరైన నాతని వ్యవహారములలో జోక్యముఁ
గలిగించుకొనిన నాతఁడు చీకాకుపడును. ఈ హేతువుచే
నాతఁడు “పెరాపాలెసు హోటలు”లో నొకగది నద్దెకుఁబుచ్చు
కొని యెన్వారును జార్మనీయులను నిందించుచు నేకాకియై
ప్రజలతోఁ గలియక కాలక్షేపము చేయుచుండెను.

క్రమముగ యుద్ధముపైని జార్మనీయులపైని బ్రజలకు
విద్వేషము మిక్కుటమగుచుండ నెన్వరు శతృవులగు సాంగ్రా
మికోద్యోగులును రాజకార్యనిపుణులును గెమేలుచుట్టును జేర
నారంభించిరి. ఆ కారణముచేఁ గెమేలను గానుస్టాంటునోపిలు
లోనుంచుట వారికిఁ గష్టమయ్యెను. 1918 సంవత్సరపు వసంత
మాసమున యువరాజగు వాహెడ్డీను జార్మనీదేశమునకుఁ

బోవుచుండ వాతనితోఁ గూడఁ గెమెలు పంపఁబడెను. అట్లు చేయుటలోఁ గెమెలును గానస్టాంటునోపిలులో నుండకుండ జేయుటయే కాక పార్నసీయ యుద్ధసన్నాహమును వారి విశిష్ట సాంగ్రామిక సంస్థాపనమును చూచినచో పార్నసీ దేశీయులపైఁ గెమెలునకుఁ గల యభిప్రాయము మారునను నాశ యెవ్వరున కుండెను.

చేయుటకేమియుఁ బనిలేకుండుటచేఁ గెమెలుయువరాజుతో పార్నసిదేశమునకుఁ బోవుట కియ్యకొనెను. అప్పటిలో నెట్టి మార్పు జరుగుటకు నవకాశము కాన్పించుటలేదు. ఎవ్వరు సాంగ్రామిక సంస్థానాధికారియగుటచే సాంగ్రామిక రాజ్యాంగములోఁ దనకెట్టి యవకాశము నగపడలేదు. పార్నసీదేశమునకుఁ బ్రయాణమగుటకు రెండురోజులు ముందు కెమెలు యువరాజు దర్శనము చేసెను. ఒకకోష్టములోఁ గొంతకాలమాతని దర్శనమునకై యకు వేచియుండఁగా వహెడ్డీనందు ప్రవేశించెను. తనకుఁజాలని యుదయకాలధార్యములగు దుస్తులను ధరించి పొడవైన మెడయు, మనోదౌర్బల్యము గల ముఖము, పొడవై వొండిన దేహముఁగలిగి చూపఱులకు బరమమూర్ఖుఁడనునూహఁ దట్టఁజేయుచు నాతఁడాగదిలోఁ బ్రవేశించి సోఫాపైఁ గూర్చుండి యచట నున్న వారి యభివందనముల స్వీకరించియులసిన వానివలెఁ గన్నులుమూసెను. అతికష్టముతో నెంతు పర్యాయము లాతఁడు కన్నులఁదెఱచి నిరర్థకవాక్యములతోఁ గలవ

రించి తిరుగఁ గనులుమూసికొని యనుచుండెను. కెమిలీతనిఁ జూచి యువరాజు బాలిశుఁడని నిర్ణయించుకొనెను.

రైలుస్టేషనునొద్ద యువరాజుజ్వలవేషధారియై గౌరవార్థము నిలువఁబెట్టఁబడిన రక్షకవర్గముప్రక్క నుండి కాల్నీడుచుకొనుచు, రెండుచేతులను శిరస్సుపైనుంచి సలాముచేయుచు, దనశకటము నధిరోహించెను. యువరాజుచర్య కెమిలుఁకుఁ గష్టముగఁదోఁచి కంచుకితోఁజెప్పెను. కాని యితర వ్యవహారములతో జోక్యముఁ గలిగించుకొనక నీపనినీవు చూచుకొనుమని యాతఁడు కఠినముగ నుండలించెను. కెమిలును సేనాఖండ నాయకత్వమునుండి తప్పించి దళనాయకుఁడుగనియమించుటయే కాక సామానులతో నిండియున్న యొకబండిలో నాతనికిఁ జోటుచూపించిరి. ఈకారణముచే నాతనిమానసము కోపాగ్ని జ్వాలాసంకలితమై ప్రజ్వలించుచుండెనుగాని చేయునదేమియులేక యాతఁడూరకుండెను. ఆతనిబండిలో నాతనితోఁ గలిసి ప్రయాణము చేయుచున్నవారు క్షుద్రరాజవల్లభులు. వారు తమపై యధికారులకడ నిచ్చకములుచెప్పి తమకంటెఁ దక్కువవారిని దర్శనముచేయు గేహేశూరులు. ప్రసాదరహితమగు ముఖముతోను మూర్ఖతను వెల్లడించు చూపుతోనుగూడి యలసటఁ జెందినవానివలెనుండి రైలుస్టేషనునుండి పోవుచు జేజేశబ్దముచేయు ప్రజల యభినందముల నందుకొనుటఁజూచి కెమెలు తానట్టి యుద్యోగమునఁ బ్రవేశించినందులకు నెంతేని

ఖిన్నుఁడై యుండెను. తాను టర్కీదేశీయుఁడై యుండుట కెమాలునకు గర్వకారణము. ఇట్టిబాలిశుఁడు టర్కీరాజ్యపుఁ బ్రతినిధిగఁ బాశ్చాత్యప్రభుత్వముల దర్శించుట కెమాలునకుఁ గడు శోచనీయముగా నగపడెను.

టర్కీ రాజ్యప్రాంతమునుదాటగనే యువరాజు తనసమక్షమునకు రమ్మని కెమాలు కడకొకదూతనంపెను. ఆయాజ్ఞానుసారముగఁ గెమాలువచ్చి రాజశకటము నధిరోహించెను. అవలకుఁ గాళ్లీడుచుకొనుచు జరాభారపీడితుఁడై యున్నట్లగపడుటకు మాఱుగ యువరాజత్యంతమును జతురుఁడు విదగ్ధుఁడునై పరిశీలించుచుండుటచూచి కెమాలత్యాశ్చర్య పరవశుఁడయ్యెను.

ఈయువరాజు అబ్దులుహామీదు నాధిపత్యము క్రింద నలువదిసంవత్సరములాతనిప్రాసాదములో నివసించుచుండెను. రారాజున కీతఁడిష్టుఁడై యాతనిచెప్పు చేఁతలలోనున్నను జారులచే నెల్లపుడుఁ బరిశీలింపఁబడుటచే ననుక్షణము ప్రాణసంశయావస్థలోఁ గాలము వెళ్ళఁబుచ్చుచుండెను. ఒక తప్పుగాని యొక రాజ్యలోభచిహ్నముగాని యగపడినను రాజ్యవ్యవహారములలోను బరప్రపంచములోను గొంచెమైన నాశయగపడినను దనకాజన్మకారాగారవాసమో మరణమో తప్పదని తెలిసికొనుటచే నాయువరాజు నిద్రాతురునివలెను బరిశ్రాంతుని వలెను జరాపీడితుని విధమునను గపటనాటకమాడెను. స్వత

స్సిద్ధముగా నతఁడు పరాగ్రబుద్ధియుఁ దనయభీష్టముల లెన్నఁగ
గుర్తెఱిఁగినవాఁడునునై యుండెను. సురతానుపదవి నధిష్ఠించు
టయే యాతనికిఁ బ్రధానలక్ష్యము. ఎన్వరు, టాలటు లీతని
ద్రోసిపుచ్చి యాతనిజ్ఞాతియైన యబ్దులుమజీదును సురతానుగఁ
జేయ నిశ్చయించియుండిరి.

కావున వారిపైఁ దనకు మిక్కుటముగ ద్వేషమున్నను వారికిని వారిచారులకును నెట్టియనుమానమును గలుగనీక కాను స్టాంటునోపిలులోఁ గెమెలును గపటోపేక్షాభావము తోఁ జూచు చుండెను. ఇప్పు డవకాశము కలుగుటచే నాతఁడు కెమెలును సగౌరవముగ నభినందించి యీవఱకాతని స్నేహలాభమును వడయనందులకు క్షమింపుమనివేడి యుద్ధములో నాతఁడు గాంచిన జయమునకై పొగడి చారుభాషణములతో నాతని సంప్రీతునిగావించెను. వారతిత్వరలో స్నేహితులైరి. కెమెలు యువరాజునకు వయస్యుఁడయ్యెను ఎన్వరు టాలటులను వారిరువురును ద్వేషించుచుండిరి. పార్శీసీదేశము చేరువఱకును వారిరువురు నతిస్నేహముతో హృదయంగమములగు సంభాషణముల దఱచుగావించుచుండిరి. వహీద్దీను స్నేహము నియమితకార్యసాధనమున కాధారమని కెమెలు నిశ్చయించెను. అప్పుడున్న సురతాను రోగపీడితుఁడు, జరాక్రాంతుఁడు నగుటచే నచిరకాలములోనే వహీద్దీను సురతానై సర్వసైన్యాధిపత్యమును వహించునని యాతనియూహ. వహీద్దీన్కుఁ దుదకమువలె దుర్బల

హృదయుఁడు; కావున నాతని దనవశములో నుంచుకొనిన దన మనోరథము లీడేఱునని యాతఁడూహించెను. ఇందుకు మొట్టమొదట జర్మనీయులు యుద్ధములో జయముఁగాంచలేరనియు వారితోడి స్నేహము ప్రభువుల బుద్ధిమాంద్యమును సూచించుచున్నదనియును వారికిమిత్రులై వారినిలకడను హేతుభూతులగు నెన్వరు టాలటుల నధికారమునుండి దొలగించినగాని దేశమునకుఁ గీడు సంభవింపక తప్పదనియు వహిద్దీనున కతఁడు బోధించుచుండెను.

ఈవిషయములు యువరాజు మనస్సున దృఢముగా నాటుటకై జర్మనీదేశములోని ప్రతివిషయమును గెమెలు పరిశీలనామూలమున ఖండించుచుండెను. ముఖ్య కార్యస్థానములో గడువృద్ధుఁడగు ఫీల్డుమార్షల్ వాన్ హిండెన్ బర్గువారిని సత్కరించి గౌరవించి, యప్పటి యుద్ధరంగము లన్నిటిలోను జర్మనీ దేశస్థులే జయశీలురై యున్నారని దెలియపఱచెను. సిరియా యుద్ధరంగములో టర్కుల దురవస్థలం గుర్తెఱిఁగిన వాఁడుగావున కెమెలు వహిద్దీనుతో హిండెన్‌బర్గు వచనములు సత్యములుగావని దృఢముగాఁ జెప్పెను.

అటుతరువాత వారు లూడెన్‌డార్ఫును సందర్శించిరి. అతఁడు సవిస్తరముగా నన్నివిషయములను జెప్పుచు వసంత ఋతువులో దాము గావింపనున్న యువపాతముఁగూర్చి చెప్పుచుండగా హఠాత్తుగా కెమెలు "ఆయువపాతమువల్ల నేపా

తమువఱకు వెళ్లవలయునను నాశతోనున్నారు," అని వానిని ప్రశ్నించెను. ఈయులోప్రద్యోగి సేయుచున్న పరీక్షకుఁ గొంచెము కోపముఁ దెచ్చుకొని "మాకు ముఖ్యావసరమయిన స్థలమునకై ప్రయత్నింతుము. ఆటుతరువాత చేయవలయునది యప్పటికుండు పరిస్థితులఁ బట్టి నిశ్చయింపఁబడును," అని ప్రత్యుత్తర మిచ్చెను. దానిని వినినపిమ్మట "అదిగో పార్మనీయుల సాంగ్రామిక సామాన్యాధికారి స్థానాధిపతికైనను కావలసినది తెలియకున్నది. దైవయోగముపై వారాధారపడి యున్నారు. ఇట్టి యంతమాత్రము సత్యమయిన యాధారము కానేరదు" అని కెమెలు చెప్పెను.

పార్మనీదేశపు చక్రవర్తి వహ్డేనుని గౌరవించుటకొకవిందుచేసెను. అందులో కెమెలు "షాంపైను" ద్రాక్షాసవమును మిక్కుటముగాఁ గ్రోలి మత్తెక్కి యొకచో హిండెన్‌బర్గొంటరిగా నుండుట చూచి తప్పటడుగులువేయుచు నాయన యొద్దకువెళ్లి "అదిగో మీరు వహ్డేను రాకమునునితో సిరియా యుద్ధరంగమునుగూర్చి చెప్పినవిషయములన్నియుఁ బూటకముగా నసత్యములు. నేనచ్చట నుంటినిగాన నాకుయదార్థము తెలియును. మీరుచెప్పిన యాశ్చర్యోదకము కాగితముమీఁదనేయున్నది. అదియెట్లున్నను రహస్యముగా మీరు తలపెట్టుచున్న ఘనావపాతముయొక్క లక్ష్యమేమో తెలుపవేమనుచుంటిని" అని యడిగెను. కొంతవఱకుఁ దనగొప్పతనమును ద్రించు

కొని యాతని కుత్తరమీయక యెట్టకేలకా సాహసికునిపై దృష్టిని బ్రసరింపఁజేసి యాతనిని నాతనిప్రశ్నములను సరకుగొనక యాతఁడూరకుండునట్లు చేయుటకై యొక సిగరెట్టు నిచ్చెను.

పశ్చిమదిక్కు ననున్న యుద్ధరంగములో నొకభాగమును సందర్శించుటకై ప్రయాణపు టేర్పాట్లు లెస్సగాఁ గావింపఁబడెను. వహెడ్డీనుని పిడిచిపెట్టి షార్మనీయుల సాంగ్రామికోద్యోగులతో గలిసి కెనులు నాళములఁ జొచ్చిపోవునను నాస్థానమునకు ముందున్న తరుస్థావలోకనస్థానము నెక్కి తిరిగివచ్చి పైనిజూచుట కెంతో జయశీలురుగా షార్మనీయులగ పడినను వారు మిక్కిలి దురవస్థలో నున్నారని వహెడ్డీనుతోఁ జెప్పెను. అవకాశము వచ్చినప్పుడెల్ల వహెడ్డీను కైజరును సహితమనను కూలప్రశ్నముల అడుగునట్లుచేసెను. వహెడ్డీనాత్మప్రతిపాదకము సేయునటు లొనర్చుటయు నాతని సమక్షములో షార్మనీయులపజయము గాంతురని నిరూపించుటయు నెన్వరును సమిత్రకముగాఁ బారదోలుటయు సాహాయ్యకారిగా తన్నే యుంచుకొని రాజు స్వయముగా వ్యవహారములను జూచునట్లుచేయుటయు వాని ముఖ్యోద్దేశములు.

కెమెలు షార్మనీయులపైఁ దనకున్న యనిష్టమును వ్యక్తము సేయుచుండెను. టర్కీదేశీయుఁడై యుండుటలోఁ దనకున్న గర్వమును స్వదేశముతోను స్వదేశీయులలోను దనకున్నవిశ్వాస

మును బ్రకటించుచుండెను. ఒకనాఁ డెవఁడో జార్మనీ యువకుఁ డొకఁడు టర్కీలగూర్చి నిరసనభావముతో మాటాడుట విని కోపోజ్జ్వలుఁడయ్యెను. ఒకవిందులో అల్సెను మండలాధిపతి యార్మీనియనులను యుక్తముగా పాలింపలేకపోయినందులకు టర్కీ ప్రభుత్వమును ఖండించెను. దానిం బ్రత్యాక్షేపము సేయుమని నహెండ్డీను కెమెలునకు సూచించెను. వెంటనే భావి టర్కీ సురతానుతో మాటాడు విధము దికాదనియు, నార్మీనియులగూర్చి యామండలపతి కేమియు దెలియదనియును, జార్మనీయులతో మైత్రి జేసి టర్కీ ప్రజలెంతో నష్టపోయిరనియు, నార్మీనియనులు టర్కీ నినశింపజేయుటకు యత్నించుచుండ నొకజార్మనీయ మండలేశుఁడట్లార్మీనియనుల పక్షమవలంబించి తమమిత్రుల నిందించుట పాడిగాదనియు గోపావేశమున బలికెను. ఇట్టి నిష్ఠుర వచనములచేఁ గతుకమని యామండలాధిపతి క్షమాపణ వేఁడెనుగాని కెమెలు ప్రచండకోపముతో "నార్మీనియనుల గూర్చి చర్చించుట కిచ్చటికి మేము రాలేదు. జార్మనీయుల యథార్థస్థితిని దెలిసికొనుటకు వచ్చితిమి. మేము చూచిన దానింబట్టియు పరిస్థులమయితిమి" అని పల్కెను.

వారి పతిభ్రమణమంతమగుచున్నకొలఁది కెమెలు తన యుద్దేశము నతి తీవ్రముగా జెప్పుచుండెను. బెర్లినులో "హోటేలు అడ్లానులో"నున్నపుడు నహెండ్డీను రహస్యముగా దన మనస్సులోనున్న విషయము నరముకలేక దెల్పుటకై వాని సమ్మ

తిని గోరుచు "మీరంగీకరించిన నేజెప్పనుత్సహించుచున్న విషయమొకటికలదు, నాజీవితమును మీజీవితముతో సంశ్లిష్టము గావింతును". అని కెమెలు చెప్ప వహీద్దీను తన యంగీకారమును సూచింపగనే యతఁడు "ఒక సైన్యాధిపత్యమును గోరుచుం, పార్లమెంటు రాజకీయములు సైన్యాధిపత్యముల చలాయించుచున్నారు. టర్కీదేశపు యువరాజు సర్వసేనాధిపతియై యుండవలయును, దీని నీవటుల జేయకుండుటచే నెవ్వరు తమ్మగౌరవపఱచినట్లు యెంచవచ్చును. అప్పుడు నన్నెలిక ముఖ్యాధికారిగా నియమింపుడు అని కెమెలు జవాబు చెప్పెను. "యేసేన యొక్క యాధిపత్యము? అని వహీద్దీను ప్రశ్నించెను. "ఐదవసైన్యము" అని కెమెలు ప్రత్యుత్తరమిచ్చెను. ఆసైన్యము కానస్టాంటినోపిలు, దానిచుట్టుప్రక్కల నుండు ప్రదేశములను వశపఱచుకొని యెదురౌచుండు సమయములలోఁ దన కనుకూలమైయు ప్రకృతినొనరించునను నిశ్చయముండుటచే కెమెలిట్టి యుపదేశమును గావించెను. "నాకట్టి యాధిపత్యమీయరు" అని వహీద్దీను జవాబు చెప్పెను. "త్రైకిం పకుడు. శమున్యకిత్వము గనపఱుపుఁడు. యేలికను నిరాకరింప లేరని వారికి నిరూపింపుఁడు" అని కెమెలు చెప్పెను. "కానస్టాంటినోపిలునకు తిరిగి వెళ్ళగనే దీనినిం గూర్చి విచారింతము" అని వహీద్దీను చెప్పెను వహీద్దీ నతి జాగరూకతతో మెలఁగు వాఁడు. అరువది యేండ్లు సురతానుని మహాప్రాసాదములోఁ

జేరిగి బహుసమీపస్థాయియై యుపమిత్రుఁడై సంచరించుచుండెను. శక్తిమంతుఁడగు కెమెలుయొక్క వ్యక్తిత్వముం గనిభీతిఁ జెందెను. ఎవ్వరును సాధించుటకై కెమె లుపయోగించినను నట్టి ప్రకంపనవివశములోనుండుటకు మాత్రము నిశ్చయించుకొన లేదు. ప్రాసాదజీవనము వహిద్దీనుని దుర్బలునిగా నొనర్చెను. ఆతఁ డిపుడు క్లీబుఁడై యుండెను.

కాన్స్టాంటినోపిలునకుఁ దిరిగివచ్చు ప్రయాణసమయములో ముందు చేయఁబోవు కార్యములంగూర్చి వహిద్దీనునకుఁ గెమెలు సూచింపుచుండెను. ఆతఁడా విషయములను గడుశ్రద్ధతో విని గ్రహించుచుండెను. కాన్స్టాంటినోపిలునకుఁ జేరఁగనె కెమెలు రోగగ్రస్తుఁడయ్యెను సోఫియాలో సంభవించిన రోగమునకు మోళ్లవైద్యము చేయించెనుగాని దానితో నది కుదరలేదు. అప్పటినుండియు నాతఁ డారోగ్యవిషయములో శ్రద్ధవహించియుండలేదు.

ఆకారణముచే నది యిప్పుడాతనిఁ బీడింపదొరకొనెను. దానికిఁదోడు యుద్ధరంగములలో నెడతెగిపిలేక రేయుంబవలు పనిచేయుటయు, నత్యధికమగు మనఃక్లేశమును బడుచుండుటయు, నొకానొక సమయములో నధికముగ సురాపానము చేయుటయు, మితిమీఱి స్త్రీసంభోగము గావించుటయు హేతువులుగా నాతని మూత్రకోశములు వ్యాధిగ్రస్తములైనవి. ఒక్క నెలదినము లాతఁడు తీవ్రవేదనకుఁ బాల్పడి మంచము మీఁది

"నీ యభిప్రాయములతో నేకీభవించు నితరోద్యోగు లెవరైనఁ గలరా" అని వహీద్దీ నడుగ "రాజకంఠీరవా! పెక్కు రున్నారు" అని కెమెలు ప్రత్యుత్తర మిచ్చెను. అది విని వహీద్దీను మాత్ర మెట్టి సమయమును జేయలేదు. రెండు మూఁడు పర్యాయములు కెమెలు సురతానును సందర్శించితన యుద్దేశమును నొక్కి చెప్పుచుండెను. వహీద్దీను సురతానును బ్రోత్సహింపఁగలిగిన యడల నెన్వరును వాని యనుయాయులను దఱిమి వేసి మనోరథసిద్ధినందఁగలననియాతఁడనుకొనుచుండెను. కెమెలు పాషా వహీద్దీనులో మాటాడుచు నత్యంతమును త్సాహపూరితుఁడై సురతాను మాటను జొరనీక సల్లపించుచుండుఁ గోపావేశముతో నాతఁడు "గౌరవనీయులగు నెన్వరు టాలటు పాషాలతో నేనన్ని నేర్పాటులను గావించితిని" అని కఠినముగఁ బల్కెను. ఎన్వరు సురతాను బెదరించెను. భావమఱఁదియగు దామదు ఫెరీదు పాషాతో నాతఁ డాలోచించి, యెన్వరుతోడను నైకమత్య సంవర్ధక సంఘముతోడను బోరాడుటకుఁ దనకు శక్తి చాలదనియు, ముస్తఫా తనకు సాయముచేయఁగలిగినంత బలగముతో లేఁడనియుఁ దెలిసికొని కెమెలును సురతాను నిరాకరించెను. ముస్తఫా యాగ్రహావేశపరవశుఁడై యెన్వరుచే నాతఁడు పరాజితుఁడైనాఁడని నిశ్చయించి, తన సంకల్పములను గొనసాగించుట కది సమయము కాదని యూహించి యూరకుండెను.

ఎన్వరు కెమెలును గొనస్టాంటునోపిలునుండి పంపివేయుటకు నిశ్చయించెను. సైసన్నివేశము సంభవించిన రెండు

వారములలో శుక్రవారమునాటి సెలామికు దేవకార్యము పూర్తి కాగానే సురతాను గెమెలును రప్పించి పార్శనీయ సేనానులు తదితరులు చుట్టుముట్టియుండ "ఈయన ముస్తఫా కెమెలుపాషా, నిపుణుఁడగు సాంగ్రామికోద్యోగి: ఇతనియందు నాకు సంపూర్ణమైన నమ్మకమున్నది," అని పార్శనీయ సేనానులతోఁ జెప్పి కెమెలువైపుతిరిగి "గౌరవనీయా! మిమ్ము సిరియాదేశములో నాకు సైన్యాధికారిగ నియమించితిని. ఆ యుద్ధరంగము మన కతిముఖ్యమైనది. మన శ్రేయస్సాయుద్ధంపుఫలితముపై నాధారపడి యున్నది. మీరవిలంబముగనటకేఁగి దేశము శత్రువశముకాకుండఁ జేయవలయునని చెప్పుచున్నాను. నా యాజ్ఞలను నెఱవేర్చి కీర్తిఁ గాంచెదరని నా నిశ్చయము" అని చెప్పుచు నాతనికి సెలవిచ్చి పంపివేసెను. కెమెలటనుండి బయలుదేరిపోవుచు దారిలోనున్న కోష్ఠములో నెన్వరును గలసికొని "మాయాతే! ఎన్వరు మహాశయా! మిమ్మభినందింపవలసి యున్నది. నాకుఁ దెలిసినదానిం బట్టి సిరియాలోనున్నదని చెప్పఁబడు సైన్యము కాగితముమీఁదనే యున్నదని చెప్పవలసియున్నది నన్నటకుఁ బంపి ప్రశంసనీయమగు ప్రతీకారమును నాకుఁ గావించితివి" అని చెప్పెను.

ఇట్లు వారిరువు ప్రతిపక్షులును గలిసికొని యొకరినొకరు చూచుకొనుచుండిరి. అల్పదేహుఁడు; సువిశాల ఫాలయుక్తుఁడు; ధైర్యశాలి; ప్రసన్నచిత్తుఁడు; బాలముఖుఁడు;

గౌరవ చిహ్నాచ్ఛాదితుఁడునై యుండెనెవ్వరు. ముస్తఫా వాని కంటెఁ బొడవరి; ధూసవర్ణుఁడు; ప్రతిబద్ధనీలముఖుఁడు; రూక్షభ్రూలతాచ్ఛాదితకోపపూరితనయనుఁడునై యుండె నాతఁడు. ఆ సమయమున నొకమూలనున్న జార్మనీయ సేనానియొకఁడు "టర్కీల సైన్యములకుఁ జేయవలసినదేమియు లేదు. యుద్ధమున బలాయనమంత్రము పఠించుటతప్ప వేఱేమియు నెఱుఁగని పశుతుల్యులువారు. వారిపైని సాంగ్రామికాధికారము వహించు వానిని గని నేననూయపడను" అనిబిగ్గరగఁ బలికెను. కెమెలు కోపోద్రిక్తమానసుఁడై యాసేనానిపై రూక్షేక్షణములఁ బఱపుచు "నేనుగూడ సైనికుండను. ఈసేనలకు నియంతనై యుంటిని. టర్కీ దేశపు సైనికుఁడెన్నఁడును యుద్ధమునుండి పారిపోఁడు. పలాయనార్థము నిప్పుపదమే యాతనికిఁ దెలియదు.

ఓ జార్మనీయ సేనానీ! నీవు టర్కీ సైనికుల పృష్ఠము చూచి భయపడి పరుగెత్తుచు నట్లూహించియుందువు. ఇట్టి పిరికివాఁడవగు నీవు టర్కీ సైనికులనిందింప నెట్లు సాహసించెదవు" అని గంభీరోక్తుల నుత్కంఠతోఁ బలుకుచుఁ గోష్ఠము నుండి వెడలిపోయెను.

ఫాల్కెనుహేను 1918 సంవత్సరము వసంతమాసమున జార్మనీదేశమునకు వెళ్లెను. వాన్ సాండర్సు సిరియను యుద్ధరంగములోనున్న సేనల కధిపతియయ్యెను. కెమెలు ఆగష్టుమాసాంతమునకు సిరియాదేశముచేరి తనరాకను వాన్ సాండర్సు

నకు నివేదించెను. అతనిరాక కతిసంతుష్టహృదయుఁడై యుద్ధ
రంగమునెల్లఁ దిరుగుచుఁ బరీక్షించెను. వాన్‌సాండర్సునకు
ముఖ్యకార్యస్థానము నాజరెతు. పశ్చిమమునుండి యుత్తరము
నకు నాళములఁద్రిప్వ యందుండి నాళయుద్ధము చేయుటకు
సైనికులు సంసిద్ధులైయుండిరి. ఈనాళములు జాఫాయను నోడ
రేవునకుఁ బదిమైళ్ళుత్తరమునఁ బ్రారంభించి సముద్ర ప్రాంత
మధ్యతలమునుండిజుడియాపర్వతములయొక్క యుఁజోర్డనునదియు
మీఁదుగ హెడ్జాజు రైలుమార్గమును "మాను" నెడారివఱకుఁ
బ్రాకియుండెను. దక్షిణమునుండి యుత్తరమునకు సిరియాకుఁ
బోవుమార్గములనన్నిటి నావేష్టించియుండెను. హెడ్జాజురైలు
మార్గము "మాను" మరుభూమిలో నుండిపోయి డెరా–అ యను
రైలుమార్గముల సంధిద్వారమున డెమస్కసుకుఁబోవుచుండును.
దీనికన్నఁ బెద్దదగు మఱియొక రైలుమార్గము రయాకునుండి
బయలుదేరి యలెప్పోమార్గముగా టర్కీదేశమునకుఁ బోవు
చుండెను. ఏఁడవ సేనాదళమున కధిపతి ఫెవ్జిసేనానాయకుఁడు.
అతఁడు కానస్టాంటునోపిలులో సామాన్య సాంగ్రామికాధి
కారవర్గమున ముఖ్యుఁడయ్యెను. కెమెలుకూడ దీనికే నాయ
కుఁడుగ నియోగింపఁబడెను. ఈసేన టర్కుల నాళమధ్యము
లను రక్షించుచుండెను. ఆసేనలోని రెండుదళములు నాళము
లలోనుండెను. ఆదళములకు నాయకులు కర్నలు ఇస్మెటు,
కర్నలు అలీఫాదుననువారు. వీరికిఁ గుడిప్రక్క నెనిమిదవసేన

యుండెను. కర్నలు రెఫేటు నాయకత్వముక్రింద రెండవ సేనా దళము సముద్రతీరము వఱకును నాళముల రక్షించు చుండెను. చిన్న రైలుమార్గమొకటి డెరా-ఆ రైలుమార్గపు సంధినుండి పశ్చిమమునకేఁ డెనిమిది సేంల పృష్ఠభాగము వఱకును బోవు చుండెను. ఈత్రోవను సేనల కాహారాదిపదార్థములు పంపఁ బడుచుండెను. ఎడమవైపున నాల్గవసేన హెడ్జాజు రైలుమార్గమును రక్షించుచుండెను.

ఈసైనికుల యవస్థ కాకసుప్రాంతములోనున్న సైనికుల యవస్థకన్నఁ గడుహీనమై యుండెను. ఆసైనికుల దైన్యము చెప్పనలవికాదు. పెక్కుసైనిక దళములలో, వానిలోనుండ వలసిన సైనికులసంఖ్యలలోను పదవవంతుమాత్రమేయుండెను. ఆయున్నవారును బలుసారులధికారులచే నిరసింపఁ బడుచుఁ దినఁదిండియుఁ గట్టగుడ్డయుఁ ద్రావుటకు నీరును లేక బాధపడుచుఁ బుగవులుగారుచు మరుభూమిలోఁ దీక్ష్ణభాను ప్రచండకిరణములచే సంతప్తులగుచు క్షామాతిసారాదులచే మరణించు చుండిరి. వారిశీలము నశించెను. వారినధికారులు బలాత్కారముగ నాళములలోఁ బట్టియుంచుచుండిరి. సేనానివేశమును వదలినవారి నగపడినతోడనే తుపాకులతోఁగాల్చి చంపు నధికారముతో సైనికుల ననవరతము లారీలలో సైన్యము వెనుక భాగమునఁ దిరుగుచున్నను సైన్యములలో నున్నవారి సంఖ్యకన్న వెడలిపోవువారి సంఖ్యయే యధికమగుచుండెను.

షష్ఠము ప్రకరణము

మెక్కారాజైన హుసేనుకుమారుఁడగు నమీరుఫైజులు యొక్క యారబుప్రజ లాంగ్లేయులతోఁ గూడిరి. టి. ఇ. లారెన్సను నాంగ్లేయుని నాయకత్వముక్రింద వారెడారిమూలముగా టర్కులపైఁబడి రైలుమార్గముల, టెలిగ్రాము టెలిఫోను తీగెలను దెగఁగొట్టుచు, వంతెనలను బరులుగుటిచేసి తిరుగఁ ద్రోయుచు, మార్గరక్షకుల బందీలఁగావించుచు, మార్గావరోధభయము నొదవించుచు, సైనికులలోఁ బరస్పరము భీతి నొదవించుచు, దేశవాసులచే రాజ్యపరివర్తన కార్యములం జేయించుచు, టర్కుల నష్టకష్టములకుఁ బాల్పడఁజేయుచుండిరి. మరుభూమివైపునుండి యేసమయమునఁ దమకుపద్రవము సంభవించునోయను భయము టర్కుల మనముల వేధించుచుండ నాళముల కెదుట నాంగ్లేయసైన్యములొక ఘోరావపాతమునకై సన్నాహము కావించుచున్నట్లు వ్యక్తమగుచుండెను. ఆంగ్లేయ సైనికులసంఖ్య యత్యధికముగనుండెను. వారుత్సాహపూరితులు, నశ్రాంతులు, శక్తియుక్తులునై యుండిరి. వారి విన్యాసములు, చికిత్ససేయు సేవకగణములు, సంభారసంయోజకసేవక గణములు సునిర్మితములై యుండెను. సంభారయుద్ధోపకరణ పరిహరణ యంత్రవిమానాదులు వారికిఁ గొదువలేకుండెను. టర్కుల కెనిమిదివిమానములు, రెండవవిమాన విచ్ఛేదకశతఘ్నులు మాత్రముండెను.

కెమెలు టర్కీసేనల దురవస్థంగని నిరాశఁజెందక యెప్పటివలె సైన్యముల పునర్నిర్మాణమున కారంభించెను.

అతితీవ్రముగఁ బునర్నిర్మాణ కార్యక్రమమును నడిపించుచు
నైకమత్యాభావమును బోఁగొట్టుట కపూర్వ ప్రయత్నముల
సలుపుచుండెను. కాని యంతలో నాతనికి వృక్కరుగ్మతసంభ
వించెను. ఆతని ముఖ్యకార్యస్థానమగు "నబ్లుసు"లో సెప్టెం
బరుమాసమున, శత్రుసైన్యము లెప్పుడు మీఁదఁబడునోయని
టర్కీసైనికులు భయవిహ్వలులై యుండ నీతఁడు రోగపీడితుఁడై
మంచమెక్కెను. సేనాత్యాగియగు నొక యిండియనుసార్జెంటు
సెప్టెంబరు పదునేడవ తేదీనాఁడిరువది రెండవ సేనయున్న స్థాన
మును జేరి సముద్రప్రాంతములోఁ బందొమ్మిదవ తేదీని ఘనావ
పాతము జరుగునని తెలియఁజేసెను. రెఫెటీయుదంతమును
గెమెలుతోఁజెప్పెను. కెమెలును నిస్మెటునాలీఫాదులను రావించి
వారితో నాలోచించెను. వారాయుదంతము సరియైనదేయని
నిర్ణయించి లిమనువాన్ సాండర్సున కాయుదంతమును దెలియఁ
జేసిరి. ఆసేనాని యీయుదంతము సరియైనది కాదనియు,
నాతఁడు టర్కులను దగాచేయుటకుఁ బంపఁబడిన బూటకపు
సేనాని త్యాగియనియు, నాంగ్లేయావపాతము తూర్పున
రైలుమార్గమువైపు సంభవించుననియు నమ్మి తనసేనలోఁ బ్రశ
స్తమైనవానినావైపుపంపెను. కెమెలుమాత్రమాయుదంతమును
యథార్థముగనమ్మి తాను జ్వరమువల్ల నత్యధికక్లేశమునుబడు
చున్ననునతికష్టముతో మంచముమీఁదినుండి ప్రాకిపోయి మనో
బలమునూతనశక్తినిగలుగఁజేయనవకాశమున్నంతవఱకు యుక్త
మైనయేర్పాటులఁగావించి, సేనానాయకులను జాగరూకతతో

నుండుఁడని హెచ్చరించుచు నాంగ్లేయుల దాడికొఱకు వేచియుం డెను. పందొమ్మిదవ తేదీనాటి యుద్ధరాత్రిమున వీరిపై శత్రువులు శతఘ్నీముక్త గోళికావర్షమును గురిపింప నారంభించిరని టెలిఫోను మూలముగాఁ దెలియవచ్చెను. ఉదయముననే యాంగ్లేయూవపాతము ప్రారంభమయ్యెను. ఏఁడవసేన నెదుర్కొని తీవ్రయుద్ధము గావించుచు వారెనిమిదవసేనపైఁ దమ శక్తినంతను వినియోగించుచుండిరి. టర్కులసేనల కుక్షిభాగమును విదళించుకొనిపోయి సముద్రతీరము ననుసరించి యిరువదిరెండవ సైనికదళమును నెనిమిదవసేననుగూడ నిర్మూలము గావించి, పార్శ్వభాగమునుండి టర్కులనుమరలించి వారిసేనల పృష్ఠభాగము నాక్రమించి యుత్తరమునకు టర్కులుపోకుండఁ జేసిరి. వాన్‌సాండర్సు నతికష్టముతోఁ దప్పించుకొని పాఱిపోయెను.

అట్టిసమయమునఁ గెమెలు జోర్డనునదిని వెనుకనుంచుకొని, తనసైన్యమును ద్రిప్పుకొని ఘోరసంగ్రామముఁ గావించుచు వెనుకంజవేయ నారంభించెనుగాని వానిసైనికులుమాత్ర మాంగ్లేయుల దాడికాగలేక చెల్లాచెదరై పాఱిపోవ నారంభించిరి. కూడదీయఁ గలిగినంతమంది సైనికులను దన నాయకత్వముక్రిందఁ గూడఁదీసికొని మొదవనాఁడు జోర్డనునదిని దాట నారంభించెను. సవిస్తరముగానున్న విషయములను దానేచూచుకొనుచుఁ దనసైనికులలో నధికభాగము దాటినవెనుకఁ దాను దాటివచ్చెను. కెమెలు జోర్డనునదిని దాటినకొలది నిమిషము

లలోనే పదునొకండవ యాశ్వికదళ మచ్చటకుఁజేరి మిగిలిన సైన్యమును దాటకుండ నిరోధించిపట్టకొనెను. టర్కులయొక్క-నాల్గవ సైనికదళము రైలుమార్గముననుసరించినే పారిపోవుచుండెను. ఈతఁడు తనసైన్యముతో నెడారిమీఁదుగ డేరా-ఆరైలుమార్గముయొక్క సంధికై ప్రయాణము సాగించుచుండెను. ఆతనివెంటఁదఱుముచు నాంగ్లేయుల సైన్యము లిరుపార్శ్వములఁ బోవుచుం బాధించుచుండెను. వెనుకనుండి యుద్ధముచే సైనికదళములు సంకటమార్గములోఁ జిక్కువసి యాంగ్లేయుల యంత్రచోదిత శతఘ్నులచే నశించినవి. ఆకాశమున విమానములు సైన్యముల కనతిదూరమున నెగురుచు, బాంబులనువైచి యంత్రచోదిత శతఘ్నిగోళికా వర్షముచే నాశముకావించుచుండెను. ఎటుచూచిన నత్యంతభయవిహ్వలులగు సైనికులే; ఏప్రక్కఁదిలకించిన నాత్మరక్షణము గోరువీరులే; ఏదిక్కు నవలోకించినను ఫిరంగులు, యుద్ధోపకరణములు, తుపాకులు, పశువులు, బండ్లు, తదితర సామానులు, మున్నగువానిని బరిత్యజించి పలాయనమొనరించు సైనికసమూహములే; వారిప్రక్కను లారెన్సు నరబ్బిసహకారులు వెనుకఁబడినవారిని జంపుచు దోచుకొనుచు నతిహీనములగు నరబ్బి విధానములతోఁ జిత్రహింసలఁగావించుచు టర్కులను భీభత్సము కావించుచుండిరి. ఇట్టి యనిర్వాచనీయమగు కష్టసమయములోఁగూడఁ గెమెలు తన శక్తిసామర్థ్యములచే నధైర్యముఁజెందనీక పారిపోవుచు, డేరా-ఆచేరియుచట నాగకడెమస్కసున కతి

రయమునఁ బలాయనమయ్యెను. ఆంగ్లేయు లాతని బట్టుకొన లేకపోయిరి. డెమస్కసుకుఁ జేరఁగనే వాన్ సాండర్సాతని రయాకునొద్ద నూతనయుద్ధరంగము నేర్పఱుపుమని కోరెను. డెమస్కసులో నిస్మెటును విడిచిపెట్టి యాలిఫాషను దీసికొని యుద్ధసన్నాహమును జేయనారంభించెను. కాని సముద్ర ప్రాంత పట్టణముల ప్రజలు శత్రువులతో నేకమగుటచేతను, బెరూతులో నాంగ్లేయులు ప్రవేశించుటచేతను, రయాకులో నట్టియుద్ధరంగము నేర్పఱుప యత్నించినను నాంగ్లేయపార్శ్వ వపాతమునకు లోనుగావలసియుండునని నిశ్చయమయ్యెను.

ముస్తఫా కెమెలుపాషా పరిస్థితులను సతిత్వరితముగఁ బరికించి చూచి టర్కీసైనికుల ప్రభ్రంశకార్యము సంపూర్ణమైనదని గుర్తెఱింగెను. సైనికాధికారులు గూడఁ దమ యుద్యోగములను వదలి యాత్మరక్షణమునకై పారిపోవుచుండిరి. సైనిక విప్లవము నాతఁ డరికట్టలేకపోయెను. నాలుగవ సైనిక దళమునకుఁ జెందిన యొకనాయకుని బారిపోవుచుండ నడ్డి "నిన్నుఁ దుపాకితో గాల్చుట యుక్తము; అయినను నీకింకొక యవకాశము నిచ్చుచున్నాఁడను. రయాకులోనున్న యాలీఫాషు నొద్దకుఁబోయి పనిచేసి నీవుచేసిన దోషమును బాపుకొనుము" అని యాజ్ఞాపించెను. ఆ సేనానాయకుఁడు సలామునుబెట్టి మరునాటి యుదయమునఁ బయనమైపోయెను. సేనానాయకులలో నిట్టి శీలభ్రంశము సంభవించినపుడు సామాన్యసైనికులను వధించుటలాభములేనిపనియని గుర్తెఱింగి యాంగ్లేయు లింకను

గొంతదూరములోనుండుటచే రెండువందలమైళ్ళు వెనుకగానున్న యలెప్పోకుఁ బారిపోయి సిరియా దేశమును శత్రువుల చేతులలోఁబెట్టి, సైన్యమును బునర్నిర్మాణము కావించుకొని, టర్కీ దేశములోనికిఁ బోవు మార్గములనన్నిటిని నిరోధించుటకై యుత్తరమున నొకస్థాన మేర్పఱచుటకు నిశ్చయించుకొని వాన్ సాండర్సునకుఁ దెలియఁజేసెను.

జర్మనీయుఁడు:- నీ యుద్దేశము సరియైనదే; కాని నేనట్టి యాజ్ఞనీయఁజాలను. నేను బరదేశీయుఁడను. ఎట్టి యుద్ధమును జేయకుండ నొట్టమను సామ్రాజ్యములో నొక భాగమును శత్రువులకొప్పఁజెప్పఁజాలను. దేశనాథులగు మీ టర్కులే యది నిర్ణయించుకొనవలయును.

ముస్తఫా:- "అనాథులకైనను, నేను సంపూర్ణబాధ్యతను వహించి జవాబ్దారీయగుదును" అని చెప్పుచు శత్రువులతో సంపర్కమునుఁ బరిత్యజించి యలెప్పోకుఁ బాఱిపోవుటకు సైనికుల కుత్తరువు లిచ్చెను. సేనలకంటె ముందుగాఁ దాను పోయి యలెప్పో కుత్తరముగాఁ బదిమైళ్ళదూరమున నొకస్థాన మేర్పఱచెను. టర్కీలోనికి టారసుపర్వతశ్రేణిలోనున్న యొక సంకటవివరములోనుండిపోవునొక మార్గము నరికట్టెను. సైనిక దళములు సురక్షితములయ్యెను. సేనానివేశపరిత్యాగులుగాని శత్రువులుగాని తెలియకుండ నటు పోఁజాలరు.

అరేబియా, పేలస్టీను, సిరియాయను నివి యరబ్బుల దేశములు. వానిని జయించి టర్కులు పరిపాలించుచుండిరి.

షష్ఠమ ప్రకరణము

ఇపుడు టర్కీ దేశము వానిని బోఁగొట్టుకొనెను. ఈ నూతన స్థలములో టర్కీ-దేశములోనికి శత్రువులు ప్రవేశింపకుండ నుండునట్లు జీవితనిరపేక్షకులైన టర్కులచేఁ బోరాడించుటకు నిశ్చయింపఁబడెను. తన కంఠములోఁ బ్రాణమున్నంతవఱకు యుద్ధము నడిపించుటకుఁ గెమెలు కృతనిశ్చయుఁ డయ్యెను. విఱువడిన సైనికులు వచ్చిన, దిరిగివారిని దళములోఁ జేర్చి వారి నుత్సాహపూరితుల గావించుచు వారి వారి స్థానములవారి కొసఁగుచుండెను. ఇట్లలజడిపడుచునే కెమెలు నెన్వరును నాతని మిత్రులను దేశ బహిష్కృతులఁ గావించి తన్ను సాంగ్రామిక మంత్రిగ నొనర్పుమని సురతానునకుఁ దంతి వార్త నంపెను; కాని దానికెట్టి ప్రత్యుత్తరమును రాలేదు. ఎన్వరు, టాలటు, జెమలు నల్లసముద్రములోనుండి పలాయన ముకావించిరనియుఁ గెప్టానుకేపు, జెనరలు ఫెజ్జి, మంత్రివర్గమునఁ జేర నూతన ప్రభుత్వ మేర్పడినదనియు మాత్రము వార్త కెమెలునకుఁ దెలిసెను.

టర్కీ-ప్రభుత్వము సంధిచేసికొనున ట్లేర్పాటుచేయుమని లారెన్సరబ్బీయులచేతఁ గెమెలునకు రాయబార మంపెను. కాని యాతఁ డందుల కియ్యకొనలేదు. "తర్జనములను విసగి నే నంధిచేసికొనుటకు నేను పిఱికిపందనుగాను, యుద్ధమును సాగించెదను" అని కెమెలు ప్రత్యుత్తరమంపి తనస్థానము దుర్జేయ మగుటకు సర్వప్రయత్నములను గావించెను.

మొదట నలెప్పోపుర వాసు లూరకుండిరి. ఆంగ్లేయసైన్యములు సమీపించినకొలది శత్రుభావము నగపఱచుచు నల్లర చేయఁ బ్రారంభించిరి. కెమెలు పట్టణమధ్యమున "హారొటెలు బారనులో" వాసమేర్పఱచుకొనెను. ఒకసారి కార్యస్థానము నుండి మోటారుబండిలో సారథిద్వితీయుఁడై కెమెలు వాసస్థానమున కేగుచుండ గ్రామసింహములవలెఁ గర్కశారావములఁ గావించుచుఁ బౌరులగుంపాతని ముట్టడించెను. అపుడాతఁడు చేబుకుతో వారలఁ దఱిమి హారొటెలునకుఁ బోయెను. అచటికిఁ గూడ నాగుంపు రాఁగ వారికి సంతుష్టిఁగరగించి పంపివేసెను. మఱునాటి యుదయమునఁ బెద్ద కలకలధ్వని విని వరండాలోనికిఁబోయి చూడఁ గ్రిందివీధులలో భయసంజననమైనట్లు తెలిసికొనెను. తూరుపుమరుభూమినుండి యరబ్బులు దండెత్తివచ్చి పట్టణమునఁ బ్రవేశించిరి. అది తెలిసి కెమెలు కాలవిలంబము చేయకుండఁ బట్టణమును విడిచి కిట్మాలోఁ గార్యస్థానము నేర్పఱచుకొని యాంగ్లేయావపాతము నెదుర్కొనుటకుఁ గాచుకొని యుండెను.

అక్టోబరిరువదియాఱవ తేదీ నాంగ్లేయపురోగామి సైన్యదళములు సంధినిగోరుచు టర్కులున్న స్థలమునకెదుటఁ జేరెను. జోదుపూరు మైసూరులాన్సరుల యాశ్వికదళములు "హారతాను" గ్రామము మీఁదఁబడినవి ముస్తఫా స్వయముగ నాగ్రామమునకుఁబోయి శత్రువులపై ఫిరంగులఁ గాల్పించెను. భారతీయులలోఁ బలువురు మరణించుటచే సాయముకొఱకు

వేడుచు నార్తదీనాలాపములతో వెనకకుఁబోయిరి. ముస్తఫా యచటి కుత్తరమునఁ బదిమైళ్ల దూరములోనున్న సురక్షిత స్థానమునకుఁబోయెను. ఉభయపక్షములవారును యుద్ధము చేయుటకును సంసిద్ధముగనుండ నాంగ్లేయులతో టర్కీప్రభుత్వము సంధిగావించుకొనుటకు సిద్ధముగానున్నదని కాన్స్టాంటినోపిలునుండి వార్త వచ్చెను.

జర్మనీయులందఱును దమజన్మభూమికి వెడలిపోవలెనని హుకుమువచ్చెను. అంతఁ గెమెలు 'అదనా' అను పట్టణములోని పథికాశ్రమమున దక్షిణటర్కీలోనున్న సేనల సర్వాధిపత్యమును లిమనువాన్‌సాండర్సునుండి తీసికొనెను. వారిరువురును నొక మేజాబల్లకిరుప్రక్కలను గూరుచుండి యధికారకార్యపరిగ్రహణము ముగిసినపిదప నట్టి సంపూర్ణాపజయసమయమున నేమిచెప్పుటకును దోఁచక యాధైర్యశాలురు, పోరాటములో నారితేరినదొరలు, రణచుంచువులు, గరిష్ఠులు కుశాగ్రబుద్ధియుక్తులు నగువారు తమ కొండొరులపైనున్న యధికారగౌరవమును సూచించుకొనలేక యూరక యుండిరి. తుదకు లిమనువాన్‌సాండర్సిట్లనెను: "గౌరవార్హా! అనఫార్టా యుద్ధరంగములో సైన్యాధిపత్యము వహించిన నాటినుండియు మీపరిచయము నాకుఁగలిగినది. తొలుతనే మీయద్భుతశక్తిని గ్రహించితినను గర్వము నాకుఁగలదు. మనకుఁదఱచుగ నభిప్రాయభేదము కలిగినను స్నేహముతోడనే మెలఁగితిమి. నాసైన్యాధిపత్యమును దమవంటి నిపుణులచేతిలోఁ బెట్టు

చున్నాను. అదియే నాకు సమూశ్వాసజనకమగు విషయము" అని పల్కుచు కెమెలుకడ సెలవుగైకొనెను.

టర్కీదేశముజయముఁ గాంచినను యుద్ధరంగములో సర్వసేనాధిపత్యము తానేవహించి కెమెలు శత్రువులకు వశపడక, సంధిసమయములు కార్యరూపములు దాల్చు విషయములో విజేతలతో వివదించుచుఁ గార్యకరణమును బోధించుచుండెను. ఆంగ్లేయులు అలగ్జాండ్రెట్టా పట్టణము నాక్రమింప నుద్యుక్తులై యుండ వారికెల్లు చేయుట కథకారము లేదనిచెప్పి యుచటను న్ని సైనికులతో నాయా క్రమితుల నిరోధింపనాజ్ఞాపించిదాడి వెడలెదనని వానిని బెదరించెను. ప్రధానమంత్రియగు నిజ్జెటు తోలిసంధిసమయముల ననుసరింపుమని యాజ్ఞాపింపనాయాజ్ఞల నతఁడు నిరాకరించెను. పిమ్మట నిజ్జెటు తనదేశపారపాటని కెమెలును బ్రతిమాలెను. అపుడు కెమెలు "మనము వారిపాదములపైఁ బడకూడదు. అట్లుచేసిన మనకు సర్వనాశము సంభవించును" అని వానికిఁ బ్రత్యుత్తరమిచ్చెను.

కెమెలు యుద్ధప్రదేశముల బంధించుచు యుద్ధపరికరములతోడను సభారములతోడను గూడిన సైనికులఁ బ్రోవు చేయుఁడని కొండలలోని సామాన్యాధికారులకుఁ గబురంపెను. ఇట్టిహారికాయుధములనిచ్చి యుచ్ఛృంఖలదళములఁ దయారుచేసి "గొరిల్లా" యుద్ధము నడిపించినమైన శత్రువులను టర్కీలోఁ బ్రవేశింపకుండ నిరోధించుటకు నిర్ణయించుకొనెను.

షష్ఠము ప్రకరణము

కాన్‌స్టాంటినోపిలులో ఫెరీ, కస్తానుకోఫ్, జనరల్ ఫెవ్జీ ముస్తఫావారు మంత్రివర్గములోఁ జేరి నూతనప్రభుత్వ మేర్పరిచెను. ఇస్మెటు ఉపాంగోరామిక మంత్రిగ నియమింపఁబడెను. ముస్తఫాకుమాత్రమెట్టి యధికారస్థానము నొసంగఁబడలేదు. ప్రచండకోపియగుటచే సురతానునకును దనకును వివాదము తప్పనిదైనదనియుఁ దాను దనపదవికి రాజీనామానిచ్చుటకు సిద్ధముగ నుంటిననియు, నాంగ్లేయుల స్నేహితుఁడైన ట్యూఫిక్‌పాషా ముఖ్యవజీరుగ ననియు, ముస్తఫాసాహాయ్యము కోరనవసరమున్నదనియు, తత్‌క్షణమే బయలుదేరి రావలయుననియుఁ బ్రధానమంత్రి కిమెలునకు టెలిఫోనుమూలముగా వార్తనంపెను. ముస్తఫా దాని ననుసరించి కాన్‌స్టాంటినోపిలునకుఁ బ్రయాణమయ్యెను.


1
3
4
5
8